సమావేశము - II
వాల్యూము - IV
నెం. 3

వెల : రూ. 14-00
25 నవంబర్, 2014
మంగళవారము,
(శక సం. 1936,
అగ్రహాయణ - 4)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 01 |
| 2. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 17 |
| 3. | జీరో అవర్ | ... | 17 |
| 4. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 24 |
| 5. | ప్రకటన | ... | 26 |
| 6. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు) | ... | 26 |
| 7. | 2014-2015 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) | ... | 51 |
| 8. | ప్రభుత్వ బిల్లు<br>2014, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీ ఎస్- ఐపాస్ బిల్లు) (ప్రతిపాదించబడినది) | ... | 56 |
| 9. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 56 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - పదిహేనవ రోజు)

## మంగళవారం, నవంబరు 25, 2014

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు**

MR. SPEAKER: Question Hour. ప్రశ్న నెం.111(177). మినిస్టర్ ఫర్ పంచాయతీ రాజ్.

**ఎస్సి, ఎస్టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు**

ప్రశ్న నెం.111(177)

సర్వశ్రీ దాస్యం వినయభాస్కర్ (వరంగల్-వెస్ట్), గువ్వల బాలరాజు(అచ్చంపేట), తాటి వెంకటేశ్వరు (అశ్వారావుపేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక)-గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక క్రొత్త పారిశ్రామిక విధానంతో ముందుకు రావాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) పరిశ్రమలకు 24 గంటల విద్యుత్తును సరఫరా చేయడమవుతుందా, పరిశ్రమల ఏర్పాటుకోసం ఎస్సి, ఎస్టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమవుతుందా;

ఇ) కాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి ఏవైనా ప్రణాళికలను ప్రభుత్వం యోచిస్తున్నదా;

ఈ) రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ఎస్సి, ఎస్టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా ;

ఉ) అయితే, వాటి వివరాలు ఏమిటీ?

పంచాయతీ రాజ్ శాఖామంత్రి (ముఖ్యమంత్రి తరపున) శ్రీ కె.తారక రామారావు: అ) అవునండి.

ఆ) లభ్యత ఆధారంగా విద్యుత్తును సరఫర చేయడమవుతుంది. పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి SC / ST పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమవుతుంది.

ఇ) అవునండి.

ఈ) అవునండి.

ఉ) ఐదో ప్రశ్నకు సమాధానం. కొత్త పారిశ్రామిక విధానాన్ని మొన్ననే క్యాబినెట్‌లో ఆమోదించడం జరిగింది. అతి త్వరలో ఆ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. మిగతా వివరాలన్నీ కూడా ఆ సందర్భంలో వెల్లడించడం జరుగుతుంది.

శ్రీ డి. వినయ్ భాస్కర్: అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాధములు. వరంగల్ జిల్లాలో నిజాం కాలం నాడు అజాం జాహీ మిల్స్ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా 10వేల మందికి, పరోక్షంగా 20వేల మందికి ఉపాధి కల్పించి ఆ ప్రాంతం అంతా, వరంగల్ జిల్లా, ఆ నగరం అంతా కూడా కళకళలాడేది. కానీ, సమైక్య రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఒక ప్రభుత్వం మిల్లును అమ్ముకుంటే మరోక ప్రభుత్వం భూముల్ని అమ్మడం ద్వారా నేడు వెలవెలపోతుంది. కానీ, దానికి భిన్నంగా నేడు తెలంగాణా ప్రజల పోరాటాల ఫలితంగా నేడు మన ఉద్యమ నేతనే తెలంగాణా ముఖ్యమంత్రి కావడం, ఈ ప్రాంత సమస్యలపైన సమగ్రమైన అవగాహన కలిగిఉండి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న సందర్భంలో, హైదారాబాద్ తరువాత అంతటి పెద్ద పారిశ్రామిక నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలనే హైదారాబాద్-వరంగల్ ఇండష్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నారనే విషయాన్ని ప్రతికల్లో ప్రకటనల ద్వారా చూసి, ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు.

నూతన పారిశ్రామిక విధానం ద్వారా వేలాది మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కలుగుతాయనే నమ్మకంతో ఉన్నారు. ఈ పారిశ్రామిక విధానంలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఏమైనా ప్రాధాన్యత ఇస్తారా? బీసీ, మైనారిటీలకు, మహిళలకు ఏమైనా ఇన్సెంటీవ్స్ ఇస్తారా? అనే విషయాన్ని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా చాలా మంది నిరుద్యోగులు ఉద్యోగాలకోసం ఫ్యాక్టరీలకు, కంపెనీలకు వెళ్లినప్పుడు అభ్యర్థులకు సరైన స్కిల్స్ లేవనే కారణంతో వారిని నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు స్కిల్ డవలప్‌మెంట్ గురించి ఏమైనా చర్యలు తీసుకుంటున్నాదా? అనే విషయాన్ని మీ ద్వారా తెలియజేయాలని కోరుకుంటున్నాను. తెలంగాణా ఉద్యమ సందర్భంలో తెలంగాణా ట్యాగ్‌లైన్ "నీళ్లు, నిధులు, నియామకాలు". అదే విధంగా తెలంగాణా నూతన పారిశ్రామిక విధానం IIA -(ఇన్నోవేటివ్, ఇంక్యుబేట్, ఇన్‌కార్పోరేటివ్) అనే నినాదంతో ముందుకు వస్తున్నది. దీని ద్వారా వచ్చే లబ్ధి ఏమిటి? నిరుద్యోగులకు వచ్చే అవకాశాలేమిటో తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

గతంలో రేయాన్స్ ఫ్యాక్టరీ ఉండేది కానీ, ఇప్పుడు దానిని వేరే ఫ్యాక్టరీ టేకోవర్ చేయడం వలన అక్కడున్నటువంటి 3వేల మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఉన్నది. గత 3నెలలుగా ఆ ఉద్యోగులు స్ట్రైక్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నాదా? అదే విధంగా వరంగల్ జిల్లాలో ఒకటి రెండు పరిశ్రమలు మూత పడ్డాయి. ఈ విషయమై ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నాదా? అనే విషయాన్ని మీ ద్వారా తెలియజేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ జి. బాలరాజు: అధ్యక్షా, ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం ప్రవేశపెట్టి ప్రత్యేకంగా ఎస్‌సి, ఎస్‌టి యువకుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచినట్లుగా నేను భావిస్తున్నాను. ఈ రోజు నేను రెండు మూడు ప్రశ్నలను ప్రభుత్వాన్ని అడగాలనుకుంటున్నాను. అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిచాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయంలో నిజం ఎంతో చెప్పాలని కోరుతున్నాను. పరిశ్రమలకు నిరంతరాయంగా 24 గంటలసేపు కరెంటును సరఫరా చేస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికే పరిశ్రమలు మూతపడ్డాయి. అందు వలన కొత్తగా ఆ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, 24 గంటల పాటు నిరాంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరుకుంటున్నాను. ఆ విషయంలో ప్రభుత్వం ఎటువంటి స్టెప్స్ తీసుకుంటుందో చెప్పాలని కోరుకుంటున్నాను.

ముఖ్యంగా గత ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలను అగౌరవపరుస్తూ కేవలం వాళ్లను పనిచేయకుండా, వారిలోని ఎఫిషియెన్సీని, వ్యాపారం చేయాలనే సంకల్పం ఉన్నప్పటికి ఎంకరేజ్ చేసే విధంగా ఎటువంటి స్టెప్స్ తీసుకోలేదు. ఈ రోజు అమెరికాను మనం గొప్పగా చెబుతున్నాము. అమెరికా బ్లాక్ క్యాప్టలిజమ్‌ను పెంచిపోషించేదుకు గత 80 సంవత్సరముల క్రితం తీసుకున్న నిర్ణయం కారణంగా ప్రపంచంలోనే అమెరికాను అగ్రగామి దేశంగా చెబుతున్నాము. అదే పద్ధతిలో ఇక్కడ దళిత్ క్యాప్టలిజమ్‌ను పెంచిపోషిస్తున్నట్లుగా, నిర్ణయాలు తీసుకున్నట్లుగా మాకు వార్తలు వస్తున్నాయి. ఖచ్చితంగా ప్రభుత్వం ఆ విధంగా అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. వరంగల్‌కు ఉన్నటువంటి హైవేను ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించడం జరిగింది. అదే విధంగా మహబూబ్‌నగర్ వంటి జిల్లాలో వలసలను అరికట్టాలంటే నేషనల్ హైవే నెం.765 హైదారాబాద్–తోకపల్లి రోడ్డును ప్రభుత్వం మ్యాన్‌ఫాక్చర్–ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించే ఆలోచన చేస్తే బాగుంటుదని కోరుతున్నాను.

ఇంటర్–స్టేట్ హైవేస్‌లో భాగంగా భోద్‌పూర్–శ్రీశైలం రోడ్డును కన్వర్ట్ చేస్తూ విభజన చట్టంలో ఉన్నటువంటి షెడ్యులు ప్రకారం, ఎస్‌సి, ఎస్‌టిలలో ఆత్మస్థైర్యం నింపడానికి, పారిశ్రామికంగా అభివృద్ధి జరగడానికి ఇంటర్ స్టేట్ హైవేను కూడా అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను.

ఇండస్ట్రీస్ విషయంలో ఎంతో ఎఫిషియెన్సీ, గొప్ప ఆలోచనలున్నప్పటికి, ఎంతో ఆత్మస్థైర్యం ఉన్నా ఎస్‌సి, ఎస్‌టి యువకులు వ్యాపారం చేయాలంటే మార్జిన్ డబ్బు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అటువంటి వారిని ప్రభుత్వం ఎంకరేజ్ చేసే విధంగా మార్జిన్ డబ్బులో కూడా పదిహేను శాతం ప్రభుత్వమే భరించి, ఆ యువకులను పారిశ్రామికంగా అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎస్‌సి, ఎస్‌టిలు కంపనీల ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తుల్లో నాలుగు శాతం కేంద్రప్రభుత్వమే కొనుగోలు చేసి వారిలో కొంత ధైర్యాన్ని నింపుతున్నది. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం కూడా మేము తయారుచేసే ఉత్పత్తులను కనీసం పదిహేను శాతం డైరెక్ట్‌గా కొనుగోలు చేయనప్పటికి ఎస్‌సి, ఎస్‌టి హాస్టళ్లలోకి కావల్సిన దుప్పట్లు, దుస్తులు, బూట్లు, వెుదలైనవి మా ద్వారా కొనుగోలు చేసి విద్యార్థులకు సరఫరా చేయాలని కోరుకుంటున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లాలో వలసలను అరికట్టాలంటే ఖచ్చితంగా ప్రభుత్వం మ్యాన్‌ఫాక్చర్–ఇండస్ట్రియల్ కారిడార్‌గా

చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు చాలా మాట్లాడినాయి. కానీ, వలసలను అరికట్టే ప్రయత్నమేమీ జరగలేదు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఏర్పడింది. ఈ ప్రభుత్వానికి ఇప్పటికే దళిత పక్షపాతిగా పేరొచ్చినట్లుగా మేము వార్తల్లో చూస్తున్నాం. కావున ప్రభుత్వం దానికి కొనసాగింపుగా ఉండాలంటే ఈ చర్యలన్నింటిని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ ప్రశ్న గతంలోనే వచ్చినందున మరొకసారి ఈ ప్రశ్న రాదేమోనని గిరిజనుడిగా నేను చాలా ఆందోళన చెందాను. ప్రభుత్వం ఈ విషయంపై ఇచ్చే సమాధానం కోసం తెలంగాణా ముద్దు బిడ్డలు అయిన ఎస్‌సి, ఎస్‌టిలు ఎదురుచూస్తున్నారు. మరొకసారి ఈ విషయమై సమయం ఇచ్చినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాధములు. తెలంగాణా రాష్ట్రంలో చాలామంది ఎస్‌సి, ఎస్‌టీలు వెనుకబడి ఉన్నారు. ఎవరు మాట్లాడిన తెలంగాణాలో వెనుకబడిన జాతులను ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్ధేశ్యంతో ఉన్నట్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు చాలా తక్కువ మంది ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తులున్నారు. ఉన్నటువంటి వారికి కూడా పరిశ్రమలు పెట్టటానికి బ్యాంకులు లోన్స్ ఇవ్వాలి, ఎస్‌సి, ఎస్‌టిల్లో ఎవరు ధనికులు లేరు, భూములు కూడా లేవు. ఒక పరిశ్రమను పెట్టాలంటే లక్షలాది, కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఈ రోజు లోన్స్ కొరకు ఏ బ్యాంకుకు వెళ్లినా బ్యాంకు సెక్యూరిటి లేకుండా రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీనికి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు సెక్యూరిటి లేకుండా లోన్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వానికి ఏమైనా ప్రతిపాదన ఉన్నాదా? అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఒకవేళ ఉండుంటే కంపల్సరీగా కేటాయించాలనే, ప్రోత్సాహించాలనే సదుద్దేశ్యం ఉంటే భవిష్యత్‌లో ఎస్‌సి, ఎస్‌టిలు మిమ్ముల్ని అభినందిస్తారు. బ్యాంకు రుణాలుంటేనే ఈ పరిశ్రములుంటాయి. అదే విధంగా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండాలి. ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రణాళికతో వీరికి ప్రత్యేకంగా కరెంట్‌ను సరఫరా చేస్తే దళిత వర్గాలకు ఉపయోగకరంగా ఉంటుంది.

గతంలో రాజశేఖర రెడ్డిగారున్నప్పుడు ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు నలుబది శాతం, పురుషులకు ముప్పై శాతం సబ్సిడి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు సబ్సిడీని మీరు అంతకంటే తగ్గించకుండా దానిని యాభై శాతంకు పెంచితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడగుతున్నాను. అదేవిధంగా జిల్లాల వారిగి చూసినట్లయితే మా ఖమ్మం జిల్లాలో గ్రానైట్, బయ్యారంలో పరిశ్రములు పెడుతామని అంటున్నారు. బయ్యారం పూర్తిగా ట్రైబల్ ఏరియా కావున, అలాంటి ఇండస్ట్రీస్‌లను ఎన్ని సొసైటీలు ముందుకు వస్తే అన్ని సొసైటీలకు ఇవ్వాలని, అందులో ఎస్‌సీలను కలిపిన మాకు అభ్యంతరం లేదు, అలాంటి పరిశ్రములను మాకు అందించినట్లయితే బాగుంటుంది. మా ఖమ్మం జిల్లాలో అనేక గ్రానైట్ పరిశ్రములు విద్యుత్ లేకపోవడం మూతపడిపోవడం జరిగింది. కావున విద్యుత్ సౌకర్యం, రుణాల విషయంలో ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా ఉండాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: SC, ST ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలనే ఉద్ధేశ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. అదే విధంగా, ఇప్పటివరకు తెలంగాణాలో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన వారెంతమంది పరిశ్రమలు పెట్టారు, ఎన్ని మూతపడ్డాయానే వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

**10.15 ఉ.** ఎస్టీలకు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా లోన్లు తీసుకోవాలన్నా చిన్న చిన్న పరిశ్రమలు పెట్టాలన్నా బ్యాంకర్ల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సీ, ఎస్టీలలో చూసినప్పుడు మినీ ఇండస్ట్రీలు పెట్టాలన్నా కొంతమంది మాత్రమే ముందుకు వస్తు న్నారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి ప్రోత్సాహకాలు లేకపోవడం వలన ప్రస్తుతమున్న పరిశ్రమలు కూడా మూతపడిపోతున్న పరి స్థితి ఈరోజు రాష్ట్రంలో కనిపిస్తోంది. ఆ రకంగా మినీ పరిశ్రమలు పెట్టే సందర్భంలోను మరియు కార్లకు లోన్లు పెట్టే సందర్భంలోను, వెంటనే వడ్డీ కడుతున్నారు కానీ, వెంటనే సబ్సిడీ విడుదల కావడం లేదు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులు న్నాయి. కానీ, ఎస్టీలు తీసుకున్న లోన్లకు సబ్సిడీ రాకపోవడం వలన వారు బ్యాంకులలో వడ్డీలు కట్టి, ఆర్థికంగా నష్టపోతున్నారు. దీనికి సంబంధించి గత రెండు సంవత్సరముల నుంచి కార్లు మరియు ఇతర లోన్లు తీసుకున్న వారికి కూడా ఇంతవరకూ నిధులు విడుదల కాలేదు. ఆ నిధులను ఎప్పుడు మంజూరు చేస్తారో తెలియజేయా లని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే, ఎస్సీ, ఎస్టీ వారు మినీ పరి శ్రములకు, కార్లకు తీసుకునే ఋణాలకు వెంటనే సబ్సిడీ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వినయభా స్కర్ గారు వరంగల్‌కు సంబంధించి అడిగారు. గతంలో గౌరవ ముఖ్య మంత్రిగారు ప్రకటించిన విధంగా హైదరాబాదు–వరంగల్ మధ్య ఒక ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసి, ఒక టెక్స్‌టైల్ పార్కును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెడుతు

న్నాము. ఇందులో ఉండే సాధ్యాసాధ్యాలను పరిశీలించడమే కాకుండా, వాటితోపాటు ప్రత్యేకమైన ఇన్సెన్‌టివ్స్, టెక్స్‌టైల్ రంగానికి సంబంధించి వరంగల్, సిరిసిల్ల ప్రాంతాలలో నెలకొల్పడానికి ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను చాలా సీరియస్‌గా పరిశీలిస్తోంది. అలాగే, సభ్యులు శ్రీ గువ్వల బాలరాజు చెప్పినట్లుగా ఇన్నోవేట్, ఇన్‌కలకేట్, ఇన్‌కార్పొరేట్ అనే మంచి స్ఫూర్తివంతమైన నినాదంతో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన ఒక క్రొత్త పారిశ్రామిక విధానం ఈ దేశంలోనే ఒక అత్యుత్తమ విధానంగా ఉండబోతోంది. దీనికి సంబంధించి మొన్ననే క్యాబినెట్ అప్రూవల్ కూడా లభించింది. ఈరోజో, రేపో, తమరి అనుమతితో శాసనసభలో ప్రవేశపెట్టాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉంది. దానితోపాటు గౌరవనీయులు వినయ్ భాస్కర్‌గారు ఏ.పి. రేయాన్స్‌కు సంబంధించిన సమస్యను బిల్ట్ అనే కంపెనీ కమలాపూర్‌లో ఉన్న దానికి సంబంధించి ప్రస్తావించారు. అక్కడ వచ్చిన సమస్య ఏమంటే, ఈరోజు ఏ.పి. రేయాన్స్ సంస్థ ఉత్పత్తి చేస్తున్న ప్రోడక్ట్ ఏదైతే ఉందో, అది ప్రస్తుతం మన దేశంలో వాటికి సంబంధించిన కొనుగోలుదారులు లేరు. అందువలన మార్కెట్ కారణాల రీత్యా ఈరోజు ఏ.పి. రేయాన్స్ అనే సంస్థ దాదాపుగా మూతపడే స్థితికి చేరుకున్న మాట వాస్తవం. ఈ విషయంలో ఇప్పటికే స్థానిక ఎం.పి.గారు కూడా ముఖ్యమంత్రిగారిని కలిసి, అక్కడ వేరే ప్రత్యామ్నాయ పరిశ్రమలను నెలకొల్పే ఆలోచన చేయాలని వారు కోరడం జరిగింది. మొన్న శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయాలకు సంబంధించి విపులంగా విశదీకరించి గౌరవ సభ్యులకు అన్ని విషయాలు చెప్పారు.

ప్రస్తుతం మనం విద్యుత్తుకు సంబంధించిన సమస్యలను ఏవైతే ఎదుర్కొంటున్నామో, దానికి సంబంధించి ప్రభుత్వం షార్ట్ టర్మ్, మీడియం టర్మ్, లాంగ్‌టర్మ్ ప్రణాళికలతో ముందుకు వెడుతోంది. అందులో భాగంగా రాబోయే సంవత్సరం కల్లా దాదాపుగా 2,000 మె.వా. విద్యుత్తు మనకు అదనంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దాంతోపాటు, ఈ ప్రభుత్వం సోలార్ విద్యుత్తును కూడా ప్రోత్సహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. మొన్ననే 500 మె.వా. సోలార్ బిడ్సును పిలిస్తే, మనకు దాదాపుగా 1800 మె.వా.కు బిడ్సు వచ్చాయి. దాంతో ఈ రోజున దేశంలోనే అతి తక్కువ ధరతో వెయిటెడ్ యావరేజ్ ప్రైస్ తీసుకున్నట్లయితే, రూ.6.72 పైసలకు ఒక యూనిట్ చొప్పున మనకు దేశంలోనే అత్యుత్తమమైన రేట్లకు చాలా మంది ముందుకు వచ్చారు. దానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచిస్తోంది. రాబోయే రోజుల్లో అన్ని పరిశ్రమలకు 24 గంటల విద్యుత్తును సరఫరా చేయాలనే ధృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఇక దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలు, దళితులకు మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు, అంగవికలురకు సంబంధించి రాబోయే పారిశ్రామిక విధానంలో ఈరోజో, రేపో మన శాసనసభ ముందుకు ఈ విధానం వచ్చే అవకాశం ఉంది. ఇందులో కొన్ని విప్లవాత్మకమైన కార్యక్రమాలను కూడా ఇందులో పెట్టడం జరిగింది. ముఖ్యంగా రైట్ టు సింగిల్ విండో క్లియరెన్సు, అంటే, ఇచ్చితంగా ఎవరైనా క్రొత్త పరిశ్రమను పెట్టడానికి ముందుకు వచ్చినప్పుడు పూర్తి స్థాయిలో వారికి ఒక హక్కు క్రింద అవి సంక్రమించే విధంగా అన్ని అనుమతులను రాష్ట్రస్థాయిలో ముఖ్యకార్యదర్శిగారి ఆధ్వర్యంలో 15 లేదా 20 రోజులలో, జిల్లా స్థాయిలో అయితే 30 రోజుల్లో అనుమతులు వచ్చే విధంగా ఈ పద్ధతిని తీసుకువస్తున్నాము. దానితోపాటు, స్కిల్ డెవలప్‌మెంటును కూడా ఈ నూతన పారిశ్రామిక విధానంతో జతచేయబోతున్నాము.

గౌరవ సభ్యులు అడిగిన విధంగా మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం అని అందరికీ తెలుసు. అందుకే, రెండవ ఫేజ్‌లో ఖచ్చితంగా హైదరాబాద్– మహబూబ్‌నగర్ మధ్యలో కూడా ఒక ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను. దానితోపాటు, మరికొంతమంది గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను ఈ ప్రభుత్వం తీసుకుంటోంది. ముఖ్యంగా దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలకు సంబంధించి ఈరోజు మార్జిన్‌మనీ కట్టడానికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఇబ్బందులు పడుతున్నారు. వారికి సంబంధించి ప్రభుత్వమే మార్జిన్‌మనీ కట్టే విధంగా ఈ క్రొత్తపాలసీలో మేము ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దానితోపాటు రాష్ట్రస్థాయి క్రెడిట్ గ్యారంటీ స్కీములను ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల కోసం ఈ నూతన పారిశ్రామిక విధానంలో ప్రపోజ్ చేస్తున్నాము. వాటితోపాటు ప్రతిజిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా, డిస్ట్రిక్ట్ నేచురల్ రిసోర్సెస్ బేస్డ్ ఇండస్ట్రియల్ పార్కులకు సంబంధించి అంటే, ఉదాహరణకు – నల్గొండ జిల్లాలో సున్నపు రాయి ఉన్నది. ప్రతి జిల్లాలో ఉండే సహజ వనరుల లభ్యతను బట్టి, తదనుగుణంగా కొన్ని పారిశ్రామిక పార్కులను కేటాయించాలని 9 జిల్లాలలో ఉన్న అన్ని గ్రామీణ ప్రాంతాలలో రూపొందించాలనే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉంది. దళిత పారిశ్రామికవేత్తలకు సంబంధించి బ్యాక్‌లాగ్స్ ఏమైనా ఉన్నాయా అని కొంత మంది గౌరవ సభ్యులు అడిగారు. వాటికి సంబంధించి ప్రభుత్వం ఏవైతే ప్రోత్సాహకాలు ఇచ్చిందో, వాటికి సంబంధించి గిరిజన పారిశ్రామికవేత్తలకు బ్యాక్‌లాగులు ఉన్న మాట వాస్తవం. దానిని ఈ బడ్జెట్‌లో తప్పకుండా విడుదల చేస్తామని చెపుతూ, క్యాబినెట్ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకమాట స్పష్టంగా చెప్పడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చాలా కార్యక్రమాలను

చేపడుతోంది. అందులో భాగంగా, మా పంచాయతీరాజ్ రోడ్లు మరియు ఆర్ అండ్ బి రోడ్లను పెద్దఎత్తున చేపట్టి, వేల కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాము. ఈ విషయానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు మా అందరికీ సూచించడమే కాకుండా, ఇది ప్రభుత్వ విధానంగా చెప్పడం జరిగింది. దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను ప్రోత్సహించే ఉద్దేశ్యంతోను, వారికి ఆర్థికంగా చేయూతనిచ్చే క్రమంలో వారికి స్పెసిఫిక్ కోటాను నిర్ణయించి, అవసరమైతే వారికి అన్నీ ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తోందని తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

డా. జె. గీత (జహీరాబాద్): అధ్యక్షా, సంబంధిత మంత్రిగారు చాలా ఉత్సాహంగా మాట్లాడారు. సంతోషం. ఆయన యువకులు కాబట్టి, ఆ ఉత్సాహం ఉండడం సహజమే. నిజంగానే ఈ నూతన పారిశ్రామిక విధాన పాలసీ ఏదైతే తీసుకువస్తున్నారో, అది ఎప్పటి వరకూ వస్తుంది? ఈ సమావేశాలను పొడిగించారు. ఆ బిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టబోతున్నారు. మీరు ఆ బిల్లులో ఏం ప్రవేశ పెట్టబోతున్నారో, తెలుసుకోవాలన్న ఉత్సాహంతో మేము ఉన్నాము. నేను పరిశ్రమల మంత్రిగా చేశాను కాబట్టి, ఈ పరిశ్రమలు చాలా ముఖ్యమైన అంశం. కానీ, వీటికి సంబంధించి చాలా శాఖలకు ప్రభుత్వం నిధులను కేటాయించవలసి వస్తుంది. నిధులు సమకూర్చే శాఖలలో ముఖ్యమైనది పరిశ్రమల శాఖ కాబట్టి, ఆ శాఖ ప్రాముఖ్యం చాలా ఉంది. అందులో ముఖ్యమైనది నిరుద్యోగ సమస్య. దీనికి సంబంధించి నిధులు, నియామకాలు అని మీరు ఒక పాలసీని పెట్టుకున్నారు. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అని చెప్పేసి, ఇందులో ఉన్న అవకాశాలు మరి ఎందులోను ఉండవు కాబట్టి, మరొక విషయాన్ని కూడా నేను తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయదలుచుకున్నాను. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి మేము కించపరిచే విధంగా ఉన్నామని గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. ఏ విధంగా, వారిని కించపరచాము అధ్యక్షా? మేము తెచ్చిన పాలసీలు 2005–10, 2010–15లో గానీ మేము చేసినట్లుగా ఎస్సీ, ఎస్టీలకు ఎవరూ చేయలేదు. మీరు మాకంటే బాగా చేస్తారా, చెయ్యండి సంతోషం. మేము చేసిన దానికన్నా 10 రెట్లు ఎక్కువ చెయ్యండి, సంతోషం. కానీ, మేము చేయలేదని అనడం మాత్రం తప్పు. దయచేసి ఆ పదాలను విత్‌డ్రా చేయాలని మా పార్టీ తరఫున కోరుతున్నానని తమకు తెలియపరుస్తున్నాను. ఎస్సీలను పైకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వారికి అవగాహనా సదస్సులను కూడా పెట్టడం జరిగింది. ఎందుకంటే, చాలామంది గ్రామీణ ప్రాంతాలలో ఉండిపోవడం వలన వారికి ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలియడం లేదు. అటువంటి అవగాహనా సదస్సులను ఈ ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తోందా? ఎప్పుడు పెట్టబోతున్నారు? మేము ఆ అవగాహనా సదస్సులను పెట్టాము. మేము అధికారంలోకి వచ్చినప్పుడు సుమారు 178 ఎస్సీల యూనిట్లే ఉన్నాయి. ఎస్సీల తరఫున ఎన్ని యూనిట్లు వచ్చాయంటే, పారిశ్రామికంగా 178 యూనిట్లు ఉన్నాయి. ఇందుకు సంబంధించి అక్బరుద్దీన్‌గారు సభలో ఒక ప్రశ్న వేసినప్పుడు నేను తలవంచుకోవలసి వచ్చింది. దానికనుగుణంగా మేము రాష్ట్రవ్యాప్తంగా ఆ తరువాత జిల్లాల వారీగా కూడా వర్క్ షాపులను పెట్టడం జరిగింది. ఇందులో మేము ప్రజాప్రతినిధులను వద్దని, మంత్రులను అందులో ఇన్‌వాల్వ్ చేసి పెట్టడం ద్వారా దాదాపు మాటర్మ్ చివరిరోజు అయిపోయే వరకు సుమారు 4,000 యూనిట్లు వచ్చాయంటే, అదే మంచి నిదర్శనం. అలాగే, ఎస్సీలకు 35 శాతం ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీని మేము రెయిజ్ చేశాం. మహిళలకు 40 శాతం సబ్సిడీ ఇచ్చాము. అన్ని రకాలుగా వారికి చేయూతనివ్వడం జరిగింది. ఎస్సీలు అందరికీ ఎలిజిబుల్ అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకున్నాము. వాటిని మీరు కంటిన్యూ చేయబోతున్నారా అని తమ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అలాగే, ప్రొక్యూర్‌మెంటు పాలసీ గురించి ప్రభుత్వం వివరంగా చెప్పవలసిన అవసరం ఉంది. అది మన రాష్ట్రంలో కాకుండా కేంద్రంలో ఉండేది. కాబట్టి, ఈ పాలసీని మన వాళ్ళకి తీసుకువస్తున్నారు వాటి గురించి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే, క్లస్టర్లకు సంబంధించి కూడా వివరించాలి. క్లస్టర్లు ఎక్కడ తీసుకువస్తున్నారో, ఒక ఉదాహరణ చెప్పారు. ఏపిఐఐసికి సంబంధించి కూడా చెప్పాలి. అంతేగాకుండా, క్రెడిట్ గ్యారంటీ స్కీం మీరు తీసుకువస్తున్నారని అంటున్నారు. I would like to correct.... అది మేము తెచ్చాము. ఈ స్కీమును మేము తీసుకువచ్చే ప్రయత్నం చాలా చేశాము. అప్పట్లో ఆర్‌బిఐ గవర్నరుగారి దగ్గరకు వెళ్ళి కూడా ప్రయత్నం చేశాము. అంబేద్కర్‌గారి పేరు మీద ఒక పథకం తీసుకురావాలని నిర్ణయం చేయడం జరిగింది, వాటి మినిట్స్ కూడా ఉంటాయి. అవన్నీ జరిగిన తరువాత కానీ ముందుకు కదలలేదు. ఆర్‌బిఐ నుంచి కొన్ని నిబంధనలు కూడా వచ్చాయి. దానికి మనమే సుమారు రూ.500కోట్లు కార్పస్ ఫండుగా పెట్టి, దీనిని మనమే ముందుకు తీసుకువెడదామని అనుకున్నాము. అటువంటి ఆలోచనలో మీరు ఉన్నారా అని మిమ్మల్ని నేను కోరుతున్నాను. అలాగే, మనకు ఫిక్కీ అనే సంస్థ ఉంది. ఫిక్కీ, సిఐఐ, సుఖశ్యాం, ఫ్యాప్సియా వంటి ఎన్నెన్నో సంస్థలు ఉన్నాయి. కానీ, దళిత పారిశ్రామికవేత్తలకు సంబంధించి మొట్టమొదట బాంబేలో ప్రారంభమైంది, తరువాత దళిత్ ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా వారు హైదరాబాదులో కూడా చాలా చక్కగా నడిపిస్తున్నారు. ప్రతి ఒక్క

కమిటీలో వారు ఉన్నారు. అలాగే పరిశ్రమలకు సంబంధించి జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి కమిటీలలో వారు ఉండి, మనకు డైరెక్షన్ ఇస్తున్నారు. కొన్ని చోట్ల ఎస్సీ చిన్న పారిశ్రామిక వేత్తలు ఎక్కడికైనా వెడితే, వారిని పట్టించుకునే నాథుడు ఉండేవాడు కాదు. బ్యాంకర్లు అయితే ఇంకా అధ్వాన్నంగా ఉండేవారు. కాబట్టి, ఈ డిక్కీ అనే సంస్థను కూడా బోర్డులో చేర్చుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, తమ ద్వారా విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఈ సమావేశాలలోనే నూతన పారిశ్రామిక విధానాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. ఆ బిల్లుకు సంబంధించి సవివరమైన, విస్తారమైన చర్చ జరగవలసిన అవసరం కూడా ఉంటుంది. ఆ సందర్భంగా అందరూ కూడా వివరంగా మాట్లాడవచ్చు. ఈ రోజు కేవలం మనం ఈ ప్రశ్నను తీసుకుంటున్నాం కాబట్టి, పారిశ్రామిక విధానంలో అందరూ కూలంకుంగా చర్చించాలని కోరుతున్నాము. గౌరవ పెద్దలు అడిగిన విధంగా ముఖ్యమంత్రిగారు నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించే క్రమంలో దాదాపు 5 గంటల పాటు సిఐఐ, ఫిక్కీ, డిక్కీ, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్, మొదలైన వాటన్నింటినీ ఇక్కడ హైదరాబాదులో దాదాపు 150 మంది వివిధ సంఘాల పారిశ్రామిక వేత్తలు అందరితో ఐదు గంటల ఇంటరాక్టివ్ సెషన్ తరువాత, వారందరి నుంచి ఇన్‌పుట్స్ ఆహ్వానించి, వారందరి సలహాలు, సూచనలను స్వీకరించి, క్రొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందించడం జరుగుతుంది.

10.30 ఉ. నేను ఇందాక చెప్పినట్లు ఈ పారిశ్రామిక విధానానికి సంబంధించి ఈ సెషన్‌లోనే ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టబోతుంది కాబట్టి సవివరమైన చర్చలు జరపడానికి ఆస్కారం ఉంది, పెద్దలు తప్పకుండా సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఇందాక రెండు, మూడు ప్రశ్నలు అడిగారు. అవగాహన సదస్సులకు సంబంధించి కూడా అడిగారు. అవగాహన సదస్సులు కేవలం మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోని అన్ని రాష్ట్రాలలో పెట్టాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దానితోబాటు ప్రపంచం అంతా కొన్ని రోడ్ షోలు నిర్వహించాలని, పెద్ద ఎత్తున పెట్టుబడులను తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానించాలనే గట్టి సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉంది. దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలకు సంబంధించి ఈ ప్రభుత్వ సంకల్పం ఏమిటనేది మీకు త్వరలోనే అర్థం అవుతుంది. మార్జిన్ మనీ కూడా ప్రభుత్వమే కట్టే విధంగా కొన్ని అద్భుతమైన కార్యక్రమాలు ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో ఉంటాయి. ఈ పారిశ్రామిక విధానానికి సంబంధించి మీడియా ద్వారా, అవగాహన సదస్సుల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామని తెలియజేస్తున్నాను. చాలా ప్రశ్నలు అడిగారు. నేను వారికి చేసే విజ్ఞప్తి ఒక్కటే. తినబోతు రుచులు అడగడం కరెక్ట్ కాదు. ఈ సెషన్‌లోనే పారిశ్రామిక విధానం గురించి ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టబోతుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ కార్యక్రమానికి సంబంధించి చాలా డీటెయిల్డ్‌గా చెబుతారు. ఈరోజు వచ్చిన ప్రశ్నలకు ఇంతవరకూ మాత్రమే నా సమాధానాన్ని పరిమితం చేస్తూ ముగిస్తున్నాను.

## తెలుగు మాధ్యమంలో పాఠ్యపుస్తకాల ముద్రణ

ప్రశ్న నెం. 112 (ఐ)

శ్రీ సి. హెచ్. వంశీచంద్ రెడ్డి, (కల్వకుర్తి)

గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) గత అనేక సంవత్సరాలలో హైదరాబాదులోని తెలుగు అకాడమిలో కొన్ని అవకతవకలు జరిగాయన్న విషయం వాస్తవమేనా ;

బి) తెలుగు అకాడమి అధికారులు తెల్ల కాగితం ధరను 45 పైసల నుండి 78 పైసలకు విపరీతంగా పెంచడంతో, పాఠ్యపుస్తకాల ధర పెరగడం ద్వారా విద్యార్థులకు భారం అవుతున్న విషయం వాస్తవమేనా ;

సి) విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ, ఇప్పటివరకు తెలుగు మాధ్యమం పాఠ్యపుస్తకాలను ఇంకా ముద్రించలేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

డి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవ విద్యా శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి)

ఎ) లేదండీ.

బి) లేదండీ. తెల్ల కాగితం ధర 45 పైసల నుండి 78 పైసలకు పెంచిన విషయం వాస్తవం కాదు. టెండర్ ప్రకటన ద్వారా పేపరును కొనుగోలు చేయడమవుతున్నది. 2013-14 విద్యా సంవత్సరానికి, తెల్ల కాగితం ధర టన్నుకు రూ.51,700/-లు. బహుళ వర్ణాల ముద్రణా వ్యయం 45 పైసల నుండి 75 పైసలకు పెరిగింది.

సి) 2014-15 విద్యా సంవత్సరానికి, తెలుగు మీడియం 1వ సంవత్సరం ఇంటర్మీడియట్ పుస్తకాలన్నింటిని ప్రచురించి, సమయానికి పంపిణీ చేయడమయింది. పాఠ్యప్రణాళిక అందిన తర్వాత, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన పుస్తకాలను తెలుగు అకాడమి ప్రచురించింది.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, తెలుగు అకాడమీలో అవకతవకలు జరగలేదనే విషయాన్ని మంత్రి గారు చెప్పడం జరిగింది.

చాలా సంతోషం. అలాగే పేపర్ రేటు పెరగలేదని చెప్పడం జరిగింది. మీ ద్వారా సభ దృష్టికి, మంత్రి గారి దృష్టికి కొన్ని వాస్తవాలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. మంత్రి గారు కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. 2012లో ప్రింటింగ్ రేటును పెంచడం జరిగిందన్నారు. కారణాలు ఏమైనప్పటికీ పేద విద్యార్థులపైన విపరీతమైన భారం పడుతుంది. ఇంటర్మీడియేట్ ఎంపిసి ఫస్ట్ ఇయర్‌కి సంబంధించి, టెక్స్ట్ బుక్ సెట్ మొత్తంపై విద్యార్థికి ఎంత భారం పడుతుందని చూస్తే, 2012లో రూ. 605/- కి ఆ సెట్ దొరికేది. ఈరోజు పది శాతం తగ్గించినప్పటికీ సెట్ మొత్తం విలువ రూ. 1490/- అవుతుంది. అలాగే సెకెండ్ ఇయర్ వాళ్లకి గతంలో రూ. 610/- కు సెట్ మొత్తం దొరికితే ఇప్పుడు రూ. 1610/- అవుతుంది. తెలుగు అకాడమీ ద్వారా తక్కువ పుస్తకాలు అమ్ముతున్నారు, రేటు గణనీయంగా పెరుగుతుంది, సేల్స్ తగ్గుతున్నాయి. 2012లో 1,62,000 పుస్తకాలు అమ్ముడుపోగా, 2014-15 కి సంబంధించి 1,42,000 పుస్తకాలు తెలుగు అకాడమీ ద్వారా అమ్ముడుపోయాయి. గతంలో 29 కోట్ల 88 లక్షల రూపాయల లాభం తెలుగు అకాడమీకి వస్తే, గత విద్యా సంవత్సరం 58 కోట్ల 2 లక్షల రూపాయలు లాభం వచ్చింది. రేటు పెంచుతున్నాం, విద్యార్థుల పై భారం పడుతుంది. పస్తకాల అమ్మకాలు తగ్గుతున్నాయి కాని లాభం మాత్రం పెరుగుతుంది. పేద విద్యార్థులకు ఆసరాగా ఉండడం కోసమా లేక లాభార్జన కోసమా తెలుగు అకాడమీ ఉన్నది అన్న సందేహం వస్తుంది. ఈ విషయమై గౌరవమంత్రి గారు వివరిస్తారని ఆశిస్తున్నాను. మన సిలబస్‌ను తీసుకొని డూప్లికేట్ పుస్తకాలను ముద్రించి ప్రైవేట్ వాళ్లు లాభాలు ఆర్జిస్తున్నారు. దాని మీద ప్రభుత్వ నియంత్రణ లేదు. కార్పొరేట్ కాలేజీల వారు తెలుగు అకాడమీ సిలబస్‌ను ముద్రించి ఎక్కువ రేటుకి అమ్ముతున్నారు. అందుకని వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంవత్సరం ఆర్ట్స్ కోర్సుకు సంబంధించి ఆగష్టులో పుస్తకాలు ప్రింట్ చేయడం జరిగిందని అన్నారు. దానికి సంబంధించిన సిలబస్ ఇంటర్మీడియేట్ బోర్డు నుండి తెలుగు అకాడమీకి ఏప్రిల్ 25 నాడు వచ్చింది. ఆ సిలబస్‌ను ట్రాన్స్‌లేషన్‌కి ఇవ్వకుండా డిలే చేశారు. ఆగష్టులో ప్రింట్ చేస్తారని మంత్రి గారు చెప్పారు కాని విద్యార్థులకు సెప్టెంబర్ వరకూ పుస్తకాలు చేరలేదు. జూన్ 1న కాలేజీలు ఓపెన్ అయితే సెప్టెంబర్ వరకూ మొదటి సంవత్సరం ఆర్ట్స్ పుస్తకాలు, విద్యార్థులకు చేరలేదు. నాలుగు నెలలు గడిచినా ఆర్ట్స్ పుస్తకాలు విద్యార్థులకు చేరలేదు. ప్రతి సంవత్సరం ఎస్.టి విద్యార్థులకు ఉచితంగా ఇంటర్మీడియేట్ పుస్తకాలను తెలుగు అకాడమీ ముద్రించి ఇస్తుంది. ఈ సంవత్సరం నాకు తెలిసి 15,500 మంది గిరిజన విద్యార్థులకు, 2 కోట్ల 9 లక్షల రూపాయలను వెచ్చించి ఉచితంగా పుస్తకాలను ఇవ్వాలి. మంత్రి గారు దీనిపై దృష్టి పెట్టాలి. నేటివరకూ ఎస్.టి విద్యార్థులకు పుస్తకాలు ఇంకా చేరలేదు. మనం ఇప్పుడు నవంబర్ చివర్లో ఉన్నాము. ఆరు నెలలు అయిపోయింది. సిలబస్ కంప్లీట్ అయ్యే పరిస్థితి వచ్చింది. కాని మన గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు ఇవ్వలేదు. ఈరోజు ఉదయం కూడా కల్వకుర్తికి సంబంధించిన గిరిజన విద్యార్థులు నాతో మాట్లాడారు, నేటి వరకూ పుస్తకాలు అందలేదన్నారు. డిఈఓ గారి దగ్గర పుస్తకాలు మూలుగుతున్నాయంట, డిఈఓ గారి దగ్గర నుండి విద్యార్థులకు చేరలేదు, ఆరు నెలలు అయ్యింది. ఏప్రిల్ 25 నాటికే మనం సిలబస్‌ను ఫైనలైజ్ చేసుకున్నాము. సిలబస్ మారింది. సిలబస్ మారినప్పుడు అధ్యాపకులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం కండక్ట్ చెయాలి. ఈ సంవత్సరం ఎంత ఘోరం అంటే, సిలబస్ మార్పుకి సంబంధించి ఓరియంటేషన్ కార్యక్రమం ఇప్పుడు జరుగుతుంది. నవంబర్ 22,23 న ఎకనామిక్స్ వాళ్లకి జరిగింది. అకడమిక్ సంవత్సరం మొదలై ఆరు నెలలు అవుతుంది. సిలబస్ పైన ఓరియంటేషన్ క్లాసులు అధ్యాపకులు ఇప్పుడు తీసుకుంటే, వారు ఎప్పుడు విద్యార్థులకు చెబుతారు? ఈ విషయమై మంత్రి గారు దృష్టి సారించాలి. ఒకేషనల్ కోర్సు తెలుగు మీడియంకి సంబంధించి అన్ని పుస్తకాలు టైంకి సప్లై చేయాలని మంత్రి గారు అన్నారు. All the telugu medium intermediate 1st year books have been published and distributed in time అని చెప్పారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి తెలుగు మీడియం బుక్స్‌ని తెలుగు అకాడమీ ప్రింట్ చేయడం లేదు.

(మేడమ్ డిప్యూటి స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ టి. హరీష్ రావు (నీటిపారుదల శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు కొత్త సభ్యులు, యువకులు, ఉత్సాహవంతులు, చాలా బాగా మాట్లాడుతున్నారు. మేము అప్రీషియేట్ చేస్తున్నాము. మనకు సభలో పది ప్రశ్నలు ఉంటాయి, గంట సేపట్లో మనం క్వశ్చన్ అవర్‌ని కంప్లీట్ చేసుకోవాలి. మీరు అర్థంచేసుకోవలసింది ఏమిటంటే, మీరు పదినిమిషాలు ప్రశ్నలు అడిగితే మంత్రి గారు సమాధానం గంట సేపు చెప్పవలసి ఉంటుంది. ఇది ముఖ్యమైన అంశం అనుకుంటే, మీరు షార్ట్ నోటీస్ క్రింద ఈ అంశం పై చర్చించవచ్చు, రూల్ 344 క్రింద చర్చించవచ్చు. తప్పకుండా ప్రభుత్వం జవాబు చెప్పడానికి రెడీగా ఉంటుంది. ఏ ప్రశ్నకైనా సమాధానం చెబుతాము. క్వశ్చన్ అవర్‌లో సూటిగా మీ ప్రశ్న ఉంటే బాగుంటుందని సభ్యులకి సూచిస్తున్నాను. చాలా మంది సభ్యులు మా క్వశ్చన్స్ రావడం లేదని అంటున్నారు. మనం ఇతరుల అవకాశాన్ని తీసుకోకూడదు.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి తెలుగులో, వచ్చే సంవత్సరం నుండి అయినా బుక్స్‌ని ప్రింట్‌చేసే విధంగా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకూ తెలుగు మీడియం పుస్తకాలను ఉచితంగా ప్రభుత్వమే డిస్ట్రిబ్యూట్ చేస్తుంది. ఎస్.సి విద్యార్థులకు ఇస్తున్నాము. వారితోబాటు అందరి విద్యార్థులకు ఉచితంగా ఇంటర్మీడియేట్ పుస్తకాలను ప్రభుత్వం తరపున మనమే డిస్ట్రిబ్యూట్ చెయ్యాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు మంచి ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తున్నారు. ఆర్థిక మంత్రి గారు కూడా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. వారికి విద్యపై వెచ్చించే వ్యయాన్ని మనం మానవవనరుల అభివృద్ధి కోసం, ఇన్వెస్ట్‌మెంట్ క్రింద భావించాలి తప్ప ఖర్చు లాగ భావించకూడదని చెప్పారు.

**10.45 ఉ.** అందుకే ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వమే ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(మేడమ్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న తెలుగు అకాడమీకి సంబంధించినది. అనుబంధ ప్రశ్నలేమో నాలుగు శాఖలకు అంటే ట్రైబల్‌వెల్ఫేర్, ఎస్.సివెల్ఫేర్ మరియు ఇతర శాఖలు చేయాల్సిన పనులకు సంబంధించినవి. అయితే ప్రత్యేకించి వారు చెప్పిన దాంట్లో వాస్తవమేమిటంటే గతంలో తెలుగు అకాడమీ ప్రింట్ చేసే పుస్తకాలు ఇంటర్మీడియట్ బోర్డు లేదంటే ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠ్యాంశాలను నిర్ణయించి, వాటిని తయారుచేసి ఇంటర్మీడియట్ బోర్డుకు పంపిస్తే, ఇంటర్మీడియట్ బోర్డు తెలుగు అకాడమీకి పంపిస్తే, తెలుగు అకాడమీ ట్రాన్స్‌లేటర్లను పెట్టుకొని వారే తెలుగులోకి అనువదించి ముద్రణాధికారాలు వారే పెట్టుకొని ముద్రించి సమయానికి పంపించేవారు. ఆలస్యం జరగడానికి కారణాలు సభ్యులు చెప్పారు, కార్పోరేట్ కాలేజీలు అమ్ముతున్నారని చెప్పారు, దాంట్లో కొంత వాస్తవం ఉన్నది. గత కొంత కాలంగా ఇంటర్మీడియట్ బోర్డును ప్రభుత్వం కాకుండా బయటి శక్తులు ఆధిపత్యం వహిస్తూ పని చేయిస్తున్నారని సభ్యులు చెప్పారు. 2000 సంవత్సరం నాటికి కొన్ని పుస్తకాలను ఇంగ్లీష్‌లోనే ఇచ్చే పరిస్థితి. ఆ తరువాత ఎన్.సి.ఇ.ఆర్.టి ఇచ్చిన దానిని ఇంటర్మీడియట్ బోర్డు దగ్గరే పెట్టుకుని వారే ముద్రింపజేసి కొన్నింటిని మాత్రమే తెలుగు అకాడమీకిచ్చి వారి దగ్గర కొంత పెట్టుకోవడం ద్వారా కాపీ రైట్లు తెలుగు అకాడమీకి లేకుండా పోయి దాంట్లో పైరసీ వచ్చి కొన్ని కార్పోరేట్‌సంస్థలు అడ్డగోలుగా వారే పుస్తకాలను ముద్రించుకొని వారే అమ్ముకోవడం జరుతున్నదనేది ఈ మధ్య కాలంలోనే మా దృష్టికొచ్చింది.

సిలబస్‌కు సంబంధించి తెలుగు అకాడమీ ముద్రించే విషయంలో మిగతా పుస్తకాలన్నింటిని సమయానికిచ్చినప్పటికీ ఒక్క సోషల్ స్టడీస్ పుస్తకాన్ని మాత్రం ఆగస్టు నెల చివరి రోజు సరఫరా చేశాం. ఇవ్వాళ సందర్భం వచ్చింది కాబట్టి చెప్పక తప్పదు. విభజన ప్రక్రియ కొనసాగుతున్న సందర్భంలో గత ప్రభుత్వమిచ్చిన వారసత్వ సంపదలన్నీ అలా ఉండగా ఇంటర్మీడియట్ బోర్డు విభజనకు సంబంధించి వాస్తవానికి ఇప్పుడున్న బోర్డు మన తెలంగాణకే చెందుతుంది. అయినప్పటికీ విభజన కాకుండా ఏ రకంగా కుట్రలు చేస్తున్నారు, ఇంటర్మీడియట్ పరీక్షలు రెండు రాష్ట్రాలు కలిపి నిర్వహించాలని పక్క రాష్ట్రం ఎందుకు ప్రయత్నం చేస్తున్నదో గౌరవ సభ్యుడికి అర్థమై ఉండాలి. కొన్ని కార్పోరేట్ సంస్థలు గత పది సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ బోర్డును ఏలుకుంటూ వారికి అనుగుణంగా కొన్ని జి.ఓలను తీసుకొచ్చినందువల్లనే కొన్ని అవకతవకలు జరుగుతూ విద్యార్థులకు నష్టం కలిగించారు. 2012 -13 సంవత్సరం నుంచి పాఠ్య పుస్తకాల ధరలు పెరిగాయి. ఒక్క పుస్తకానికి రూ.1500/- పెట్టే పరిస్థితి వచ్చింది. పెరిగిన పాఠ్య పుస్తకాల ధరలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ప్రారంభంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించి 10 శాతం ధరలను తగ్గించారన్నది గౌరవ సభ్యుడు దయచేసి గమనించాలని కోరుతున్నాను. నేను వాస్తవాలను మాత్రమే సభ్యుడు అడిగిన ప్రశ్న ద్వారా సభ నుంచి బయటి ప్రజానీకానికి కూడా తెలియజేస్తున్నాను.

తెలుగు అకాడమీ ప్రింటింగ్‌కు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు జరుగలేదు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఉచిత పాఠ్య పుస్తకాలివ్వాలని చెప్పారు. గత ఆరు మాసాల కిందటి వరకు అధికారంలో ఎవరున్నారనేది గౌరవ సభ్యుడికి తెలుసు. గతంలో ఎప్పుడూ అటువంటి ప్రతిపాదన సభ్యుడు చేయలేదు. సభ్యులు ఇప్పుడే ఈ సభలోనే అడిగారు. కానీ ఇంటర్మీడియట్ బోర్డు విభజనకు సంబంధించి పక్క రాష్ట్రం సృష్టిస్తున్న ఇబ్బందులు అందరికీ తెలుసు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పుస్తకాల ధరలను తగ్గించడానికే ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. విద్యార్థుల మీద భారం తగ్గించడానికి, విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తేవడానికి, గతంలో జరిగిన అక్రమాలన్నింటిని సరిదిద్దడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యుడికి మీద్వారా తెలియజేస్తున్నాను.

హైదరాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకరాగలు

ప్రశ్న నెం. 113(26)

సర్వశ్రీ ఎస్. రాజేందర్‌రెడ్డి (నారాయణపేట), టి. ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్) – గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారు (వైద్య, ఆరోగ్య శాఖ ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ ) హైదరాబాదు నగరంలోని గాంధీ, ఉస్మానియా, ఇతర ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శిస్తున్న రోగులు వైద్య సదుపాయాలు లేని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ ) అయితే, ఈ ఆసుపత్రులలో పరికరాలను, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ఉప ముఖ్యమంత్రి (వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి) (డా. టి. రాజయ్య ) : అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అయితే తెలంగాణలో అతి ప్రాచీన కాలం నుంచి ఎంతో ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా ఆసుపత్రి ప్రపంచ దేశాలకు క్లోరోఫామ్‌ను అందించిన చరిత్ర ఉన్నది. 1846 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ఆసుపత్రి మరియు కాలేజీని ప్రారంభించడం జరిగింది. దానికి మొట్టమొదటి ప్రిన్సిపాల్ డా.మైక్లేన్ అనే అతని ద్వారా ఆ కార్యక్రమం జరిగింది. 1866 లో అఫ్జల్‌గంజ్ ఆసుపత్రిగా పేరు మార్చడం జరిగింది. 1894 లో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా క్లోరోఫామ్ అనస్థీషియా ఇవ్వడమే కాకుండా మత్తు మందు ద్వారా ఆపరేషన్లు చేయొచ్చని ప్రపంచ దేశాలకందించి, ఆదర్శంగా నిలవడం వల్ల దానికి హైదరాబాద్ క్లోరోఫామ్‌గా కూడా పేరు వచ్చింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: మినిస్టర్ గారూ, వారు సప్లిమెంటరీలు అడిగిన తరువాత సమాధానాలు చెప్పండి.

శ్రీ టి. ప్రకాశ్ గౌడ్: అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రులలోని రోగులు ఏ విధంగా ఉన్నారంటే ఒకసారి ఆసుపత్రికి వెళ్లిన తరువాత వారి ఆరోగ్యం ఇంకా దుర్భరంగా మారుతున్నది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను ఈ మధ్యనే గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సందర్శించారు. అక్కడి పరిస్థితుల గురించి వారికి బాగా తెలుసు. సంబంధిత ఆసుపత్రులలో పరిశుభ్రత ఉండదు, డాక్టర్లు అందుబాటులో ఉండరు. రోగులకు నర్సులు మాత్రమే చికిత్స చేస్తున్నారు. జి.హెచ్.ఎం.సి పరిధిలో, రంగారెడ్డి జిల్లాలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులు చాలా ఉన్నాయి. కానీ, ఈ ఆసుపత్రులలో డాక్టర్లు అందుబాటులో ఉండరు. ఇప్పటి వరకు జరిగిందేదో జరిగింది, కనీసం మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల మీద దృష్టి పెట్టాలి. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు మన తెలంగాణకు గుండెకాయ వంటివి.

అంతే కాకుండా శంషాబాద్ హైవే దగ్గర ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన పనులను ఇంకా పూర్తి చేయలేదు. ఈ మధ్యనే అక్కడ అయిదుగురు యాక్సిడెంట్ అయి చనిపోతే గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు వచ్చి చూశారు. వారు వచ్చి చూసిన తరువాత దాని గురించి ఏ రకమైన చర్యలు తీసుకున్నారనేది కూడా ఆలోచించాలి. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లే రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది. శంషాబాద్ హైవే మీద చాలా ప్రమాదాలు జరుగుతుంటాయి. రాత్రి సమయాలలో ప్రమాదం జరిగితే ఎవరూ చూసే పరిస్థితి ఉండదు. అంతే కాకుండా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణం బ్రతికించుకోవడానికి వెంటనే ఆసుపత్రికి తీసుకెడితే పోలీసు కేసు రిజిష్టర్ అయ్యేవరకు యాక్సిడెంట్ అయిన పేషెంటును అడ్మిట్ చేసుకోమని చెబుతారు. అందువల్ల పోలీసు కేసు రిజిష్టర్ కాకపోయినప్పటికీ సంబంధిత ఆసుపత్రులలో యాక్సిడెంటు జరిగిన పేషెంటును వెంటనే అడ్మిట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలివ్వాలి. కొండాపూర్‌లో కూడా అంబులెన్స్‌లున్నాయి కానీ వాటిని నడపడానికి డ్రైవర్లు లేరు. కాబట్టి నేను చెప్పిన అంశాలన్నింటి మీద ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker Sir, the reply given by the Hon'ble Deputy Chief Minister, who is looking after the Medical & Health subject, says that "No" and "Does not arise". Sir, it is so sad. I would like to bring to the notice of the Hon'ble Deputy Chief Minister that in Nephrology Department of Osmania General Hospital the HD Machine is not working, HD Machine Gambro 2 nos., are not working, HD Machine Fresenius 2 nos., are not working and RO Plant provided for dialysis patients is not working and ABG Machine is also not working.

Sir, in Pathology Department, the Auto Stainer 1 no., is not working, Sakura Cryostat 1 no., is not working, Binocular Microscope 5 nos., are not working out of 20 nos. existing. In respect of Centrifuge 1 no., is not working out of existing two units.

In Micro Biology Department, Analytic Balance is not working and out of 7 units of Binocular Microscopes, two units are not working. In respect of General Surgery, the Boyles Apparatus is not working, Suction Apparatus 3 nos. are not working out of 8 existing, Multi Channel Monitors 3 nos., are not working out of 5 existing, 2 nos., Portable Spot Lights are not working out of 3 existing, Endoscope set is not working and it is irreparable, NEC Multi Channel Monitor is not working. Then Portable Stand Lights and Dynoscope are not working and irreparable.

Sir, in Ophtholomology Department, the Auto vision Field Analyzer is not working and irreparable. In respect of Clinical Pharmacology the Electrical Weighing Machine (SW-300) is not working and irreparable. Now, I come to the Cardio Thoracic Surgery Department. The operation table is not working, refrigerator is not working, Defibrillator is not working, Diathermy is not working, Operation Ceiling Light is not working, Blood Auto Perfusion Pump is not working, Cardio Monitor is not working, ACT Machine is not working, HCU Cooler is not working and IV Fusion Pump is also not working. Coming to Blood Bank, the Blood Storage Cabinet is not working and irreparable, one Deep Freezer is required with (-)80 degrees Celsius but the existing unit is not working and it is irreparable. And the PH Meter is not working, Calorie Meter is not working, the 3 Door Refrigerator is not working and the Blood Weighing Machine 2 nos., are also not working.

11.00 ఉ.

Sir in Radiology department, Doppler is not working, 300 MA X-Ray machine is not working, 800 MA X-Ray machine is not working, 500 MA X-Ray machine is not working. Coming to O.T., Omeda not working, Boyles Apparatus is not working, Boyles Apparatus II is not working, Suction Apparatus is not working, CT scan is not working, Cardio Thoracic surgeon is not available, Sir, when all these are not working how can a Minister give such a reply? Is it nice? Is it proper? When a Member says something they say the Member should apologize he is misleading the house, he said lies, and we won't let him speak. Now what is this? Is this the proper reply? Is this the seriousness? Is this right? This is so unfortunate..

Sir, I would like to have a specific answer for one more thing. If Hon'ble minister cannot note it down, I will give him my questions. Total how many Government hospitals are there in the city and what is their bed strength? What is the sanctioned strength of Doctors and other para medical staff in these hospitals?. What is the estimated cost of Osmania Hospital new building? This year how much amount has been sanctioned, how much amount has been released till now? what is the Government action plan on that? how many major equipments in these hospitals are functioning and how many are not functioning? How many AMCs have been given in the last three years for maintenance of equipments in these hospitals? How many bio medical engineering posts are sanctioned in Telangana Health, Medical, Housing and Infrastructure Development Corporation at present how many posts are there and what is the vacancy position? Whether Telangana Government has constituted separate THMHIDC for taking up construction of buildings procurement of equipment for Government hospitals and other hospitals in the State? And the last question, without constituting, how will you know the staff position? If not, without constituting and without staff how the allocation of Rs.100 crore would be spent? Lastly, in the budget speech the Hon'ble Finance Minister said Rs. 500 crore have been given for Osmania, Gandhi and other hospitals. Sir, when I see the Budget document, it is not reflecting in that. From where are we giving Rs.500.00 crore?

آسمان سے اتر کر آرہے ہیں کیا؟ آپ کہاں سے دے رہے ہیں؟

In this, the Budget has been earmarked in the following fashion: for salaries Rs.2998.82 crore, scholarships and stipends Rs.30.63, crore, hiring of private vehicles Rs.56.92 crore, other administrative expenses Rs.3.29 crore, material supplies Rs.25.95 crore, drug and

medicine cost Rs.126.45 crore, cost of ration Rs.7.45 crore, machinery equipment for entire Telangana Rs. 218 crore, major works and buildings Rs.284 crore, capital outlay of public health Rs.161 crore. Where is Rs. 500.00 crore Sir? Kindly give me specific answer and lastly I would like to ask through you, did Hon 'ble Minister for Health Dy.Cheif Minister had some time to go and visit in these five months to Osmania Hospital, to Gandhi Hospital, Nilopher hospital, Cancer Hospital?

کیا ایک دواخانہ بھی ہمارے منسٹر صاحب نے جا کر دیکھا؟ تھوڑا وقت نکال لئے اور وہاں جا کر دیکھئے۔ زبانی جمع خرچ مت کیجئے۔

My request to you please, tell the Minister not to give political speech. Tell them to give specific answer. Thank you Sir.

(అంతరాయం)

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్):- అన్నిటికి ఒకేసారి సమాధానం చెప్పితే సరిపోతుంది.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ):- Thank you Sir, మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడుగుచున్నాను. మంత్రిగారు చాలా తప్పు జవాబు చెప్పారు. శ్రీ అక్బరుద్దీన్ ఒవైసిగారు చెప్పింది కరెక్టు. 5 మాసాల నుంచి ఎప్పుడు అయినా ఉస్మానియ ఆసుపత్రికి వెళ్లారా? అక్కడ కెపాసిటి ఎంత? రోగుల సంఖ్య ఎంత? ప్రతి బెడ్‌మీద కనీసం ఇద్దరు పేషంట్సు వుంటారు. కారిడార్‌లో ఒక లైను అంతా పేషంట్సు వుంటారు. మంత్రిగారు లేదండి, ఉత్పన్నం కాదు అంటూ ఇంత నిర్లక్ష్యంగా ఆన్సర్ ఇవ్వకూడదు. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఒక వైపు అన్ని ప్రాంతాల నుంచి ఉస్మానియా ఆసుపత్రికి, గాంధి ఆసుపత్రికి పేషంట్సు వస్తారు. వెద్య సౌకర్యం లేకుండా వున్నారు. ఇప్పటికి ఎంత ఖర్చు చేశారు. రూ.170 కోట్లతో బిబినగర్‌లో ఆసుపత్రి కట్టి, ప్రారంభిస్తే బాగుంటుంది. అక్కడ బెడ్స్ లేవు. మెషిన్లు ఏమి పని చేయవు. ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు. పాత రూమ్స్‌ను రెన్యువల్ చేయాల్సిన అవసరం వుంది. మెడికల్ కాలేజీలో టాయిలెట్సు లేక ఇబ్బంది పడుతున్నారు. 60–70 సంవత్సరాలు అవుతున్నది. కరెక్టు సమాధానం చెప్పాలి. టోటల్‌గా రెన్యూ ఎప్పుడు చేస్తారు. దాని కాస్టు ఎంత క్లియర్‌గా చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను.

డా. కె.లక్ష్మణ్:- అధ్యక్షా, హైదరాబాదుకు సంబంధించి ఈ ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాల గురించి అక్బరుద్దీన్ ఒవైసిగారు చెప్పారు. పేద రోగుల దీన స్థితి గురించి చెప్పడం జరిగింది. సూటిగా సమాధానం చెప్పాలి. నాలుగు ఆసుపత్రుల గురించి మెన్షన్ చేయడం జరిగింది. గాంధీ ఆసుపత్రిలో వైద్యులు 400 అవసరం . రోజురోజుకు పేద రోగుల సంఖ్య పెరుగుతూ వుంది. అందుకు తగినట్లుగా వైద్య సిబ్బంది లేరు. వైద్యుల సంఖ్య 400 కు 200 కూడా లేరు వాస్తవమా? నర్సులు 450 మంది వుండాలి. వారు 200 లకు మించి లేరు. 2000 పడకలు అవసరం అయితే, అక్కడ 1100 కూడా లేవు. రోజు, ఇన్‌పేషంట్సు అడ్మిట్ అయ్యేవారు 1800 –2000 కు పెరుగుతుంది. కింద పడుకోబెట్టే పరిస్థితి వుంది. ఉస్మానియ ఆసుపత్రిలో డాక్టర్సు సంఖ్య 340 అవసరం అయితే 250 మంది కూడా లేరు. 840 నర్సులు వుండాల్సింది, 370 కూడా లేరు. 1700 పడకలు అవసరం వుంది. డాక్టర్సు నిపుణులు వున్నారు. 1100 పడలు కూడా లేవు. రోజు ఇన్‌పేషంట్సు దాదాపు 1600–1800 వుంటారు. నీలోఫర్ ఆసుపత్రిలో 170 డాక్టర్సు అవసరం అయితే, అక్కడ 90 మంది కూడా లేరు. 300 నర్సులకు 200 లకు మించి లేరు. వెయ్యి పడకలు అవసరం వుంటె, 500 కూడా లేవు. నీలోఫర్ ఆసుపత్రిలో రోజుకు వెయ్యి మంది ఇన్‌పేషంట్సు వుంటారు. మెటర్నిటి ఆసుపత్రిలో 65 మంది డాక్టర్సు అవసరం అయితే, 30కి మించి లేరు. నర్సులు 280కి 220 మంది వున్నారు. 400 పడకలు వుంటె వెయ్యి మంది ఇన్‌పేషంట్సు వున్నారు. ఒక బెడ్ మీద 3–4 వున్నారు. ఉస్మానియ ఆసుపత్రిలో లాస్టు 8 నెలలలో 5–6 సర్జరీలు కూడా జరగలేదు. ఇది వాస్తవమా కాదా? 24 గంటలు లాప్రోస్కోపి ఇవ్వాల్సి వుంటె, అక్కడ వెంటిలెటరు పెడుతున్నారు. పేషంట్సు గ్రామాల నుంచి మొదట మాదగ్గరికి వస్తారు. మమ్మల్ని సంప్రదిస్తారు. వెంటిలెటర్సు లేవని నిమ్స్‌కు పంపిస్తారు. దాంతో పేషంట్సు చనిపోయె పరిస్థితి వుంది. బంగారు, నవ తెలంగాణ లో భాగంగా వెయ్యి కోట్లు ఆసుపత్రుల మీద ఖర్చు పెడుతున్నామంటున్నారు. కావలసిన వైద్య సిబ్బంది , డాక్టర్సు లేక, అనస్తీషియా డాక్టర్సు లేకపోవడం వల్ల అనేక మందికి చేయాల్సిన సర్జరీలు పోస్టుపోను చేస్తున్నారు. దయచేసి, మీ సమాధానాలు సంతృప్తి పరచడం లేదు. ఇది ఆషామాషీగా అడిగే ప్రశ్నలు కావు. ప్రశ్న అడిగినప్పుడు సంతృప్తికరమైన జవాబు లేదు. లేదండి. ఉత్పన్నం కాదండి. అని రొటీన్ ఆన్సర్సు కాకుండా వుండాలి. ఇప్పుడు అయినా తెలంగాణ రాష్ట్రంలో కనీసం నాలుగు ఆసుపత్రులను పటిష్టం చేయడానికి పేద రోగులకు సౌకర్యాలు అందుబాటులో వుంచడానికి ఏమి చేస్తారు? శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు చెప్పినట్లు, డాక్టర్ల నియామకాలు ఏవిధంగా చేస్తారు?

సోదరుడు చెప్పినట్లు నిమ్స్, బిబినగర్‌లో ఆసుపత్రి వచ్చినట్లయితే గాంధీ, ఉస్మానియ ఆసుపత్రుల మీద రద్దీ తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఉపయోగపడుతుంది. దీని మీద సరైనచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛభారత్ విషయంలో ఉస్మానియా ఆసుపత్రికి ఎంపి, ఎం ఎల్ ఏలము వెళ్లాము. పెచ్చులు వూడిపోతున్నాయి. దానికి ఒక్కసారి కూడా సున్నం వేయలేదు. సున్నం వేయించాలి. మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలి.

శ్రీ కె.పి.వివేకానంద (కుత్బుల్లాపూర్) :- ఉస్మానియ, గాంధి ఆసుపత్రులలో పేషంట్సు వస్తుంటారు. అందులో పోస్టుమార్టెమ్‌కు పోయె వారు చాలా మంది వుంటారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడి ఒక సందర్భంలో చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు, సిబ్బంది కొరత వుందన్నారు. వాస్తవాన్ని ఒప్పుకున్నారు. ఆ దశలో ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. తెలంగాణలో ఉస్మానియ, గాంధీ ఆసుపత్రులు గుండెకాయలాంటివి. బీద ప్రజానీకం మా దగ్గరికి వస్తారు. వేరే ఆసుపత్రులకు రోగులను పంపుతున్నారు. తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమా? MRI కోసం గాంధి ఆసుపత్రికి రోజుకు 250 మంది వస్తారు. ఉస్మానియాలో 150 మందికి పైగా వుంటారు. చాలా విచారకరం . ప్రతి ఒక్కరు చేసుకోవాలంటె, కనీసం 15 –30 రోజులు వెయిట్ చేయాల్సి వుంటుంది. దారుణమైన పరిస్థితి వుంది. 5 నెలల నుంచి కాదు, గతం నుంచి వుంది. దీనిని ఏరకంగా సరిదిద్దుతారు? ప్రభుత్వం కాని, మంత్రిగారు కాని ఆలోచనతో ముందుకు రావలసిన అవసరం వుంది. గౌరవ MIM సభ్యులు చెప్పినట్లు అన్ని కూడా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో MRI, CT. Scanning, ECG, Dialasis, Doppler,X-Ray, Endoscopy, Colonoscopy సంబంధించిన మెషిన్లు లేవు. వున్నా కూడా పని చేయడం లేదు. వాస్తవము చెప్పాలి. వెంటిలెటరు గురించి అడుగుచున్నాను. ఉస్మానియా ఆసుపత్రిలో ఎంఎంస్ కూడా పని చేయడం లేదు. ఉస్మానియ, గాంధి ఆసుపత్రులలో వీటన్నిటినీ కూడా చక్కదిద్దాలి. సరైన సౌకర్యాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై వుంది. ఈరోజు 10 జిల్లాల నుంచి మారుమూల గ్రామాల నుంచి ఇక్కడకు వచ్చి వైద్యం చేసుకునే విధంగా సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

**11.15 ఉ.** ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో పరిస్థితులను చక్కదిద్ది ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద, ఉప ముఖ్యమంత్రి/ఆరోగ్యశాఖా మంత్రి గారి మీద ఉంది. పది జిల్లాల్లో ఏ మారుమూల గ్రామం నుంచైనా ఇక్కడికి వచ్చి వైద్యం చేసుకునే విధంగా సదుపాయాలను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. హైదరాబాదు నగరంలోని 85 పట్టన ఆరోగ్య కేంద్రాల పని తీరు పూర్తిగా నిర్వీర్యమైపోయింది. చాలా చోట్ల సరైన వైద్యులు లేరు. పట్టణ ఆరోగ్య కేంద్రాలలో కరెంటు బిల్లులు కట్టని పరిస్థితులున్నాయి. దాని మీద ప్రభుత్వం ముందుకు రావల సిన అవసరం ఉంది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతోబాటు ఈ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపరచ వలసిన అవ సరం ఉంది. మంత్రిగారు ఈ ఆసుపత్రులను, పట్టణ ఆరోగ్య కేంద్రా లను సందర్శించి వారి కళ్లతో చూసిన తర్వాత చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ టి. రాజయ్య: అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా రకాలుగా ప్రశ్నలు అడిగారు. వాటిపై సవివరంగా చెప్పడానికి నాకు సమయాన్ని ఇవ్వాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నాకు వైద్య, ఆరోగ్య శాఖ బాధ్యతలు అప్పజెప్పిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల వారందరికీ ఏ అభిప్రాయం ఉందో నాకు కూడా అదే అభిప్రాయం ఉండేది. దాదాపు 30 సంవత్సరాలు వైద్య వృత్తిలో ఒక ప్రజా వైద్యునిగా జాతీయ స్థాయిలో అవార్డు పొంది, క్షేత్ర స్థాయిలో ఉన్న అనేక రకాల సమస్యలను పరిష్కరించి, ప్రక్షాళన చేయాలనే ఆలోచనతో నేను ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఐదు నిముషాలలోనే గాంధీ హాస్పిటల్‌కి వెళ్లి ప్రత్యక్షంగా, చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఎవ్వరూ చేయని విధంగా, అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో దాదాపుగా పది సంవత్సరాలు ఒక పార్టీ అధికారంలో ఉంది, మరొక పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉంది. వాళ్లు ఐదు సంవత్సరాలలో చేయని విధంగా, గడచిన ఐదు మాసాలలోనే మొత్తం పది జిల్లాలలో తిరిగి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకున్నాను. ఏజన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యలను తెలుసుకోవాలని ఏటూరి నాగారం ప్రాంతంలో మూడు రోజులు పర్యటిస్తే అందులో ఒకరోజు అక్కడే పడుకోవడం జరిగింది. రాత్రి 11.30గంటలకి ఉట్నూరు హాస్పిటల్‌కి వెళ్లాను. ఇంతకు ముందు ఓవైసీ గారు మాట్లాడుతూ ఎన్నిసార్లు వెళ్లారని అడిగారు. ఉస్మానియా ఆసుపత్రికి మూడుసార్లు వెళ్లాను. గాంధీ ఆసుపత్రికి ఏడుసార్లు వెళ్లాను, అదే విధంగా నీలోఫర్ ఆసుపత్రికి కూడా వెళ్లాను. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రులు సమైక్యాంధ్ర పాలనలో నిరాదరణకి గురయ్యాయి, నరక కూపాలుగా మారిపోయాయి, వాటిని ప్రక్షాళన చేయాలనే ఏకైక లక్ష్యంతో పెద్దలు కెసిఆర్ గారి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అన్ని

ప్రాంతాలు తిరిగి ఆ సమస్యలు తెలుసుకున్నందు వల్లే ఇప్పటి వరకు భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా hospital based budget ని మా ప్రభుత్వం పెట్టింది. ఈరోజు ఒక్కొక్క హాస్పిటల్‌కి ఒక్కొక్క బడ్జెట్‌ని కేటాయించడం జరిగింది. ఈరోజు ఉస్మానియా హాస్పిటల్‌కి రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. ఓవైసీ గారు మాట్లాడుతూ అక్కడ పరికరాలు లేవని చెప్పారు. అక్కడి సమస్యలు తెలుసుకున్నాం కాబట్టి ఈరోజు ఉస్మానియా ఆసుపత్రిలో మెడికల్ ఎక్విప్‌మెంటుకి రూ.76కోట్లు, సివిల్ పనులకు రూ.23కోట్లు, మొత్తం రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. సమస్యలు లేవని కాదు, వాటిని ప్రక్షాళన కోసం ఐదు మాసాలలో పర్యవేక్షించి వాటిని బడ్జెటులో పొందుపరచి ప్రజలకు మేలైన వైద్యం అందించాలనే ఆలోచనతో, ప్రజలకి కార్పోరేటు వైద్యం అందించాలనే ఆలోచనతో ఉన్నాం . అవి ఒక రోజులో మారవు. ఓవైసీ గారు ఒక విషయం గుర్తుంచుకోవాలి, ఎవరి పాపం వల్ల ఈ హాస్పిటల్స్ నరక కూపాలుగా మారిపోయాయో తెలుసుకోవాలి. ఎంతో ప్రసిద్ధి చెందిన ఉస్మానియా హాస్పిటల్ ప్రపంచ దేశాలకే ఆనాడు ఒక మోడల్‌గా ఉంది. 1970లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మొట్టమొదటి ఓపెన్ హార్ట్ కార్డియాక్ సర్జరీ ఇక్కడ జరిగింది. అలాంటి పరిస్థితుల్లో వున్న హాస్పిటల్ ఇంత దీన పరిస్థితికి వచ్చిందంటే దానికి ఎవరు కారణమో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉస్మానియా హాస్పిటల్‌కి కర్ణాటక, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి వైద్యం కోసం వచ్చే పరిస్థితి ఉండేది. 2010లో రూ.200కోట్లు కేటాయిస్తే ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టని ఘన చరిత్ర గత ప్రభుత్వానిది. అంతేగాకుండా 2009లో ఆగమాగమవుతూ ఆలూ లేదు చూలూ లేదు, కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా, అక్కడ ఏమీ లేకపోయినా రంగారెడ్డి జిల్లాలోని బీబీనగర్ నిమ్స్‌కి వైయస్ఆర్ ఇనాగురేషన్ చేశారు. దానికి రూ.100కోట్లు కేటాయించి,రూ.92కోట్లకు పరిపాలనా అనుమతులు తీసుకుని ఇప్పటి వరకు రూ.73కోట్లు ఖర్చు పెట్టారు. 2009లో రూ.73కోట్లు ఖర్చు పెడితే, ఐదు సంవత్సరాలలో మళ్లీ ఒక్క పైసా కూడా 2014వరకు ఖర్చు పెట్టలేదు. నేను పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నిమ్స్–రంగారెడ్డి కి రెండుసార్లు వెళ్లి, స్థానిక ఎమ్మెల్యే, యంపీలతో సమీక్షచేసి, అధికారులను అప్రమత్తం చేసి రూ.5కోట్లు మంజూరు చేసి, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఓ.పి. ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రిసిటీ, నీటి సౌకర్యాలను అక్కడ ఏర్పాటు చేశాం . పెద్దలు కేసిఆర్ గారి సహకారంతో త్వరలో అక్కడ ఓ.పి. బ్లాకుని మొదలుపెట్టబోతున్నాం . గత ప్రభుత్వం చేసిన పాపాలను మేము మోయవలసి వస్తోంది. ఆ పాపాలను కడుక్కునే పరిస్థితుల్లో, తెలంగాణాని బంగారు తెలంగాణ చేయాలనే లక్ష్యంతో, ఆరోగ్య శాఖని తప్పకుండా ఒక మణిహారంగా ఉంచాలనే అంకిత భావంతో నేను పది జిల్లాలను తిరగడం జరిగింది. ఊరకే తిరగడమే కాదు, ప్రతి హాస్పిటల్‌కి బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. నగరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని బెడ్స్ వున్నాయి, ఎంతమంది వైద్యులున్నారని అనేక ప్రశ్నలు అడిగారు. నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. ఉస్మానియా హాస్పిటల్ బెడ్స్ సంఖ్య–1168, గాంధీ హాస్పిటల్–1012, సరోజినీ ఐ హాస్పిటల్–557, నీలోఫర్ హాస్పిటల్–500, నయాపూల్‌లోని గవర్నమెంటు హాస్పిటల్–462, సుల్తాన్‌బజార్ గవర్నమెంటు హాస్పిటల్–160, గవర్నమెంటు ఇయన్‌టి హాస్పిటల్–125, గవర్నమెంట్ చెస్ట్ హాస్పిటల్–670, గవర్నమెంట్ మెంటల్ హాస్పిటల్–600 బెడ్స్ ఉన్నాయి.

(అంతరాయం)

నాదగ్గర పూర్తి సమాచారం ఉంది, తవ్విన కొద్దీ పాపాలు బయట పడతాయి. నాకు వైద్య వృత్తిలో ప్రావీణ్యం ఉంది, 30 సంవత్సరాల అనుభవం ఉంది. ఆరు నెలల నుంచి ఇదే పని మీద అన్ని జిల్లాలలో తిరిగాను. వారు అడిగిన ప్రతి ప్రశ్నకి నాదగ్గర సమాధానం ఉంది. ఏవిధంగా అమలు చేయాలో పెద్దలు కేసిఆర్ గారి ఆలోచన విధానంతో బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. కాకపోతే పనులు జరగడానికి సమయం పడుతుంది. దయచేసి అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్పేవరకు ఓపిగ్గా ఉండాలని కోరుతున్నాను.

ఈరోజు ఉస్మానియా హాస్పిటల్‌కి రూ.100కోట్లు కేటాయించాం. గాంధీ హాస్పిటల్‌కి రూ.100కోట్లు కేటాయించాం . సరోజినీ హాస్పిటల్‌కి రూ.10కోట్లు, నీలోఫర్ హాస్పిటల్‌కి రూ.30కోట్లు కేటాయించాం . పేట్ల బురుజులోని గవర్నమెంటు మేటర్నటీ హాస్పిటల్‌కి రూ.25కోట్లు, సుల్తాన్‌బజారులోని మేటర్నటీ హాస్పిటల్‌కి రూ.25కోట్లు, టిబి హాస్పిటల్‌కి రూ.10కోట్లు, మెంటల్ హాస్పిటల్‌కి రూ.10కోట్లు, క్యాన్సర్ హాస్పిటల్‌కి రూ.27కోట్లు, నిమ్స్ హాస్పిటల్‌కి రూ.200కోట్లు కేటాయించాం . ఒక్క హైదరాబాదులో డియంఇ పరిధిలో ఉన్న హాస్పిటల్స్‌కి రూ.552కోట్లు కేటాయించడం జరిగింది. దాంట్లో అధిక భాగం వైద్య పరికరాలు కొనుగోలు చేయడానికి, మౌలిక సదుపాయాలు పెంచడం కోసం ఖర్చు పెడతారు. అంతేగాకుండా 30శాతం ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో దాదాపు 60 శాతం వరకు తీసుకురావాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకుపోతోంది. గత ప్రభుత్వాలు కార్పోరేటు హాస్పిటల్స్‌కి దోచి పెట్టాయనే ఆరోపణ ఉంది. అక్కడ చిన్నచిన్న వాటికి కూడా పెద్దపెద్ద ఆపరేషన్స్ చేశారనే అపవాదు ఉంది. గవర్నమెంటు హాస్పిటల్స్‌ని బలోపేతం చేస్తే అక్కడ పని చేసే వైద్యులకు ఇన్సెంటివ్స్ ఇచ్చినట్లవుతుంది, అక్కడ మౌలిక సదుపాయాలు పెంచవచ్చు. అధునాతన

వైద్య పరికరాలను కొనుగోలు చేయవచ్చు. కార్పోరేట్ హాస్పిటల్స్‌కి ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్‌ని తయారుచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. నేను ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదువుకున్నాను. గవర్నమెంటు మెడికల్ కాలేజీలలో ఉన్న విజ్ఞానం, అక్కడ టీచింగ్ ఫెసిలిటీస్, అక్కడ ఉన్న పరిసరాలు ఎక్కడా ఉండవు. ఉదాహరణకి కాకతీయ మెడికల్ కాలేజీ దాదాపు 171 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఉంది. ముందు వెయ్యి పడకల హాస్పిటల్‌గా ఉండేది, నేను వైద్య ఆరోగ్య శాఖ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దానికి అదనంగా రూ.123కోట్లతో paediatric intensive care unit ని 50 బెడ్స్‌తో శాంక్షన్ చేసుకోవడం జరిగింది. పియంయస్‌యస్‌వై క్రింద రూ.150కోట్లు వస్తే, దానికి రూ.30కోట్ల రాష్ట్ర బడ్జెట్ కేటాయించి దాన్ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా చేయబోతున్నాం . ఖమ్మం హాస్పిటల్‌కి రూ.10కోట్లు ఈ బడ్జెటులో ఇచ్చాం, ఆదిలాబాదుకి రూ.10కోట్లు ఇవ్వడంతోబాటు పియంయస్‌యస్‌వై క్రింద రూ.150కోట్లు మంజూరైంది. డియంఇ పరిధిలో ఉన్న ఐదు మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో ప్రభుత్వపరంగానే ఉన్నాయి. వీటిలో గత ప్రభుత్వాల అలసత్వం వల్ల, సమైక్యాంధ్ర వివక్షత వల్ల దాదాపు 200సీట్లు కోల్పోయాం . ప్రైవేటు రంగంలో 350 సీట్లు కోల్పోయాం . అయిన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే యంసిఐ వారికి భరోసా ఇచ్చి, కాన్ఫిడెన్స్ కలిగించి, అస్యూరెన్స్ ఇచ్చి దాదాపు రూ.152కోట్లు కేటాయించి, ఆ రెండు వందల సీట్లను సాధించుకోగలిగాం . అంతేగాకుండా ప్రైవేటు కాలేజీలకు 350సీట్లను కూడా సాధించుకుని ప్రభుత్వ ఫీజులతో వాళ్లకి సీట్లని ఇప్పించి, మొత్తం 550 సీట్లు ప్రభుత్వపరంగా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే. సీట్లు మాత్రమే గాకుండా ప్రతి కాలేజీకి యంసిఐ ఏదైతే డెఫిసిట్ చూపించిందో వాటికి ఎలోకేషన్స్ చేయడం జరిగింది. దీంట్లో దాదాపు రూ.152కోట్లు కేటాయించడం జరిగింది. ఉస్మానియాకి రూ.25కోట్లు, గాంధీకి రూ.19.5కోట్లు కేటాయించడం జరిగింది. పూర్తి స్థాయిలో పని చేయాలనే ఆలోచనతో, పెద్దలు కెసిఆర్ గారి సహకారంతో ఎక్కడ అవకాశం వస్తే అక్కడ చేస్తున్నాం. యన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీకి వెళ్లాలంటే మన పిల్లల ఆత్మ గౌరవం దెబ్బ తింటోంది, మనకి కూడా ఒక హెల్త్ యూనివర్శిటీ కావాలని డిమాండ్ వస్తే, పెద్దలు కెసిఆర్ గారి సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటుగా హెల్త్‌యూనివర్శిటీని సాధించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదే. ప్రారంభించడమే గాకుండా దానికి రూ.5కోట్లు కూడా కేటాయించాం . ఈ రకంగా తప్పకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. గౌరవ సభ్యుల ఆవేదన నేను అర్థం చేసుకోగలను. వారి ఆలోచనతో, వారి ఆవేదనకి అనుకూలంగా ఈ ప్రభుత్వం ముందుకు పోవాలని అనేక కేటాయింపులు చేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు రిక్రూట్‌మెంటు గురించి అడిగారు. తప్పకుండా రిక్రూట్‌మెంటు చేస్తాం, కానీ ఇప్పటికీ డాక్టర్ల రిక్రూట్‌మెంటు మీద బ్యాన్ ఉంది.

(అంతరాయం)

కమల్‌నాథన్ కమిటీ గైడ్‌లైన్స్ రాలేదు, తెలంగాణా ప్రాంతంలో వేకెన్సీ పొజిషన్ పూర్తిగా తెలియదు. తెలంగాణ ప్రాంతంలో పని చేస్తున్న ఆంధ్ర వైద్యాధికారులు ఎంతమంది ఆంధ్రాకి వెళతారో తెలియదు. కమల్‌నాథన్ కమిటీ గైడ్‌లైన్స్ వస్తే వేకెన్సీ పొజిషన్ తెలుస్తుంది, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు. డియంఇ పరిధిలో మొత్తం ప్రొఫెసర్స్ –314 ఉండాలి,అందులో 257 ఉన్నాయి, 57 ఖాళీలున్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్స్–266 ఉండాలి, 204 ఇప్పుడున్నారు, 62 ఖాళీలు భర్తీ చేసుకోవాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్స్–927 ఉండాలి, 705 భర్తీ చేశాం, ఇంకా 222 భర్తీ చేసుకోవలసిన అవసరం ఉంది. సివిల్‌అసిస్టెంట్‌సర్జన్స్–195 ఉండాలి, 147భర్తీ చేశాం, 48ఖాళీలున్నాయి. ట్యూటర్స్–78లో 48 భర్తీ చేశాం, ఇంకా 30భర్తీ చేయవలసివుంది.

**11.30 ఉ.** ప్రతి ఏరియా ఆసుపత్రికి కోటిరూపాయలు కేటాయించాము. డిస్ట్రిక్ హెడ్‌క్వాటర్స్‌కి రూ.10 కోట్ల రూపాయల చొప్పున కేటాయించాము. ప్రతీజిల్లా కేంద్రంలో ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం. దానికనుగుణంగానే బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ప్రజలకు ప్రజావైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఈ బడ్జెట్ మొత్తం కూడా హాస్పటల్ బేస్‌డ్ బడ్జెట్. తప్పకుండా ప్రతి హాస్పిటల్‌ని అభివృద్ధి చేసి, Decentralization of the medical system, అందరినీ తీసుకువచ్చి హైదరాబాదులో డంప్ చేయడం కాకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆపే కార్యక్రమం, అక్కడినుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, అక్కడి నుండి ఏరియా హాస్పిటల్స్, అక్కడినుండి డిస్ట్రిక్ హెడ్‌క్వాటర్స్ హాస్పిటల్, అక్కడి నుండి టీచింగ్ ఇనిస్టిట్యూషన్ తరువాత మాత్రమే హైదరాబాదుకు రావాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నాము.

మందుల విషయంలో గతంలో ఒక ఎర్రగోలి, ఒక తెల్లగోలి కార్యక్రమం ఉండేది. కానీ ఇప్పుడు 5 రోజులనుండి 7 రోజుల వరకు వైద్యం తప్పకుండా ఇవ్వాలని చెప్పి ఆర్డర్స్ ఇచ్చి, విడివిడి మందులు కాకుండా స్ట్రిప్ ప్యాకెట్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

ప్రతి ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు ఇంజక్షన్స్ విరివిగా దొరుకుతున్నాయి. ప్రభుత్వ వైద్యశాలల్ని బలోపేతం చేసి, ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకుపోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దానికి మీరందరూ కూడా సహకరించండి. ఎక్కడైనా, ఏ ప్రభుత్వ వైద్యశాలలో అయినా ఏదైనా సమస్య ఎదురైతే నా దృష్టికి తీసుకురండి, మీ సమక్షంలోనే ఆ సమస్యను వెంటనే పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

*176-Q.- Sri Manohar Reddy Dasari:- Will the Deputy Chief Minister (Medical & Health) be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to upgrade 50 bedded hospital into 100 bedded hospital in Peddapalli Town of Karimnagar District; and

(b) if so, time by which the said proposal will be implemented?

Deputy Chief Minister Medical and Health (Dr T. Rajaiah):- (a) No, Sir.

(b) Does not arise.

*239-Q.- Sarvasri Sunnam Rajaiah, Dr. K. Laxman, Chintala Rama Chandra Reddy and D.S. Redya Naik:- Will the Minister for Education be pleased to state:

(a) the District-wise details of Government Schools and the students studying therein in the State;

(b) whether it is a fact that students drop outs, specifically from S.Cs, STs. communities are increasing in Government Schools recently;

(c) whether it is also a fact that due to lack of basic amenities, the number of students drop outs are increasing; and

(d) if so, the measures being taken to prevent the same?

Minister for Education (Sri G. Jagadish Reddy);- (a) The District wise number of Government Schools are 29,251. The strength of students in these schools in the State is 30,01,556. The Details are placed in Annexure-I

ANNEXURE-I

District-wise details of Government Schools and the students studying in the State during the academic year 2013-14

| Sl.No | District | No. of Schools | Strength |
|---|---|---|---|
| 1. | Adilabad | 3965 | 320312 |
| 2. | Nizamabad | 2260 | 242341 |
| 3. | Karimnagar | 3103 | 275285 |
| 4. | Medak | 3006 | 343794 |
| 5. | Hyderabad | 732 | 127558 |
| 6. | Ranga Reddy | 2466 | 343998 |
| 7. | Mahabubnagar | 3854 | 463841 |
| 8. | Nalgonda | 3258 | 318005 |
| 9. | Warangal | 3266 | 290917 |
| 10. | Khammam | 3341 | 275505 |
| | Total | 29251 | 3001556 |

(b) No, Sir, as per the stastics the number of drop outs of S.C., S.T. communities are gradually decreasing in Government Schools;

(c) No, Sir.

(d) The measures being taken to minimize further drop outs of SCs and STs communities are placed in Annexure-II

Annexure-II

(a) Creating awareness to teachers/H.Ms on regular absentees/working children of marginalised sections of society i.e. SC/ST.

(b) Creating awareness among Parents on continuation of SC/ST children and their attendance.

(c) Improvement of school Infrastructure and other facilities to Dalit/Girijan inhabited Schools.

(d) Implementation of child centred, activity based and playful pedagogy to Dalit/Girijan inhabited Schools.

(e) Close and continjuous monitoring for SC/ST students by community and department (SSA (SSA) Primanry Education Department)

(f) Discouraging repatitions and efforts for regular transition and actual completion rates to SC/ST students.

(g) Regular attendance monitoring of SC/ST students through CRPs.

(h) Follow-up of mainstreamed SC/ST children from Alternative Innovative Education stream.

(i) Transport facility is being provided to the SC/ST students from remote, rural, forest pockets and hilly areas.

*130-Q.- Sri Aroori Ramesh:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to develop and expand the existing mini airport situated at Mamunur in Warangal City; and

(b) if so, whether any land has been acquired and any funds have been allocated for the purpose. If so, the details thereof?

Chief Minister (Sri K. Chandrashekhar Rao):- (a) Yes, Sir.

(b) Land acquisition proposals are under process for development of Warangal Airport. An amount of Rs. 1.00 crore has been allocated in budget estimates for the Financial Year 2014-15 towards land acquisition.

*465-Q.- Dr. K. Laxman:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the work taken up for strengthening of sewerage lines in Hyderabad from YMCA Secunderabad to Fever Hospital has not been commissioned till date;

(b) if so, the reasons thereof; and

(c) the steps taken in this regard?

Chief Minister (Sri K. Chandrashekhar Rao):- (a) Out of 4 reaches, last two reaches from Marriot Hotel to Fever Hospital are completed & Commissioned. The 1st reach works were also completed except 20M gap at YMCA, Secunderabad and major gape could not be completed in the 2nd reach from patny center to Bible house.

(b) In the 2nd reach, from Mahaboob College to Bible House along S.P. Road, due to open excavation method for deep cuttings, the entire road portion was forced to be blocked during excavation and also encountered huge sheet rock in the trenches, resulting the work could not be completed along this stretch.

(c) Now, duet o availability of latest Trenchless Technology methods, it is proposed to take up the balance gap works along these stretches through trenchless method.The proposals are under formulation for obtaining the sanction.

*456-Q.- Sarvasri Malipeddi Sudheer Reddy, Chinta Prabhakar, Chilumula Madan Reddy, Anjaiah Yelganamoni and Gudem Maipal Reddy:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Government had decided to encourage Green House Cultivation in the State;

(b) if so, the details thereon?

Minister for Agriculture (Sri P. Srinivas Reddy):- (a) Yes, Sir.

(b) The Government of Telangana has sanctioned Rs. 250 crores for the year 2014-15 fro grounding of Poly Houses for cultivation of Vegetables and Flowers a new initiative to cover an extent of 1000 acres with 75% subsidy, with an objective of getting higher returns per unit area by increasing production and productivity of Vegetables and Flowers.

*63-Q.- Sri Vemmula Prashanth Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is fact that the existing social and civic infrastructure is inadequate to cater to the needs and requirements of the City of Hyderabad;

(b) whether it is also a fact that the Government is preparing blue-print to improve the infrastructural facilities on par withy international standards in the City of Hyderabad to develop it as a Universal City;

(c) whether there is proposals to utilize the services of National International Consultancies for the purpose; and

(d) if so, the details thereof?

Chief Minister (Sri K. Chandrashekhar Rao):- (a) to (c) Yes Sir.

(d) HMDA has invited Request for proposal (RFP) for creating a Project Management Unit (PMU) to assist HMDA and MA & UD Department int he planning process.

MR. SPEAKER : Question Hour is over. All the remaining Questions are deemed to have been answered. The matter under rule 74 is postponed.

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ దయాకర్‌రావు గారు, మరియు ఇతర సభ్యులు మెదక్ జిల్లా తూగుంట మండలం పెద్దమాసాన పల్లిలో ఔషధ పరిశ్రమల ఉత్పత్తి వల్ల కలిగే కాలుష్యానికి పంటలు దెబ్బతింటున్న విషయాన్ని చర్చించ వలసిందిగా కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

2. శ్రీ డా. కె. లక్ష్మణ్ గారి వాయిదా ప్రతిపాదన గల్ఫ్‌దేశాలలో పనిచేస్తున్న రాష్ట్రకార్మికుల సమస్యలు, వారి సంక్షేమం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

3. శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన 2008డిఎస్‌సిలో ఎంపికైన అభ్యర్థుల పోస్టింగుల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

## జీరో అవర్

Let us take up Zero Hour, I request the members to mention one specific issue in one minute. So majority members will get the opportunity.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే విషయం గౌరవ హోంశాఖా మాత్యులకు సంబంధించినటువంటిది. వారు ఈ సభలో లేరు కనుక వారి తరఫున ఎవరైనా నోట్ చేసుకుని, తగిన చర్య తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నెల 19వ తేదీన హైదరాబాదు నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలో నివాసముంటున్న విప్లవ కవి, గౌరవనీయులు శ్రీ వరవర రావు గారి ఇంటి ముందు విశాఖ పట్టణ ప్రాంతానికి చెందిన వాసులుగా కొంత మంది ఎవరి చేతనో ప్రేరేపించబడి, వారి ఇంటి ముందు ఎలాంటి అనుమతి లేకుండా ధర్నా నిర్వహించడం జరిగింది.

ఆ ధర్నా నిర్వహించినటువంటి సందర్భంగా వారు నినాదాలు చేసినదేమంటే, విశాఖపట్టణ ప్రాంతంలో మాకు మావోయిస్టుల నుండి మా ప్రాణానికి ముప్పు ఉంది. మా ప్రాణాలకు ఎలాంటి ముప్పు జరగకుండా మీరు మావోయిస్టు సంఘాలకు చెప్పి, మాకు హామీ ఇప్పియ్యాలని చెప్పి వారు నినాదాలు చేయడం జరిగింది.

అందరు అనుకోవడం ఏమంటే ఇది పోలీసులే instigate చేసి, ఆ ప్రాంతవాసుల్ని తీసుకువచ్చి, శ్రీ వరవర రావు గారిని భయభ్రాంతుల్ని చేయడానికి ఆర్గనైజ్ చేశారని అందరూ అనుకుంటూ ఉన్నారు. గతంలో కూడా ఇంకొక విప్లవ కవి అయిన శ్రీ గద్దర్ గారి ఇంటి ముందు కూడా ఇలాంటివే గత ప్రభుత్వ హయాంలో అంటే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, సీమాంధ్రులు పరిపాలన చేసినప్పుడు ఇటువంటి సంఘటనలే జరిగాయని సవినయంగా మనవి చేస్తున్నాను. కానీ ఈ రోజు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విప్లవ కవులందరూ కూడా తెలంగాణా రాష్ట్రం ఏర్పడాలని మనతో సహకరించి గళం, గళం కలిపి, గజ్జె కట్టి ప్రజల్ని ప్రేరేపితుల్ని చేసి, తెలంగాణా తెచ్చుకోవడానికి ఎంతగానో సహకరించారనే విషయం కూడా మీకు మనవి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వ హయాంలో కూడా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేను ఈ మధ్య సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో ఈ పౌరహక్కుల సంఘం వారు మీటింగు పెట్టుకుంటామంటే అనుమతి ఇచ్చి తర్వాత ప్రభుత్వం యొక్క జోక్యంతో అనుమతిని రద్దు చేయడం జరిగింది. ఇది సరైన చర్య కాదని ఈరోజు విప్లవకారులందరు కూడా ప్రభుత్వానికి విన్నవించడం జరుగుతుంది. దీనిమీద తగిన చర్య తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

శ్రీ ఎం. సుధీర్ రెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, ఈ విషయం ఐటీ పంచాయతీరాజ్ మంత్రిగారికి సంబంధించింది. ఐటీ ప్రమోట్ చేయాలని రంగారెడ్డి జిల్లాలోని నా నియోజకవర్గానికి సంబంధించి బోడుప్పల్, జవహర్‌నగర్‌లో ల్యాండ్ తీసుకోవడానికి ప్రయత్నం జరుగుతోంది. బోడుప్పల్ గ్రామంలో 360 ఎకరాలు ఎస్‌సిలకు కేటాయించబడి పివోటీ కింద ప్రభుత్వం వాపస్ తీసుకోబడింది. రెండవసారి కూడా వారికి కేటాయించవలసి ఉంది, కానీ అప్పుడున్నటువంటి ప్రభుత్వం వాళ్లకు ఏమాత్రం పరిహారం ఇవ్వకుండా 19.02.2014 తేదీన ప్రభుత్వం తీసుకున్నదని రికార్డులో ఉంది. కాబట్టి వాళ్లు దళిత సోదరులు. ప్రభుత్వానికి ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు. కానీ, వారికి సరైనటువంటి భూమి

విలువను ఇచ్చి తీసుకున్నట్లయితే సుమారు ఐదారు వందల దళిత కుటుంబాలకు మేలు చేసినవాళ్లవుతారు. ఐటీ ప్రమోట్ చేస్తున్నందుకు గౌరవ మంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా దళిత సోదరులకు కూడా న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారకరామారావు : జవహర్ నగర్‌కు సంబంధించి దళితుల భూమి విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. ఇదివరకు కూడా ఈ విషయం గురించి చెప్పి ఉన్నారు. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ కె.పి. వివేకానంద : అధ్యక్షా, హైదరాబాదు నగరం మన రాష్ట్రానికి జిడిపిలో major contributor. హైదరాబాదు యొక్క గొప్పతనాన్ని కాపాడి, దానిని విశ్వనగరంగా రూపొందించాలనే మన ముఖ్యమంత్రిగారి కల సాకారం కావాలంటే మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది. హైదరాబాదులో ముఖ్యమైన సమస్య నీరు. మెట్రొపాలిటన్ వాటర్‌వర్క్స్ బోర్డు వాళ్ల పనితీరు మీద సమీక్ష జరిపి పెను మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాదుకు ఈరోజు 490 MG per day నీరు అవసరం ఉంది. ఈరోజు కేవలం 340 MGD నీరు వస్తోంది. ఇంకా సుమారు 150 MGD నీరు అవసరం ఉంది. కృష్ణా వాటర్ ఫేజ్–III గోదావరి ద్వారా నీటిని తీసుకువస్తామని చెప్పారు. అలా తెచ్చినాగాని, స్టోరేజీ ఎక్కడ చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది. HMWWSB నెలకు రెండు కోట్ల రూపాయల నష్టంతో నడుస్తోంది. వసూలు చేసిన నిధులు అంతా కూడా కరెంటుబిల్లు కట్టడానికే సరిపోతోంది. HMWWSB సర్కిల్‌లో మోస్ట్ ఎఫెక్టెడ్ ఏరియా చూస్తే కుత్బుల్లాపూర్ సర్కిల్. పదిహేను రోజులకు, నెలకు ఒక్కసారి కూడా నీళ్లు రాకపోయినా బిల్లు కట్టేటటువంటి పరిస్థితి ఉంది. కృష్ణా వాటర్ ఫేజ్–III నుండి వచ్చే నీటిని ఎక్కడెక్కడ స్టోరేజ్ చేస్తారు, గోదావరి నీరు వచ్చిన తరువాత ఏ, ఏ ప్రాంతాలకి మంచినీరు ఇస్తారనేది చూసుకొని ముందస్తుగా రిజర్వాయర్స్‌కి ప్లాన్ చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ టి.పద్మారావు (అబ్కారీ శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అడిగిన దానికి, మొన్ననే కృష్ణా ఫేజ్ 1,2,3 లను విజిట్ చేయడం జరిగింది. ఆ ఇష్యూస్ నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I am raising a very important issue. This relates to Home Department.

In the recent past in Hyderabad, Drug Peddlers are moving very freely – every where in Residential Localities, Railway Stations and Bus Stops. These Drug Peddlers are selling drugs freely and openly – they are selling Brown Sugar, Heroin and other items. Our younger generation – future of the Nation are using these drugs. Not only these drugs, Whitener – when we have some mistakes – we use this Whitener. Whitener is being sold openly and freely and it is purchasable. Youth are purchasing this Whitener and using as a drug. Not only Whitener, they are using Spirit. Spirit is available in the Market. Cough Syrup is also being used and this is also freely available in the Market. These drugs are required for Anesthesia Department. These drugs are shifted from Hospitals and being sold in the Market. Youth are addicted to all these items.

صاحب! میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ محکمہ پولیس کو بول کر اس پر سختی سے عمل کریں کیونکہ ہماری نوجوان نسل خراب ہورہی ہے۔ یہ جو دوا ہے، نہ صرف یہ بلکہ Gutka جو ban ہے، وہ بھی مل رہا ہے۔ صحت کو خراب کرنے والی یہ چیزیں نوجوان نسل کو خراب کررہی ہیں۔ صاحب! آپ Cough Syrup پر legislation لائیے کہ open market میں بغیر prescription کے یہ نہیں ملنا چاہئے، اسی طرح whitener, spirit and heroin وغیرہ نہیں ملنے چاہئیں، ان کو روکنے کے لئے سختی کے ساتھ عمل آوری کی جانی چاہئے۔

Strictly this should be implemented.

ہمارا شہر حیدرآباد محفوظ ہے، دوسرے میٹروز کی طرح نہیں ہے۔

Bombay, Delhi and other Metros. They are having so much drugs over there. Let us protect Hyderabad. I request the Government to please come forward and give proper instructions to the Police to be very vigilant. We need to provide rehabilitation to get rid of this.

Thanking you Sir.

SRI K. TARAKARAMA RAO: This is a very important issue raised by Hon'ble Member Sri Akbaruddin Owaisi regarding Drug Peddlars and illegal drugs which are being currently available freely in the Market. I will bring the same to the notice of the Hon'ble Home Minister.

11.45 ఉ. శ్రీ డి. చెన్నయ్య (బెల్లంపల్లి): తెలంగాణా రాష్ట్రంలో తొలి సభలో మాట్లాడే అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి మరియు మీ ద్వారా సభావ్యవహారాల మంత్రిగారికి, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. బెల్లంపల్లి నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. మా నియోజకవర్గంలో 6 మండలాలు, 1 మున్సిపాలిటి ఉంది. మున్సిపాలిటీలో 170 సర్వే నెం.లో గల భూమి కొంత భాగం ప్రభుత్వ భూమి, మరికొంత భాగం సింగరేణికి చెందినది. 1955లో సింగరేణి మైన్స్‌ను అక్కడ చేపట్టడం జరిగింది. అయితే, ఇప్పుడు అవి మొత్తం అక్కడ నుండి వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది. సింగరేణి స్వాధీనం చేసుకున్న భూమి 99 సంవత్సరాలు లీజుకి అని చెప్పడం జరిగింది. మరి వాటిని ప్రభుత్వానికి ఇవ్వకుండా సింగరేణి ఆధీనంలో ఉంచుకోవడం జరిగింది. అక్కడ కన్‌స్ట్రక్షన్ చేసుకున్న ఇళ్లకు ప్రభుత్వం పర్మిషన్లు ఇవ్వడం లేదు. కొంత భాగం భూమిలో 50 సంవత్సరాల నుండి కొంత మంది అక్కడ ఇళ్లు కట్టుకుని ఉన్నారు. వారికి కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు. కాబట్టి, సంబంధిత మంత్రిగారికి తమ ద్వారా విన్నవించుకునేదేమంటే, 50 సంవత్సరాల నుండి ఇళ్లు కట్టుకుని ఉన్నవారికి రెగ్యులరైజేషన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, మీకు చిన్న సబ్మిషన్ చేయదలచాను. మా వైపున దాదాపు 20 మంది సభ్యులు ఉంటే, వారికి ఒక్కసారి కూడా మాట్లాడే అవకాశం రాలేదు. మీరు జీరో అవర్ వచ్చినప్పుడు పార్టీకి నలుగురు సభ్యులు ఉన్నా, ఆరుగురు సభ్యులు ఉన్నా ఒక్కసారే అవకాశం ఇస్తున్నారు. 64మంది ఉన్నచోట కూడా ఒక్కసారే అవకాశం ఇస్తే ఇబ్బంది అవుతుంది. మీరు రేషియో చూసి దయచేసి మా వైపు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయి గనుక సమయం కేటాయించాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు చెప్పినదానిని నోట్ చేసుకున్నాము. ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ బాబూరావు రాథోడ్ (బోథ్): అధ్యక్షా, ఈ అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి, మా నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. ఆదిలాబాద్ జిల్లాలో నేను పుట్టాను. ఆదిలాబాద్ జిల్లా ఆదివాసుల జిల్లా, అడవుల జిల్లా అని పేరుగాంచింది. అయితే, జిల్లా మాత్రం అన్ని అంశాలలో వెనుకబడి ఉన్నది. ఏ రకంగానూ అభివృద్ధి చెందలేదు. భూత్ నియోజకవర్గంలో కడేవాగు మీద కుట్టికుమర్ దగ్గర డ్యామ్ నిర్మిస్తే, దాని మీద 7 నుండి 5 మండలాల ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందే అవకాశం ఉంటుంది. కాబట్టి, తప్పకుండా నీటిపారుదల శాఖా మంత్రి, ఈ ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను. రామ్ రామ్.

శ్రీ టి. హరీష్ రావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ సైలెన్స్.

శ్రీ టి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, హోంమంత్రిగారికి మీ ద్వారా ఒక విషయాన్ని చెప్పదల్చుకున్నాను. ఈ రోజు ఈ శాసన సభ శాంతి భద్రతలతో నడవడానికి మన చుట్టూ మన రాష్ట్రంలోని అనేకమంది పోలీసులు ఉన్నారు. ఎన్నికల ముందు పోలీసు వ్యవస్థలో సబ్ – ఇన్స్పెక్టరుకు గెజిటెడ్ హోదా కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు సబ్–ఇన్స్పెక్టర్‌కు గెజిటెడ్ హోదా కల్పిస్తున్నారా లేదా అని సందేహం కలుగుతోంది. ఈ శాసనసభ జరుగుతుంటే, మనకు రక్షణ కల్పించడానికి వచ్చిన ఎస్.ఐలు, కానిస్టేబుళ్లు 350, 400కి.మీ. దూరం నుండి వస్తే, వాళ్లకు రోజుకి ఎస్.ఐలకు రూ.150లు, కానిస్టేబుళ్లకు రూ.100లు ఇస్తున్నామని అన్నారు. కానీ, నా దృష్టికి వచ్చిందేమంటే, వాళ్లు 30 రోజులు డ్యూటీ చేస్తే, ఎస్.ఐకి రూ.1400లు కానిస్టేబులుకి రూ.950లు ఇస్తున్నారు. ఇదెంతవరకూ సమంజసం? కాబట్టి గౌరవ హోం మంత్రిగారు ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకుని వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. పోలీసు కానిస్టేబులుకి యూనిఫారం కుట్టించాలంటే, రూ.2,000లు ఇస్తున్నారు. ఎస్.ఐలకు కూడా అదే స్థాయిలో ఇస్తున్నారు. కానీ, దానిని పెంచితే బాగుంటుంది. మామూలు డ్రస్ కుట్టిస్తేనే రూ.600లు తీసుకుంటున్నారు. ఈ మధ్య నేను హైదరాబాదులో ఒక డ్రస్ కుట్టిస్తేనే రూ.680లు తీసుకున్నారు. కాబట్టి, దానిని పెంచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : గతంలో పోలీసు వ్యవస్థకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోతే, పేపర్లు, పెన్నులు, కాగితాలు కూడ వాళ్లే తెచ్చుకుని పని చేశారు. ఇవాళ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి పట్టణ పోలీసు స్టేషనుకు నెలకు రూ.50,000లు కంటిన్జెన్సీ ఎక్స్‌పెండిచర్ క్రింద, ప్రతి రూరల్ పోలీసు స్టేషనుకు కంటిన్జెన్సీ ఎక్స్‌పెండిచర్ క్రింద రూ.25,000లు ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాబోయే రోజులలో మారుమూల ప్రాంతాలలో ఉండే పోలీసు స్టేషనుకు కూడా వాహనాన్ని అందించే విషయాన్ని ఆలోచిస్తున్నామని తెలియచేస్తున్నాను. అలాగే, వెంకటేశ్వర్లు గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. దాన్ని కూడా పరిశీలిస్తాము.

శ్రీ పుట్టా మధుకర్ (మంథని) : అధ్యక్షా, ఈ మొట్టమొదటి సభలో మాట్లాడే అవకాశమిచ్చిన మీకు ఈ సభలో కూర్చునే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మంథని నియోజకవర్గం 80 శాతం అటవీ ప్రాంతంలో ఉన్నది. ఇది ఫారెస్ట్ మినిస్టరు గారికి సంబంధించిన అంశం. 1990వ సంవత్సరంలో మాదేపూర్, మహాముత్తారం, కాటారం మండలాలను కలుపుతూ, రింగ్ రోడ్డును అప్పుడు ప్రతిపాదించి ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం పంపితే అది ఇప్పటివరకూ రాలేదు. 2011వ సంవత్సరంలో డబ్బులు కట్టమని ఫారెస్ట్ అధికారులు అడిగితే రూ.9,80,22,300లు చెల్లించిన తరువాత కూడా అనుమతులు రాకపోతే మళ్లీ 2014 అగస్టులో మరో 4లక్షలు కట్టమంటే వాటిని కూడా కట్టడం జరిగింది. ఈ నష్ట పరిహారం విషయంలో రెండింతల భూమిని కూడా ఫారెస్ట్ అధికారులకు ఇవ్వడమైంది. ఇంకా హైదరాబాదును గానీ, మంథని పట్టణాన్ని కూడా చూడని ప్రజలు మా గ్రామాలలో ఉన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన పైప్ లైన్లు కూడా ఫారెస్ట్ వాళ్లు వేయనివ్వడం లేదు. కనుక, మన ప్రభుత్వానికి వీళ్ల వల్ల ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది కనుక తక్షణమే ప్రభుత్వం మానవతా దృక్పథంతో రోడ్లు, నీళ్లు, కరెంటు కోసం రిలాక్సేషన్ ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా ఫారెస్ట్ మినిస్టరు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. త్వరితగతిన వీటికి అనుమతులు ఇచ్చి మా ప్రాంతంలో పనులు అయ్యే విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ జోగు రామన్న (అటవీ శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రామచంద్రా రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, పంజాగుట్టలో ఉన్నటువంటి ఏనుగుల కుంటలో 43 ఎకరాల స్థలం ఉన్నది. అది స్మశాన వాటిక. దాంట్లో అన్ని హంగులతో అన్ని వర్గాల వారు దహన సంస్కారాలు వంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఒకే సర్వే నెంబరులో ఉన్నప్పటికీ ఈ 43 ఎకరాలలో జలగం వెంగళరావు పార్కు కూడా ఉన్నది. దాంట్లోనే స్మశాన వాటిక ఉన్నది. అందులోనే చాకలి వాళ్లు కూడా ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌వారు రజకుల కోసం 200 ఇళ్లను కట్టించడం జరిగింది. రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ గృహాల పేరిట ఇళ్లు కట్టడం జరిగింది. ఇంతవరకూ వాటిని అలాట్ చేయలేదు, ఎవరూ ఆక్యుపై చేయలేదు. కానీ, కొందరు సుప్రీంకోర్టు నుండి 2 ఎకరాల స్థలం మాది అని ఆర్డర్ తీసుకువచ్చి, ఏ మాత్రం రోడ్డు కూడా వదలకుండా పెద్ద కాంప్లెక్స్ కడుతున్నారు. రాబోయే రోజులలో ట్రాఫిక్ ఎంతో ఉంటుంది. ఫ్లై ఓవర్ కూడా ఉన్నది. దాని పక్కన రోడ్డు ఉన్నది. దానిని ఆనుకుని ఆ కాంప్లెక్స్‌ని కడుతున్నారు. కాబట్టి, రికార్డులను వెరిఫై చేసి దానిని సర్వే చేసి 43 ఎకరాల 8 కుంటల స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లు ఇచ్చిన పర్మిషన్‌ను వయొలేట్ చేస్తున్నారు. కాబట్టి, మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లకు చెప్పి వెరిఫై చేయించి, ఏమైనా డీవియేషన్స్ చేస్తుంటే, ఆ వర్క్ ఆపు చేయించి తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మెహమూద్ అలీ (ఉప ముఖ్యమంత్రి (రెవిన్యూ శాఖ మంత్రి)): గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము.

శ్రీ హనుమంతు షిండే (జుక్కల్) : అధ్యక్షా, మొన్న గౌరవ మంత్రిగారు శ్రీ కె.టి. రామారావు గారు పేర్కొన్నట్లు వారసత్వంగా సంక్రమించినటువంటి సమస్యలకు నిండు నిదర్శనంగా జుక్కల్ నియోజకవర్గం ఉన్నది. ఇక్కడ అనేక సమస్యలతో పాటు ప్రభుత్వ దవాఖానాలు కూడా గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైనాయి. జుక్కల్ నియోజకవర్గంలో ఉన్న 5 మండలాలలో ఉన్న ప్రైమరీ హెల్త్‌సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డాక్టర్ల కొరత ఉన్నది. జుక్కల్ నియోజకవర్గం మహారాష్ట్ర, కర్నాటక సరిహద్దులో ఉన్నది. అక్కడ ఉన్న ప్రజలు అనారోగ్యం బారిన పడితే అటు మహారాష్ట్రలో ఉన్నటువంటి నాందేడ్‌కు వెళ్లాలి. లేదా కర్నాటకలో ఉన్న బీదర్‌కు వెళ్లాలి లేదా నిజామాబాద్‌కు వెళ్లాలి. మూడు కూడా సమాన దూరంలో వంద కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, బిచ్‌కుందలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేసి, బిచ్కుందలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం చేసి, నిజాంసాగర్ జుక్కల్‌లో 30 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేసి అక్కడ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. టి. రాజయ్య: గౌరవ సభ్యులు శ్రీ హనుమంతు షిండే గారు చెప్పినది నోట్ చేసుకున్నాము. ఈ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో అంటువ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నది. నిజామాబాద్, అదిలాబాద్‌లలో వైరల్ ఫీవర్స్ ఎక్కువ వస్తున్నాయని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.సి.ఆర్ గారు హెలికాప్టర్ ఇచ్చి పంపించారు. పేషెంట్ల దగ్గరకే ప్లేట్‌లెట్స్ మిషన్‌ను పంపించారు. ప్రజలలో అభద్రతాభావం లేకుండా చేయాలని 7.50కోట్లు మంజూరు చేసి

25 ప్లేట్‌లెట్స్ మిషన్లను కూడా సప్లై చేశారు. ఖమ్మంకు కూడా మిషన్‌ను ఇవ్వడం జరుగుతుంది. తప్పకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**12.00 ម.** శ్రీ సిహెచ్ రమేష్(వేములవాడ): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. వేములవాడ నియోజకవర్గానికి సంబంధించినటువంటి ప్రధాన సమస్య మిడ్‌మానేరు ప్రాజెక్టు ముంపు గ్రామాలు. ఈ ప్రాజెక్టు గత 18సంవత్సరాలుగా నడుస్తోంది. దురదృష్టకరమైన విషయం ఏమనగా ఇక్కడ అభివృద్ధి పనులు జరగడానికి వీలు లేదు. అదేవిధంగా పునారావాస కార్యక్రమాలు కూడా నత్త నడక నడుస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఐదు గ్రామాలలో రుద్రవరం, సంటపల్లి, అణుపురం, పోరుముంజ, ఆరేపల్లి మొదలైన గ్రామాలలోని ప్రజలు దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ప్రజలకు పూర్తిగా ల్యాండ్, ఇంటి కంపన్సేషన్ వచ్చే విధంగా చూడాలి, ముఖ్యంగా గతంలో ప్యాకేజీలు ఇచ్చినపుడు బావులకు కంపెన్సేషన్ ఇవ్వలేదు. ఎంతో మంది రైతులు చాలా ఖర్చు చేసి బావులు, బోరుబావులు వేసుకోవడం జరిగింది. కానీ వాటికి కంపన్సేషన్ ఇవ్వలేదు.

గత 18సంవత్సరాలుగా ఉన్నటువంటి ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు, ఎన్నో ఆస్తులను కోల్పోవడం జరిగింది. అభివృద్ధి పనుల కోసం ఎమ్ఎల్ఏల నిధులను పెట్టడానికి వీలు లేదు. గత 18 సంవత్సరాలనుండి అక్కడ కనీసం ఒక్క బోరు బావి కూడా వేయలేదు,వారికి కంపెన్సేషన్ ఇచ్చేటప్పుడు బావులకు సంబంధించిన కంపన్సెషన్‌ను కూడా ఇవ్వాలి. ఎల్లంపల్లిలో కొంతమందికి బావులకు కంపన్సేషన్ వచ్చింది, మరికొంత మందికి రాలేదు, కొత్తగ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ వేలాదిమందికి సంపూర్ణంగా పునరావాసం ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని, బావులకు పెట్టిన పెట్టుబడులను వారికి ప్యాకేజీ రూపంలో ఇవ్వాలని, ఇతరత్ర ఇంకా ఉన్నటువంటి సమస్యలను తీర్చాలని ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు: గౌరవ శాసనసభ్యులు రమేష్‌గారు చెప్పిన మిడ్‌మానేరు విషయాన్ని నోట్‌చేసుకున్నాను, శాసనసభ జరుగుతున్న ఈ మధ్య కాలంలోనే అక్కడి ప్రాంత ఎమ్ఎల్ఏలతో పంచాయతి రాజ్ మినిస్టర్ గారితో కలిపి సంయుక్తసమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఆ బావుల విషయాన్ని కూడా చర్చించాము, అతి త్వరలోనే ప్రభుత్వం ఈ విషయాన్ని పరిష్కరిస్తుందని సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, డిఎస్సీ2008 ఎస్‌జీటిలో సెలెక్ట్ అయినటువంటి 1200 మంది అభ్యర్థులకు ఇప్పటివరకు ఉపాధ్యాయలుగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదు. ఆ సెలెక్ట్ అయిన అభ్యర్థులు అన్ని ప్రభుత్వాలను వేడుకొన్నారు, వారికి అన్ని విద్యార్హతలు ఉన్నప్పటికి, వారు వయస్సు మీరిపోతుందనే ఆందోళనలో ఉన్నారు. వారు అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసారు, ఆనాడు టిఆర్ఎస్ పార్టీ కూడా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిఎస్సీ2008లో ఎస్‌జీటిగా సెలెక్ట్ అయినటువంటి 1200 మంది అభ్యర్థులను తీసుకుంటామని చెప్పడం జరిగింది.

నా నియోజకవర్గంలో ప్రశాంతి అనే అభ్యర్థిని పి.జి. కూడ పూర్తి చేయడం జరిగింది, 2008 డిఎస్సి ఎస్‌జిటి సెలక్ట్ అవ్వడం జరిగింది, కానీ ఉద్యోగం రాలేదన్న బెంగతో ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. ప్రభుత్వం తప్పిదంవల్లనే వారందరికి కూడా ఉద్యోగాలు రాలేదు. కావున డిఎస్సీ2008 ఎస్‌జీటిలుగా సెలెక్ట్ అయినటువంటి 1200 మంది అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ ఇచ్చి ఉపాధ్యాయలుగా నియమించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి): గౌరవ శాసనసభ్యులు సున్నం రాజయ్య గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ప్రస్తావించారు. మిగతా విషయాలను సంబంధిత మంత్రి గారికి చెబుతాను.

శ్రీ ఎస్.సత్యనారాయణ (రామగుండం): ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. మా నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు చివరి దశకు వచ్చింది. ఈ డ్యాము కట్టడం వలన దీనికంటే 10కిలోమీటర్లకింద ఉన్న గోదావరిఖనికి నీళ్లు రావడం లేదు. గోదావరి ఎండి పోతుంది. అందుకనే చాలామంది మంచినీరు కావాలని కోరుతున్నారు. 2010లో ఒక టిఎమ్‌సి నీటిని ఇస్తామని చెప్పడం జరిగింది, కానీ ఇవ్వలేదు పైప్‌లైన్ నిర్మాణానికి కూడా నిధులు కేటాయించలేదు.

అదేవిధంగా ఎన్‌టిపిసి పైప్‌లలోని స్పేర్ కెపాసిటి ద్వారా నీళ్లు రావడానికి రూ.15కోట్లు కేటాయిస్తే మాకు నీరు వచ్చే అవకాశం ఉన్నప్పటికి ఆ పనిని కూడా చేయలేకపోయింది. అదేవిధంగా 6గ్రామాల మీదుగా 7000 ఎకరాలకు మునిగినప్పటికి, ఇంకా 25వేల ఎకరాలకు సాగు నీరు కావాలి దానికి గాను, రెండు ప్రపోజల్స్ చేయడం జరిగింది. 20వేల ఎకరాలకు రూ.63కోట్ల రూపాయలతో ఒకపథకం,

కేవలం 10లక్షల రూపాయలతో ఒక వాల్‌ను ఏర్పాటు చేస్తే 3000 ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. ఈమూడు పనులపై కూడా మంత్రిగారు దృష్టిసారించారు. కొన్ని రోజులలో ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రిగారు ప్రారంభించనున్నారు, ఆలోగా ఈ మూడు ప్రాజెక్టులకు నిధులను మంజూరు చేయాలని గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ శాసన సభ్యులు సోమారపు సత్యనారాయణగారు చాలా ముఖ్యమైన విషయాన్ని సభ దృష్టికి తీసుకవచ్చారు. గతంలో కూడ ఈ సమస్యను నా దృష్టికి తీసుకురావడం జరిగింది.చాలా కాలంగా ఈ విషయం పెండింగ్‌లో ఉంది, ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను, ప్రభుత్వం తప్పకుండా ఆ విషయాన్ని పరిష్కరిస్తుంది.

శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి (మునుగోడు): అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. నా మునుగోడు నియోజకవర్గం హైదరాబాద్‌కు 50కిలోమీటర్ల దూరంలో ఉంది, కానీ 50సంవత్సరాల సీమాంధ్రనాయకుల పాలనలో రెండే కుటుంబాలు పరిపాలించాయి. మా నియోజకవర్గంలో ఒకటూ, రెండా అనేకవందల సమస్యలున్నాయి. ఆ సమస్యలలో ముఖ్యమైనది ఫ్లోరోసిస్ సమస్య, అదేవిధంగా సాగునీటి సమస్య. సాగునీటి విషయంలో "డిండి ప్రాజెక్టు" లిఫ్ట్ ద్వారా మా ప్రాంతానికి నీటిని అందిస్తామని, దాని కోసం అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా తానే ఆ ప్రాజెక్టు పనులను పర్యావేక్షించి నీటిని అందజేస్తామని చెప్పారు.

మా ప్రాంతం నుండి ఒకవైపుగా కృష్ణనది, మరోవైపు గోదావరి నది, మధ్యలోనుండి మూసి నది వెళ్తాయి. ఈ మూసి నది ద్వార హైదరాబాద్‌వారి మురికి నీళ్లు మొత్తం దీని ద్వారా ప్రయాణిస్తాయి. గతంలో పిల్లాయి పల్లి నుండి ఒక కాలువను నిర్మించారు, దాని పనుల పూర్తిస్థాయిలో కాలేదు, డిస్ట్రిబ్యూషన్ పనులు కూడా పూర్తిగా కాలేదు, అయినప్పటికి ఎన్నికల సమయంలో దాని ద్వారా నీళ్లు వదలడం జరిగింది, ఆ ఎన్నికలు అయిపోయిన తరువాత ఎప్పుడు కూడా దాని ద్వారా నీళ్లు వదలలేదు. మా సమస్యలను తీర్చాలని గౌరవ ఇరిగేషన్ మంత్రి గారిని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు: గౌరవ శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: గౌరవ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. మా నల్లగొండ జిల్లాలోని ఏ.ఎమ్మార్, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా రానున్న రబీ పంటకు రైతులకు నీళ్లు ఎప్పటినుండి విడుదల చేస్తారో అనే విషయంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కావున మంత్రిగారు రబీకి నీళ్లను ఎప్పటినుండి విడుదల చేస్తారో స్పష్టంగా తెలియజేయలని కోరుతున్నాను. గత కొంత కాలంగా నల్లగొండ జిల్లాకు కృష్ణా నీటి విషయంలో అన్యాయం జరుగుతుంది, మనకు ఇచ్చినటువంటి నీటిలో ఎప్పుడుకూడా 50-60 టిఎమ్‌సిల కన్నా ఎక్కువ నీటిని ఉపయోగించుకోలేదు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్రం వచ్చింది కావున నల్లగొండరైతులకు రబీ పంటకు నీళ్లిచ్చి ఆ రైతులను ఆదుకోవాలని, ఈ విషయంలో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు: గౌరవశాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు చాలా జెన్యూన్ విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది, తప్పకుండా తగు చర్య తీసుకుంటాము.

శ్రీ జి. విఠల్ రెడ్డి (ముథోల్): అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. నా నియోజకవర్గంలో ఎక్కువ శాతం మంది రైతులు, వీరికి వ్యవసాయం తప్ప మరే ఇతర ఉద్యోగావకాశాలు కూడా లేవు. వారందరు కూడా సాగునీరుకోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులున్నాయి. గడ్డెన్నవాగు ప్రాజెక్టు, చిన్న సుద్దవాగు ప్రాజెక్టు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు 2001వ సంవత్సరంలో ప్రారంభం జరిగింది, దీని ఆయకట్టు 14,000 ఎకరాలు కానీ, 2014వరకు కూడా ఆ ప్రాజెక్టు ద్వార 2000 ఎకరాలకు కూడా నీళ్లు రాలేదు, కెనాల్ సరిగాలేదు, నీళ్లు సరిగా రావడం లేదు. అదే విధంగా చిన్నసుద్దవాగు ప్రాజెక్టు కూడా 2005లో ప్రారంభమై, అర్థాంతరంగా ఆగిపోవడం జరిగింది. ఈ ప్రాజెక్టులపైన గౌరవ ఇరిగేషన్ మంత్రిగారు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు ముంపు గ్రామాలు 24 ఉన్నాయి. వీటికి లిఫ్ట్‌ల ద్వారా నీరందిస్తామని చెప్పారు కానీ, నిధుల, ట్రాన్స్‌ఫార్మర్‌ల, విద్యుత్ కొరత వలన నీళ్లు అందడం లేవు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాను వారికూడా చర్యలు ప్రారంభించామని చెప్పడం జరిగింది. వీటికోసం నిధులు రూ.21కోట్లు రూపాయలను, ముంపు గ్రామాలకోసం కూడా నిధులు కేటాయించాలని ఇరిగేషన్ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ ముథోలు శాసనసభ్యులు విఠల్‌రెడ్డి గారు చెప్పిన గడ్డన్నవాగు, చిన్నసుద్దవాగు ప్రాజెక్టు, లిఫ్ట్ ఇరిగేషన్ ఈమూడు సమస్యలను సభ ద్వార ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు,వారు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకున్నాను.

శ్రీ ఆర్.కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, నా ప్రశ్న సర్పంచ్‌లకు సంబంధించిన విషయం. మన రాష్ట్రంలో 9774 మంది సర్పంచ్‌లున్నారు, కానీ వారికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రూ.600 నుంచి రూ.1000 మాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నారు. గౌరవశాసన సభ్యుల ప్రతిష్టను పెంచడానికి అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం శాసనసభ సభ్యులకు జీతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది, అది చాలా మంచి విషయం. అదేవిధంగా సర్పంచ్‌ల విషయంలో కూడా వాళ్లకు ఇచ్చే గౌరవ వేతనాలను రూ.20,000వేలకు పెంచాలని అసెంబ్లీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. గతంలో కేవలం సంపన్న వర్గాలకు చెందినవారు మాత్రమే సర్పంచ్‌లగా నియమితులయ్యేవారు. కానీ రిజర్వేషన్‌ను అమలు పరిచిన తరువాత ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇతర కులాలోని పేదలు, కూలీనాలీ చేసుకునే వాళ్లు కూడా సర్పంచ్‌లయ్యారు. బస్‌ఛార్జీలకు డబ్బులు లేని సర్పంచ్‌లు కూడా చాలా మంది ఉన్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయం, దీనికి ప్రాధాన్యతను ఇవ్వాలని కోరుకుంటున్నాను.

సర్పంచ్‌ల గౌరవ వేతనాన్ని పెంచవలసిన అవసరాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ సర్పంచ్‌లకు ఓటు హక్కును కల్పించలేదు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్.ఎల్సీలకు, ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసి సభ్యులతోపాటుగా సర్పంచ్‌లకు ఓటును తప్పకుండా కల్పించాలి.స్థానికసంస్థల ఎన్నికలంటేనే సర్పంచ్‌లకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వం ఎమ్ఎల్సి, స్థానికసంస్థల ఎన్నికల లోపు సర్పంచ్‌లకు ఓటు హక్కు కల్పించాల్సిన విషయంపై నిర్ణయం తీసుకోవాలని శాసనసభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ కె.తారకరామారావు: గౌరవ శాసనసభ్యులు ఆర్.క్రిష్ణయ్య గారు చాలా ముఖ్యమైన విషయాన్ని చెప్పారు. వారు చెప్పిన సర్పంచ్‌ల గౌరవ వేతనం, సర్పంచ్‌లకు స్థానిక ఎన్నికలలో ఓటు హక్కు విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాం .

**12.15**
**మ.**

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ عنبر پیٹ منڈل میں ماضی میں ایک زمین قبرستان کے لئے الاٹ کی گئی تھی، وہ تمام سروے نمبر میں گل ملا کر جملہ دو ایکڑ زمین ہے جس میں سے آدھی زمین پارکنگ کو دی گئی تھی، اس میں سے دو ہزار گز زمین قبرستان کے لئے الاٹ کی گئی تھی، آج مسلسل نمائندگی کی جارہی ہے، الاٹ ہونے کے باوجود تحصیلداری جانب سے اور ریونیو ڈپارٹمنٹ کی جانب سے وہاں پر تدفین نہیں کرنے دیا جا رہا ہے۔ وہ کہہ رہے ہیں کہ اس کے اوپر اسٹے ہے جبکہ پورے سروے نمبر کے اوپر اسٹے ہے وہی سروے نمبر پر باز و کی زمین پر پلاٹنگ ہو رہی ہے اور گھر بن رہے ہیں، لیکن یہاں پر تدفین کرنے کے لئے لوگوں کو اجازت نہیں دی جارہی ہے۔ میں حکومت سے گزارش کروں گا کہ اس کے اوپر غور کریں، اور ساتھ ہی ساتھ کرمل گوڑہ، فقیر ملا کے پاس دوسوا ایکڑ اوقافی جائیداد ہے، جس پر کورٹ نے clear cut direction دیا ہے کہ اس کے ریونیو ریکارڈ کو بدلیں۔ پرسوں ہمارے اکبر الدین اویسی صاحب نے بھی اس پر روشنی ڈالی۔ میں آپ کے ذریعہ ہمارے ریونیو منسٹر صاحب سے جو ڈپٹی چیف منسٹر صاحب بھی ہیں، یہ گزارش کروں گا کہ ہمارے ساتھ چلیں، اکبر الدین اویسی صاحب لے جا کر بتائیں گے، تا کہ اس قبرستان میں مسلمانوں کی تدفین کے مسئلہ کی یکسوئی ہو سکے۔ بہت ساری جگہیں ہیں، قبرستان کی قلت ہے، تو میں گزارش کروں گا کہ وہ ساتھ چلیں، ہم زمینیں بتائیں گے تا کہ وہ لوگ وہاں پر تدفین کے لئے اجازت دیں اور وہاں پر جو بھی رکاوٹیں ہیں، ان کو دور کریں۔ شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): اسپیکر صاحب! ہمارے بلعلہ صاحب نے جو بتایا ہے، عنبر پیٹ میں قبرستان کی بات ہے، اس پر انکوائیری کی جائے گی، اور فقیر ملا صاحب کی دوسوا ایکڑ زمین کی جو بات کر رہے ہیں، وہاں inspection کرنے کی بات کر رہے ہیں ضرور ہمارے پاس جو بھی ریکارڈ ہے، ضرور انکوائیری کرتے ہوئے کاروائی کی جائے گی۔

శ్రీ బి. మదన్‌లాల్ (వైరా): అధ్యక్షా, సింగరేణి మండలంలోని మాదారంలో డోలమైట్ ఫ్యాక్టరీ ఉంది. ఆ కంపెనీ 30 సంవత్సరాల క్రితం ఎస్టాబ్లిష్‌అయింది. ఆ కంపెనీ వారు ప్రజలకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదు. 1990లో హైకోర్టు ఉతర్వులు ఇచ్చినా కూడా ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదు. ఆ కంపెనీ రూ.1000కోట్ల వ్యాపారం చేసింది. మా దగ్గర వ్యాపారం చేసి, మా దగ్గర నుండి వచ్చిన మినరల్ సెస్‌ను వైజాగ్‌లోని గాజువాకలో ఖర్చు పెడుతున్నారు. ఆ కంపెనీ వారు మా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రెండు శాతం షేర్ నిధులు ఇవ్వడం లేదు. ఆ నిధులను మంజూరు చేయాలి. ఆ కంపెనీ చేసే బ్లాస్టింగ్ వల్ల అక్కడున్న ఇళ్లు బీటలు వారుతున్నాయి. కోల్‌మైన్స్ వల్ల నీటి కోసం బోర్లు వేసే పరిస్థితి లేదు. భారతదేశంలోనే పేరు గాంచిన సింగరేణి కోల్‌మైన్స్ నా నియోజకవర్గంలోనే ఉన్నాయి. అక్కడున్న 20 గ్రామాలకు గత 30 సంవత్సరాలుగా రావలసిన నిధులు, సిఎస్ఆర్ నిధులు ఇప్పటి వరకు రాలేదు. అందువల్ల ఆ ప్రాంతం నిర్లక్ష్యానికి గురి అయింది. డోలమైట్ కంపెనీ వల్ల దుమ్ము, ధూళి బయటకు రావడం వల్ల పంటలు సరిగా పండక రైతులు నష్టపోతున్నారు. ఆ కంపెనీ ద్వారా వచ్చే నిధులు మన తెలంగాణా రాష్ట్రంలో కట్టే విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారు వ్రాత పూర్వకంగా పిటిషన్ పంపిస్తే వెంటనే తగు విచారణ జరిపిస్తాము.

శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల): అధ్యక్షా, మా పరకాల నియోజక వర్గంలోని పరకాల పట్టణంలో 22000 పైచిలుకు ఓట్లున్నాయి.

అక్కడ 40 శాతం పైన ఎస్‌సిలు ఉన్నారు. పరకాల పట్టణం నగర పంచాయితీ అయినప్పటికీ టౌన్‌లో రూరల్ అగ్రికల్చర్ ఎలక్ట్రిసిటీ లైన్ ఇచ్చారు. పట్టణ ప్రజలకు రాత్రిపూట కరెంటు ఉండడం లేదు. అది మొత్తం దళితవాడ. మీరు చదువుకున్నప్పుడు అదే పట్టణంలో తిరిగారు. ఇప్పటికీ అదే పరిస్థితి ఉంది. ఇప్పటికీ రెండు, మూడు సార్లు చెప్పడం జరిగింది. పట్టణంలోని కరెంట్ లైన్‌కు కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. పట్టణంలో దళిత వాడలో డ్రెయినేజి సిస్టమ్, వాటర్ సిస్టమ్, రోడ్ సిస్టమ్ మొదలైనవి ఏవీ లేవు. దీనికి సంబంధించి మున్సిపల్ మంత్రిగారు తక్షణమే చర్యలు తీసుకోవాలి. వరంగల్ పట్టణంలో పరకాల నియోజక వర్గంలో 12 గ్రామాలు కార్పోరేషన్‌లో కలిశాయి. ఇప్పటికి 20 నెలలు అయింది, అధికారులు లేరు. కార్పోరేషన్‌లో కలిసినప్పుడు 12 గ్రామాల నిధులు కార్పోరేషన్ వారు తీసుకున్నారు. వారు దాదాపు రూ.445 కోట్లు నిధులు తీసుకొని రూపాయి కూడా ఆ గ్రామాల కోసం ఖర్చు పెట్టడం లేదు. మున్సిపల్ కమీషనర్‌ను అడిగితే, ఒక్క రూపాయి కూడా లేదు, పాత బకాయిలు కట్టడానికి కూడా డబ్బులు లేవని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఆ పెన్షన్స్ కూడా ఇవ్వడం లేదు. ఆ గ్రామాలలో ఒక్క రూపాయి పని కూడా చేయడం లేదు. ఆ పట్టణంలో కలిసిన గ్రామాలను ఇమ్మీడియట్‌గా డెవలప్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: గౌరవ సభ్యులు ధర్మారావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

سری ٹی۔راجا سنگھ (Sri T.Raja Singh): اسپیکر صاحب! آج ہماری اس ریاست تلنگانہ میں۔۔۔ آج میں جس مسئلہ پر بات کرنے جا رہا ہوں اس مسئلہ پر حکومت کو سوچنے کی ضرورت ہے۔ سائی بابا مندر پر بلاسٹ ہوتا ہے، لمبنی پارک میں بلاسٹ ہوتا ہے، گوکل چاٹ بھنڈار میں بلاسٹ ہوتا ہے، دلسکھ نگر میں جو سب سے بڑا بلاسٹ ہوا ہے، اس میں کئی بے قصور لوگ مارے گئے، اور یہ جتنے بھی بلاسٹ ہوئے صاحب، یہ بلاسٹ کرنے والے کہاں پر پکڑے گئے؟ Old City میں! یاسین بھٹکل ہو، قاری ہو یا عبدالرحمن ہو، پچھلے دس دن پہلے ایک آئی ایس آئی ایجنٹ Old City میں پکڑا جاتا ہے، جس گھر میں وہ پکڑا جاتا ہے، اس گھر کے نیچے ایک لوکل پارٹی کا آفس ہے صاحب۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ Old City ایک نئی پاکستان بننے جا رہا ہے۔۔۔ سنئے صاحب! میں آپ کے ذریعہ حکومت سے۔۔۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): اسپیکر صاحب! آپ یہ ریکارڈ میں سے نکالئے، اور یہ بات کرنے کا طریقہ نہیں ہے، یہ اسمبلی ہے، جو بات کرنا چاہتے ہیں discipline کے اندر بات کرنا، یہ تقریر کرنے کا نہیں ہے جیسے روڈوں اور چوراستوں پر کرتے ہیں۔ صاحب! یہ فوراً ریکارڈ میں سے نکالا جائے۔

MR. SPEAKER: Now, Tea Break for 10 minutes.

(Then the House adjourned for 10 minutes )

12.45 మ. (విరామానంతరం సభ మధ్యాహ్నం 12.52 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

MADAM DEPUTY SPEAKER: Now, discussion on demands for grants.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఈరోజు వెల్ఫేర్ డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సంక్షేమ శాఖలన్నీ నేనే స్వయంగా చూస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడు మా పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి గారి దగ్గరే ఆ శాఖలన్నీ ఉంటే అన్ని తరగతుల వారికీ న్యాయం జరుగుతుందని మా పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు భావించారు. మేము కూడా చాలా సంతోషించాం. ఆర్థికమంత్రి గారు లక్ష కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను ఈ సభలో ప్రవేశపెట్టారు, చాలా సంతోషం. కాని కేటాయింపులు చూస్తే చాలా తక్కువగా ఉన్నాయి. గృహ నిర్మాణానికి సంబంధించిన బడ్జెట్ చాలా తక్కువగా ఉంది. 1983 నుండి ఇప్పటి వరకూ ఇంత తక్కువ బడ్జెట్‌ని చూడలేదు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కేవలం పన్నెండు లక్షల ఇళ్లను నిర్మించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈరోజు బిసి, ఎస్‌సి, ఎస్‌టి పేదవాళ్లు ఇళ్లను నిర్మించుకోడానికి ఎంతో ఆసక్తిని చూపుతున్నారు. గత ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లంటే "ఇంటి ఇంటి ఈగల మోతగా" తయారయ్యింది. ఈ ప్రభుత్వం మూడున్నర లక్షల రూపాయలతో రెండు బెడ్‌రూమ్స్, హాల్, కిచెన్, బాత్‌రూమ్స్‌తో ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. చాలా సంతోషం. అప్పటి ప్రభుత్వం అరకొర నిధులతో ఇళ్లను నిర్మించారు. కొన్ని గ్రౌండ్ లెవల్‌లో, కొన్ని రూఫ్ లెవల్‌లో ఉన్నాయి. అందుకు కారణమైన ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలి. వారు చేసిన తప్పుల వల్ల ఆ విధంగా జరిగాయి. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి బిల్లులను పే చెయ్యలేదు. మా నియోజకవర్గంలోని వాజేడు, వెంకటాపురం గ్రామాలలోని గిరిజనుల పరిస్థితి దయనీయంగా ఉంది. గృహ నిర్మాణానికి కేవలం రూ. 1380 కోట్లు కేటాయించారు. సోషల్ వెల్ఫేర్ అధ్యక్షా. సోషల్ వెల్ఫేర్‌కి సంబంధించి రూ. 7534 కోట్లు కేటాయించారు. సోషల్‌వెల్ఫేర్‌కి సంబంధించి బడ్జెట్‌ను పెంచవలసిన అవసరం ఉంది. దళితులకు మూడెకరాల భూమిని ఇస్తామన్నారు. తెలంగాణాలోని పది జిల్లాలలో మొత్తం మూడు లక్షల

కుటుంబాలున్నాయి. ఎప్పుడు ఇస్తారా అని దళితులు ఆశగా చూస్తున్నారు. దళితులు సామాజింగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే వారికి మూడెకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉంది. దళితులకు సంబంధించి పున్నయ కమీషన్ వేశారు. వాళ్ల అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దళితులు వివక్షకు గురికాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. మా భద్రాచలం నియోజకవర్గంలోని భగవాన్‌దాస్ కాలనీలో దాదాపు 20 సెంట్ల భూమిలో కమ్యూనిటీ హాల్ ఉంది. సదరు భవనం ఈ అయిదు సంవత్సరాల నుండి మరుగున పడి ఉంది. ఆ భవనం సక్రమంగా ఉంటే మంచి కార్యక్రమాలు జరగడానికి వీలుంటుంది.

1.00 ప. అట్లాంటి వెల్ఫేర్ కమ్యూనిటీ భవనాలు ఉండాలి. ఎస్.సి కార్పోరేషన్ జిల్లాకొకటి ఉన్నది. మా భద్రాచలానికి సంబంధించి వాజేడు వెంకటాపురం నుంచి ఒక దళితుడు ఖమ్మం కార్పోరేషన్‌కి వెళ్లాలంటే 250కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తున్నది కాబట్టి ప్రతి నియోజకవర్గంలో ఒక సోషల్ వెల్ఫేర్ సబ్ ఆఫీసును ఏర్పాటు చేయాలి.

అదే విధంగా గిరిజనులు 9.3 శాతం జనాభా ఉన్నారు. కానీ గిరిజనులకు కేటాయించిన నిధులు మాత్రం చాలా తక్కువ. ప్రభుత్వం ఎన్ని రకాలైన పథకాలు గిరిజనుల గురించి ప్రవేశపెట్టినప్పటికీ వారు వెనుకబడే ఉన్నారు. వారికి త్రాగునీరు, రోడ్లు, పక్కా గృహాలు వంటి వసతులేమీ లేవు. ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 45 శాతం జనాభా బి.సిలు ఉన్నారు. బి.సిలకు బి.సి కార్పోరేషన్‌లు, ఫెడరేషన్‌లు లేవు. కుల వృత్తులు, చేతి వృత్తులు చేసుకునే వారికి కూడా కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి కాబట్టి వీటిని కూడా రూ.1500 కోట్లకు పెంచాల్సిన అవసరమున్నది.

మైనారిటీలు బాగా వెనుకబడి ఉన్నారు. కానీ మైనారిటీలకు కూడా బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి కాబట్టి కేటాయింపులు పెంచాల్సిన అవసరమున్నది. మైనారిటీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే వారి ఉపాధి, వృత్తి వంటివాటిని ఈ ప్రభుత్వమైనా చూడాల్సిన బాధ్యత ఉన్నది. మైనారిటీల ఉపాధికి సంబంధించి ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి.

మహిళలకు సంబంధించి సమాజంలో సగం భాగం పైగా మహిళలు ఉన్నారు. మహిళల భద్రత కోసం రూ.10 కోట్లు కేటాయించారు కానీ ఇవి ఏ మాత్రం సరిపోవు. మహిళల కోసం కనీసం రూ.150 కోట్లు కేటాయించాలి. మహిళల వెల్ఫేర్‌కి సంబంధించి కనీసం రూ.600 కోట్లు కేటాయించాలి.

స్త్రీ, శిశు సంక్షేమానికి సంబంధించి ఐ.టి.డి.ఏలు అన్ని రంగాలకన్నా ముందుగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తాయి. చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు బలమైన పోషకాహారాన్ని అంగన్‌వాడీలు అందిస్తారు. వీరికి చెల్లించే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి కాబట్టి కనీసం ఈ కొత్త రాష్ట్రంలోనైనా వారి వేతనాలను రూ.12,000 చెల్లించాలని కోరుతున్నాను. ఇందులో పనిచేసే ఆయాలు కూడా మహిళలే. నా నియోజకవర్గమైన భద్రాచలంలో 650 మంది ఆయాలు ఉన్నారు. ఆయాలు డాక్టరుకంటే కూడా ఎక్కువగా సేవలు చేస్తారు. ఈ ఆయాలకు రూ. 450 ఇస్తున్నారు. ఐ.కె.పిలో పదిహేడు సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.5000 ఇస్తామన్నారు కాబట్టి ముందుగా కనీసం వారికి రూ. 2000 అయినా చెల్లించండి. కేబినెట్ మరలా సమావేశమైనప్పుడు రూ.5000 చెల్లించే నిర్ణయం తీసుకోండి.

వికలాంగులకు సంబంధించి 550 మంది వికలాంగులు డి.ఎస్.సిలో అర్హులైన వారున్నారు. అన్ని రకాల అంగ వైకల్యం ఉన్నవారు వికలాంగులు. వీరి గురించి ప్రభుత్వానికి ఆలోచన లేదు. వికలాంగులకు కావలసిన రిజర్వేషన్‌లు, వారి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించాలి.

వెల్ఫేర్ హాస్టళ్లు చాలా అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలోని ఆశ్రమ పాఠశాలలకు సరైన భవనాలు లేవు. ఇక్కడ చదువుకునే ఆడపిల్లలకు పుస్తకాలు, బట్టలు సరఫరా చేయడ లేదు. ఈ హాస్టళ్లలో పిల్లలు అన్నం తినడానికి కూడా ప్లేట్లు లేవు. విద్యార్థులు కొత్తగా హాస్టల్‌లో చేరినప్పుడు మాత్రమే అన్నం తినే ప్లేటు ఇస్తున్నందున ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి కనీసం ఈ కొత్త ప్రభుత్వమైనా వారికి ప్రతి సంవత్సరం ప్లేట్లు సరఫరా చేస్తే బాగుంటుంది. సంబంధిత హాస్టళ్లలో ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరమున్నది. ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టళ్లు చాలా దయనీయమైన పరిస్థితులలో ఉన్నాయి కాబట్టి వీటికి ప్రత్యేక నిధులు బడ్జెట్‌లో కేటాయించాలి.

ట్రైబల్ వెల్ఫేర్ చాలా ముఖ్యమైనది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి దళితులు, గిరిజనులే కీలకం. ట్రైబల్ వెల్ఫేర్‌కి సంబంధించిన హాస్టల్ భవనాలు బిల్లులు చెల్లించనందున సగంలో ఆగిపోయాయి. ట్రైబల్ వెల్ఫేర్‌కి సంబంధించి పర్యవేక్షణ అధికారిని నియమించాలని నేను ముఖ్యమంత్రి గారిని కూడా కోరడం జరిగింది. అంతే కాకుండా

ఏజెన్సీ ప్రాంతాలలో జి.సి.సిలు చాలా కీలకం. ఎక్కడ చూసినా జి.సి.సిలు నిర్వీర్యమయ్యాయి. కాబట్టి వారికి నిత్యావసర వస్తువులు నాణ్యమైనవి ఇవ్వాలి. జి.సి.సిలకు హర్యానా బియ్యం ఇస్తున్నారు. నేను రెండు, మూడు హాస్టళ్లను విజిట్ చేశాను. వారికి నాణ్యమైన బియ్యం ఇవ్వాలి. జి.సి.సిలలో పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి. జి.సి.సిలను పునరుద్ధరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పాఠశాలలు మెరుగు పడాలన్నా, విద్య మెరుగు పడాలన్నా మోనెటరింగ్ సెల్ పెట్టాలి. ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టళ్లలో ఉండే ఆడపిల్లలకు రక్షణ ఉండటం లేదు. సోషల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్‌లలో కాంట్రాక్టు ఉద్యోగులున్నారు ఏడెనిమిది సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారిచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను మొదటి దఫాగా 25,000 మందిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు కాబట్టి మొదటి దఫాగా ట్రైబల్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న వారికి, సోషల్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న వారికి, బి.సి వెల్ఫేర్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు, మైనారిటీ వెల్ఫేర్‌లో పనిస్తున్న వారికి మొదటి ప్రియారిటీ ఇవ్వండి. ఎందుకంటే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వారిని మేలుకొలపాల్సిన బాధ్యత మన మీద ఉన్నది.

అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులకు కోడు భూములున్నాయి. అటవీ హక్కుల చట్టం అపహాస్యమైంది. సంబంధిత శాఖ మంత్రి గారు మంచివారే కానీ అటవీ ప్రాంతాలలో పోలీసుల నిర్బంధకాండ కొనసాగుతున్నది. నా నియోజకవర్గంలోని, దుమ్ముగూడెం, భద్రాచలం, వెంకటాపురం వంటి ప్రాంతాలలో పంటలను కాపాడే ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. పోడు భూములను నలభై, యాభై సంవత్సరాల నుంచి గిరిజనులు సాగు చేసుకుంటున్నారు. అటవీ హక్కుల చట్టం 2005లో వచ్చింది. దానిని అమలుపరచాలని నేను కోరుతున్నాను.

ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కావాలి. సబ్‌ప్లాన్ నిధులు గతంలో ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి, ఇఒకొక దానికి ఉపయోగించారు. పార్కులు కట్టారు, ఇతరత్రా వినోదాలు చేశారు. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా చూడాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఉద్యోగ నియామకాలలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ సరిపోదు. సి.ఆర్.టిలను, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లను, బి.సి వెల్ఫేర్ ఆఫీసర్లను వెంటనే నియమించాలి.

నిన్న లక్ష్మణ్ గారు చెప్పినట్లుగా 1/70 చట్టం పకడ్బందీగా అమలు పరచాలి. 1/70 చట్టంలోని ఆరవ షెడ్యూలు అమలు జరిగితే బాగుంటుంది. 1/70 చట్టం ఉన్నప్పటికీ రైతులు యాభై, అరవై సంవత్సరాలుగా రెండు, మూడు ఎకరాలు వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అటువంటి రైతులకు 1/70 చట్టం పకడ్బందీగా ఉండాలి. వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిందేనని సి.పి.యం పార్టీ మొదటి నుంచి కట్టుబడి ఉన్నది. ఇప్పుడు కూడా మేం దానికే కట్టుబడి ఉండే ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వం కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

MADAM DEPUTY SPEAKER: Let us complete the Welfare group of demands before lunch. After lunch, Municipal Administration and Revenue group of demands will be taken up. Working lunch has been arranged.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

శ్రీ పాయం వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, వెల్ఫేర్ డిమాండుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు YSRCP తరఫున ధన్యవాదములు. చాలా మంది గౌరవసభ్యులు మాట్లాడారు. ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆర్భాట ప్రచారం తప్ప ఆచరణలో శూన్యం అన్నట్లుగా ప్రత్యేకంగా తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టిఆర్ఎస్ కీలకమైన సంక్షేమ రంగాలకు అరకొర నిధులు కేటాయించిన పరిస్థితి వుంది. ఆ వివరాలు చూస్తే, ఇవాళ బలహీన వర్గాల గృహనిర్మాణానికి సంబంధించి ఎన్నికల కంటె ముందు టిఆర్ఎస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బలహీన వర్గాలకు గౌరవ ప్రదమైన గృహనిర్మాణంతోపాటు మూడున్నర లక్షల డబుల్ బెడ్ రూం గురించి కూడా చెప్పారు. పూరిగుడిసెలు ఒక రూంలో అవస్థలు పడుతున్న నిరుపేదలకు గౌరవ ప్రదమైన ఇళ్లు కట్టిస్తామన్నారు. ఇళ్లు లేని పేదలకు 125 గజాలు స్థలం , ఒక హాలు, కిచెన్, టాయిలెట్ తో కట్టిస్తామని చెప్పారు. ప్రస్తుతం అమలు అవుతున్నదానికి భిన్నంగా ఎలాంటి రుణభారం లేకుండా పేదలకు మెరుగైన వసతి కల్పిస్తున్నామని చెప్పారు. వాస్తవంగా గృహనిర్మాణానికి సంబంధించి కేటాయింపులు చూస్తే,

గణనీయంగా మెనిఫెస్టోలో ప్రకటించిన ఈ పథకం లక్షకోట్ల బడ్జెట్‌లో కేవలం 85 కోట్లు మాత్రమే. ఆర్థిక మంత్రిగారు చెప్పారు. దీనికి సంబంధించి రాష్ట్రంలో పేద ప్రజలు అందరికి ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయం కింద కేటాయించిన ఒక వెయ్యి 41 కోట్లు లో 565 కోట్లు IAY కింద రావడం గమనార్హం . మొత్తం నిర్మాణానికి 500 కోట్లు మాత్రమేనని వాస్తవం తెలియచేస్తున్నాను. అందులోనే ప్రస్తుత ఇళ్ల నిర్మాణం ఆంతర్యం వుంది. ప్రాధాన్యత ఇచ్చినట్లుగా చెప్పడం జరిగింది. ఇవాళ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు పెండింగులో వున్నాయి. పెండింగ్ బిల్లులు వస్తాయా రావా అని అభద్రతా భావంతో వున్నారు. ఎంతో మంది ఇల్లు కట్టుకోవడానికి బేస్‌మెంటు, రూఫులెవెల్లో ఆగిపోయాయి. బిల్లులు రాక ఆందోళన చెందుతున్నారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో , బంగారు తెలంగాణలో మాకు కూడా మూడున్నర లక్షలు కొత్త గవర్నమెంటులో వస్తాయన్న ఆలోచనతో ప్రజలు వున్నారు. గౌరవ మంత్రిగారు పెండింగు బిల్లులకు సంబంధించి స్పష్టత ఇవ్వాలి. ఎన్నికల మెనిఫెస్టోలో అధికారంలోకి వచ్చాక కూడా పదే పదే నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మాణం 85 కోట్లతో ఎలా అమలు చేయబోతున్నారో, ఈ మొత్తంతో ఎన్ని ఇళ్లు కడతారో, ఎన్ని అవసరం వున్నాయి, ఆర్భాట ప్రచారం చేస్తూ, లక్ష రూపాయల బడ్జెట్‌లో ఈ పథకాన్ని కేవలం రూ.85కోట్లు కేటాయించడంలో గల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. 125 గజాలలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పథకం అమలు అవుతుందా? పేరు గొప్ప వూరు దిబ్బలాగా వుంది. దానికి సంబంధించి స్పష్టత ఇవ్వాలి. నిధులు కూడా ఎక్కువ ఇవ్వాలి. మీరు కేటాయించిన నిధులు సరిపోవు. ఆందోళనగా వుంది. ఎక్కువ నిధులు కేటాయించడానికి గౌరవ మంత్రిగారు తప్పనిసరిగా చొరవ తీసుకోవాలని కోరుచున్నాను. షెడ్యూలు తెగల సంక్షేమానికి సంబంధించి టిఆర్ఎస్ మేనిఫెస్టోలో రూ.45 లక్షల 50 వేలు కేటాయించారు. ఎస్‌సి కుటుంబాలకు మూడు ఎకరాలు ఇస్తున్నామన్నారు. మండలస్థాయిలో అంబేద్కర్ వికాస కేంద్రాలను దళితులకు 80 కోట్లు ప్రభుత్వం కేటాయిస్తుంది,5 ఏళ్లలో వారికి ఖర్చు చేస్తామని చెప్పారు. స్పెషల్ కాంపోనెంటు ప్లాను సాంఘిక సంక్షేమ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వెయ్యి కోట్లకు తగ్గకుండా ఖర్చు చేస్తామని అన్నారు. ఎస్‌సి. పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహించి కోటి రూపాయలవరకు ఆర్థిక సహాయం అందించాలి. నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి లక్ష రూపాయలుతో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పడం జరిగింది. దీనికి భిన్నంగా బడ్జెట్‌లో వాస్తవ పరిస్థితి చూస్తే, ఎస్‌సి సంక్షేమానికి ప్లాను కింద 2799 కోట్లు కేటాయించారు. సంచార జాతుల కోసం వెయ్యి కోట్లు కేటాయించారు. హాస్టళ్లకు సంబంధించి 93 కోట్లు, ఎస్‌సి ఉచిత కరెంటు కోసం 174 కోట్లు కేటాయించారు. ఎస్‌సి రెసిడెన్షియల్ స్కూల్సుకు రూ.250 కోట్లు , నిర్వహణ కోసం రూ.290 కోట్లు కేటాయించారు. దీనికి సంబంధించి వచ్చే 5 ఏళ్లలో 50 కోట్ల నిధులు ఖర్చు చేస్తామని చెప్పారు. స్పష్టమైన ప్రణాళిక వుందా లేదా? ఏరకంగా ఖర్చు చేయబోతున్నారో, చెప్పాలని మంత్రిగారిని కోరుచున్నాను. ప్రస్తుత పథకంలో ఖర్చు చేస్తారా? సాంఘిక సంక్షేమ శాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి 10 కోట్లకు తగ్గకుండా ఖర్చు చేస్తామని అన్నారు. ఎలా వుండబోతుందో, ఏ ఏ గ్రామాలలో చేయబోతున్నారో, పథకాలు ఎలా అమలు చేయబోతున్నారో చెప్పాలి. ఎస్సి పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకరంగా వుండేలాగా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అందుకు ఏ మేరకు నిధులు కేటాయించ బోతున్నారు. ఎట్లా పారిశ్రామికవేత్తలకు తీసుకురాబోతున్నారని అడుగుతున్నాను. కేవలం ప్రచారం లాగా వుంది. కులాంతర వివాహాలకు సంబంధించిన పథకం సక్రమంగా అమలు జరగడం లేదు. గొప్పగా చెప్పింది. ఈ పథకం అమలులో చిత్తశుద్ధి ఏమేరకు వుందో ఈ కేటాయింపులు చూస్తే, సందేహం కలుగుతున్నది. ఎన్నికల ముందు టిఆర్ఎస్ మేనిఫెస్టోలో చెప్పింది, అధికారంలోకి రాగానే 12 శాతం ఎస్‌టిలకు రిజర్వేషన్ కల్పిస్తుందని చెప్పడం జరిగింది. తాండాలను, గుడెంలను గ్రామ పంచాయతీలుగా చేస్తామన్నారు. రాష్ట్రంలో 12 వున్న ఎస్‌టి లకు 12శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. ట్రైబల్ సబ్ ప్లాను అమలు ప్రయత్నం చేస్తామన్నారు. కోయ, గోండు భాష, లిపికి ప్రచారం కల్పిస్తుందని అన్నారు. ఐబిడిఎ తరహాలో ప్రత్యేక పథకాలు జిల్లాలో గిరిజనులకు, ఆదివాసిలకు భవన నిర్మాణం చేపడతామన్నారు. విదేశాలలో విద్యను అభ్యసించే ఎస్‌టిలకు 25 లక్షలకు తగ్గకుండా ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఏరకంగా చేస్తారు? సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా ఖమ్మంజిల్లాలో గిరిజనులు వున్నారు. ట్రయిబల్ యూనివర్సిటీ గురించి స్పష్టమైన క్లారిటి ఇవ్వాలి. గిరిజనులు, ఆదివాసిలు వుండె జిల్లాలో ట్రయిబల్ యూనివర్సిటిని ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. జోడే ఘాటుకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు అమర వీరుడు కొమరం భీమ్‌గారి పేరున అనేక వరాలు ప్రకటించారు. కొత్తగ ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రంలో బోనాలు, బతుకమ్మలను ప్రభుత్వ పండుగలుగా ప్రకటించారు. గర్వంగా వుంది. కొమరం భీమ్‌గారి

వర్ధంతినికూడా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. ట్రైబల్‌కి సంబంధించిన కేటాయింపులు చూస్తే, సంక్షేమ ప్రణాళిక వ్యయంలో రూ.1230 కోట్లు కేటాయించి అందులో విద్య ఇతర పథకాల కింద 156 కోట్లు ఖర్చు చేయనున్నారు. 200 కోట్లు ఎస్‌టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్సుకు 17 కోట్లు ఇచ్చారు. ఇందులో కొండంత ప్రచారం జరిగింది. మేనిఫెస్టోలో చూపిన వాటికి తగినట్లుగా కేటాయింపులు లేవు. ఎస్‌టికి సంబంధించి 10 పర్సెంటు రిజర్వేషన్ అమలు చేయలేదు. మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఎస్‌టిలకు కూడా 3 ఎకరాలు భూమి ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని తండాలు వున్నాయో గూడెంలు వున్నాయో ఎప్పటిలోగా గ్రామ పంచాయితీలుగా మార్చబోతున్నారో చెప్పాలని కోరుచున్నాను. ట్రైబల్ సబ్ ప్లానులో కోయ, గోండులకు నిధులు కేటాయింపు ఇందులో లేదు. విదేశాలకు వెళ్లి చదువుకునే గిరిజనులకు 25 లక్షలు సహాయం ఇస్తామన్నారు.. బడ్జెట్‌లో స్పష్టత లేదని అర్థం అవుతున్నది. బిసిలకు సంబంధించి మన రాష్ట్రంలో 112 కులాలు వున్నాయి. వారికి 25 చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మెనిఫెస్టోలో చెప్పారు. 25 కోట్లతో బిసిల సమగ్రాభివృద్ధికొరకు బిసి కార్పొరేషన్ ఏటా వెయ్యి కోట్లు రూపాయలు ఇస్తామన్నారు. మిగిలిన కులవృత్తుల వారికి ఎంత ఇస్తున్నారు. ప్రత్యేకంగా టెక్స్‌టైల్ జోన్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. కేటాయింపులు చూస్తే, బిసి. సంక్షేమానికి ప్లాను ఎక్సుపెండిచరు రూ.1840 కోట్లు కేటాయించారు. ఉపకార వేతనాలకు రూ.347.90 కోట్లు కేటాయించారు. ఫీజు రీయింబర్సుమెంటు రూ.753 కోట్లు వుంటె, రూ.250 కోట్లు ఇచ్చారు. బిసి హాస్టళ్లకు రూ.52.53 కోట్లు ఇచ్చారు. సంచారజాతుల అభివృద్ధి కోసం రూ.53.77 కోట్లు కేటాయించారు. చట్టసభలో బిసిల రిజర్వేషనన్ ఏమి చేయబోతున్నారు. ఎట్లా ఇస్తారు? బిసి కార్పొరేషన్‌కు ఏటా వెయ్యి కోట్లు ఇస్తామన్నారు, ఎక్కడ నుండి తీసుకువస్తారు. ఎట్లా ఇవ్వబోతున్నారు. రూ.25 కోట్లు సమగ్రాభివృద్ధి కోసం ఇస్తామన్నారు. ఎలా వుండబోతోంది. కొత్తగా పథకాలు అమలు చేస్తారా? లేక వున్నవాటికి కొనసాగిస్తారా? చెప్పాలి. కులవృత్తులవారు వృద్ధులైన వారికి గౌరవ వేతనం ఇస్తామన్నారు. ఎంత ఇవ్వబోతున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం దగ్గర వివరాలు వున్నాయా? గీత కార్మికులకు ప్రమాదం జరిగితే రెండు లక్షలు ఆర్థిక సహాయం ఎప్పటి నుంచి అమలు చేయబోతున్నారు? మోస్టు బ్యాక్‌వార్డు వారిని ఎలా గుర్తించబోతున్నారు? ఏవిధంగా సహాయం చేయబోతున్నారు? మొత్తం జనాభా బిసిలు అత్యధికంగా వున్న వారికి ఆకట్టుకునేందుకు హామీలు ఇచ్చారు. మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించి మేనిఫెస్టోలో చెప్పారు.

1.30 మ. ఎన్నికల మేనిఫెస్టోలో – చట్టసభలలో మహిళలకు 33.3శాతం రిజర్వేషన్, మహిళా బ్యాంకు ఏర్పాటు, జిల్లా కేంద్రాలలో మహిళా పారిశ్రామిక వాడలు, మహిళలకోసం ప్రత్యేక పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ వీటికి సంబంధించి బడ్జెటులో క్లారిటీ లేదు. వీటికి ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో రూ.1422.53కోట్లు కేటాయించారు. ఐసిడియస్ క్రింద రూ.104కోట్లు, బంగారు తల్లి కోసం రూ.11.53కోట్లు, సమగ్రమాతా శిశు సంరక్షణ కోసం రూ.10కోట్లు, పౌష్టికాహారం కోసం రూ.111కోట్లు కేటాయించారు. అమృత హస్తానికి రూ.103కోట్లు కేటాయించారు. మహిళల కోసం చేసిన కేటాయింపులు తక్కువగా ఉన్నాయనే అనుమానాలున్నాయి. చట్ట సభలలో 33.3శాతం మహిళా రిజర్వేషన్‌కి సంబంధించి ఏమి చేయబోతున్నారు, ఎప్పటిలోగా చేస్తారు? జిల్లాలలో మహిళా పారిశ్రామిక వాడలు ఎప్పటి నుంచి ఏర్పాటు చేస్తున్నారు, దీనికి ఎంత బడ్జెటు కేటాయిస్తున్నారు, మహిళా బ్యాంకులు ఎప్పటిలోగా వస్తున్నాయి, మహిళా యూనివర్శిటీని ఎప్పుడు, ఎక్కడ ఏర్పాటు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. నిరుపేద గర్భిణీ మహిళలకు గొప్ప సహాయం చేస్తామన్నారు. ఏరకమైన సహాయం చేస్తారు? ఆశ్రమాలకు సంబంధించి రూ.5లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామన్నారు, ఇప్పటి వరకు ఎన్ని ఆశ్రమాలు గుర్తించారు, ఎన్ని నిధులు కేటాయిస్తున్నారు? ఆడపిల్ల పుడితే పది వేలు డిపాజిట్ చేసి రూ.18లక్షలు అయ్యే విధంగా చేస్తామన్నారు, ఈ పథకానికి సంబంధించి ప్రామాణికాలు ఏమిటి, ఎన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని అమలు చేస్తారు? మహిళా కమిషన్‌ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారో చెప్పాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, గతంలో పది సంవత్సరాల కాలం పాటు ఈ శాసనసభలో నేను సభ్యునిగా ఉన్నాను. అక్కడే (ప్రతిపక్ష సభ్యుల సీట్లలో)కూర్చుని ఇదే వెల్ఫేర్ సబ్జెక్టు మీద ఒక వందసార్లు మాట్లాడి ఉంటాను. అనేక సందర్భాలలో మాట్లాడుతున్న మాటలు రికార్డుల కోసం కాదని, మాట్లాడుతున్న మాటలు అధికారంలో ఉన్న పార్టీలకు ఆలోచన కలిగించి ఆ వర్గాలకు కేటాయిస్తున్న నిధుల గురించి పట్టించుకుంటాయని డిమాండు చేసిన పార్టీ ఆనాటి ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్రసమితి. ఈ సంక్షేమ పద్దుల మీద ఈ సభలో పూర్తి స్థాయిలో చర్చ జరిగిన

సందర్భాలు చాలా తక్కువ. ఏదో పొడిపొడిగా ఆగమాగం పాసు చేసుకున్న పరిస్థితి ఉండేది. ఇంత క్లియర్‌గా, ఇన్ని గంటల పాటు ఈ సంక్షేమ పద్దుల మీద చర్చ జరిగిన తర్వాత దానికి ప్రభుత్వపరంగా సమాధానం ఇవ్వడం నా పది సంవత్సరాల అనుభవంలో మొట్టమొదటిసారి చూస్తున్నాను. యస్సీ వెల్ఫేర్, యస్టీ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ హౌసింగ్ – ఇవన్నీ కూడా పేద ప్రజలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు మాత్రమే. ఈ చర్చలో గౌరవ సభ్యులు ప్రధాన ప్రతిపక్షం నుంచి సంపత్‌గారు, మా అన్న కృష్ణయ్య గారు, బిజెపి నుంచి లక్ష్మణ్ గారు, యంఐయం నుంచి అక్బర్ గారు, వైయస్ఆర్ కాంగ్రెస్ నుంచి పాయం వెంకటేశ్వర్లు, కమ్యూనిస్టు పార్టీ నుంచి సున్నం రాజయ్య గారు, మా పార్టీ నుంచి రేఖా నాయక్ గారు మరియు రమేష్ గారు పాల్గొని వారి అమూల్యమైన సలహాలు, సూచనలు(అక్కడక్కడ చురకలు వేసినా) అందించారు. ఇవన్నీ సహృదయంతో స్వీకరిస్తున్నాం . తెలంగాణ రాష్ట్రంలో సకల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజానీకమంతా ఎదురు చూస్తున్న సందర్భంగా చట్టసభలలో ఒక కులం గురించో, ఒక సమస్య గురించో ప్రస్తావన చేస్తే, బయట ఉన్న ప్రజానీకం కూడా ఏదో పరిష్కారం అవుతుందనే ఆశలు కల్పించే సభ కాబట్టి చర్చిస్తున్నాం. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అనేక వర్గాల ప్రజానీకం ఇందిరాపార్కు దగ్గర టెంట్లు వేసుకుని అన్ని పార్టీల నాయకులను పిలిపించుకుని మా సమస్యని సభలో ప్రస్తావించండి, మా సమస్య పరిష్కారం కోసం మీ వంతు చేయూతను ఇవ్వమని లక్షలాది మంది ప్రజానీకం, వందల సంఘాలు ప్రతి నిత్యమూ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, లేదంటే డిమాండ్లను లేవనెత్తుతుంటారు. ఆనాడు మేము ఉద్యమ పార్టీగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడమే గాకుండా ఆ సమస్యల పరిష్కారం కోసం మీవెంట ఉంటామని హామీలు ఇచ్చిన వాళ్లం . అందుకే బడ్జెటు ప్రవేశపెట్టే ముందు ఒకమాట చెప్పాను. ఇది కేవలం అంకెల కోసం, లాభనష్టాల కోణంలో ప్రవేశపెడుతున్న బడ్జెటు కాదు సుమా! ఈ బడ్జెటుకి మానవీయ కోణం ఉంది, ఈ బడ్జెట్‌కి ఇన్నాళ్లు అణగారిన వర్గాలు కోల్పోయిన వాటిని సమకూర్చవలసిన బాధ్యత ఉంది, ఆ బాధ్యతతో, ఆ జిమ్మేదారీతనంతో ఈ బడ్జెట్‌ని ప్రవేశపెడుతున్నామని చెప్పాం . ఈ బడ్జెటులో అంకెలు చూసిన తర్వాత ఇన్ని పైసలు ఎక్కడ నుంచి వస్తాయనే అనుమానం ఖచ్చితంగా వచ్చే ఆస్కారం ఉంది, ఎందుకంటే కొత్త రాష్ట్రం కాబట్టి ఇంకా పూర్తి స్థాయిలో అవగాహన లేదనే ప్రశ్న ఉత్పన్నమయ్యే ఆస్కారం ఉంటుందని ఆనాడు భావించాం . ఆరోజే చెప్పాం, మనసుంటే మార్గం ఉంటుందని మా ప్రభుత్వం ఆశయాన్ని స్పష్టంగా చెప్పాం . ఈ విషయాల మీద చర్చ జరుగుతున్నపుడు ముఖ్యమంత్రిగారు కూడా అనేక సందర్భాలలో లేచి పదేపదే గౌరవ సభ్యులు ప్రస్తావించిన సమస్యల మీద స్పందించిన సందర్భాలను మనం చూస్తున్నాం నా అనుభవంలో గతంలో మంత్రులు స్పందించిన సందర్భాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించిన సందర్భాలు అసలే లేవు. కనీసం ఒక్కసారి చెప్పండి, ఇంతమంది పట్టుబట్టిన విషయం, ఇంత గంభీరమైన సమస్య అయినప్పటికీ, ఇంత పెద్ద ఉద్యమం జరుగుతున్నా ఎందుకు మీరు స్పందించరని అక్కడ కూర్చొని ముఖ్యమంత్రి, మంత్రులను ప్రశ్నించే వాళ్లం. కానీ మన ముఖ్యమంత్రిగారు ఇప్పటికే వెల్ఫేర్ యాక్టివిటీస్ మీద చర్చ జరుగుతుంటే పదిసార్లు ఇంటర్వీన్ అయిన సందర్భాలున్నాయి. వారు స్పష్టంగా చెప్పారు. ఈ వెల్ఫేర్ సమస్య అత్యంత కీలకమైన సమస్య, తెలంగాణ ప్రభుత్వానికి సంక్షేమ రంగం ప్రధానమైంది కాబట్టి ఆ రంగాన్ని ముఖ్యమంత్రిగారి దగ్గర పెట్టుకుంటే ఆ రంగం మీద ప్రజలకి విశ్వాసం కలిగే అవకాశం ఉంది, ఆ వర్గాలకు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం కలుగుతుందని వారు చెప్పిన సందర్భాలను చూశాం .

యస్సీ, యస్టీ,బి.సి., మైనారిటీ వెల్ఫేర్ గురించి అనేక మంది సభ్యులు ప్రస్తావించిన దాంట్లో ప్రధానంగా పిల్లలకి హాస్టల్ వసతులు, సౌకర్యాలు చాలా ప్రధానంగా చర్చకి వచ్చింది. నేను స్వయంగా హాస్టల్‌లో ఉండి చదువుకున్న బిడ్డని. 1977లో నేను 8వ తరగతి పూర్తి చేసి 9వ తరగతికి వచ్చినపుడు – మా అన్నగారితోబాటు ఇప్పుడు సభలో ఉన్న కృష్ణన్న(శ్రీ ఆర్.కృష్ణయ్య) గారు కూడా వచ్చి నన్ను హాస్టల్‌లో చేర్పించారు. సైదాబాదులో ఒక గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్ ఉండేది, దాని వెనకాల ఒక యస్సీ హాస్టల్ ఉండేది. దాని పేరు తాటిచెట్ల హాస్టల్. ఆ హాస్టల్‌వార్డెన్‌గా రాజలింగం గారు ఉండేవారు. అక్కడ చేరిన తర్వాత తెలిసింది హాస్టల్ అంటే ఏమిటో. అప్పటి వరకు కష్టమంటే తెలియదు, అప్పటి వరకు ఆకలి అంటే ఏమిటో తెలియదు, దుంఖః అంటే ఏమిటో తెలియదు. ఆ తాటిచెట్ల హాస్టల్‌లో విద్యార్థిగా చేసిన తర్వాత అర్థమయిపోయింది ఇంత దారుణమైన బతుకుంటుందా? అని.

ఈరోజు మీరు ప్రస్తావిస్తున్న స్కాలర్‌షిప్పుల విషయానికి సంబంధించి నేను ఉద్యమ నాయకుణ్ణి. ఆ ఉద్యమాన్ని నడిపించిన నాయకుణ్ణి నేను. ప్లేట్ల గురించి వెంకటేశ్వర్లు గారు మాట్లాడారు. ఆ గ్లాసుల కోసం సున్నం రాజయ్యగారు మాట్లాడారు. గవర్నమెంటు ఇచ్చిన గ్లాసులను, ఆ గవర్నమెంటు ఇచ్చిన ప్లేట్లను సంగీత పరికరా

లుగా చేసుకుని గాంధీ జ్ఞాన మందిర్ నుంచి సంగీతం వాయిస్తూ ఇదే సెక్రటేరియట్ వద్దకు వచ్చి – ఖబడ్దార్ ప్రభుత్వమా, 30రోజుల భోజనం కోసం రూ.40లు మాత్రమే ఇస్తున్నారు ఒక విద్యార్థికి రోజుకి రూ.1.33పైసలు మాత్రమే ఇస్తున్నారు, ఇది సరిపోవడం లేదు, పెంచాలని ఆ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిడ్డగా ఈరోజు ఆ వెల్ఫేర్ అంశం మీద మాట్లాడుతున్నాను. ఆ కష్టాలను అనుభవించిన బిడ్డగా, ఆ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన బిడ్డగా, ఆ వర్గాల కోసం మాట్లాడే భాగ్యం కలిగినందుకు, ఆ వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆ వర్గాలకు చెందిన వాళ్లు ఉండాలని నా లాంటి వాణ్ణి ఈరోజు ఒక ఫైనాన్స్ మినిస్టర్‌గా గౌరవ ముఖ్యమంత్రిగారు పెట్టి, ఆ వర్గాల సమస్యలను పరిష్కారం చేయాలని, ఆ బాధ్యతని అప్పగించినందుకు ఈరోజు చాలా గర్వంగా, సంతోషంగా ఉందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, చాలా మంది సభ్యులు ఈ ప్రభుత్వాన్ని మెచ్చుకుంటారని భావించాను. అభినందిస్తారని ఆశించాను. కొంత మంది అలా మెచ్చుకున్నారు, అభినందించారు. కానీ ఏ స్థాయిలోనైతే ప్రభుత్వానికి ఆ అభినందనలు దక్కాలో ఆవిధంగా దక్కనందుకు కొంత బాధగా ఉన్నా ఒకటి మాత్రం సత్యం . ఒక ఉద్యమ పార్టీ నుంచి వచ్చిన ప్రభుత్వం తరఫున మంత్రిగా మాట్లాడుతున్నాను కాబట్టి అనేక సమస్యల మీద అవగాహన ఉన్న వారిగా, అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన వారిగా మేమున్నాం కాబట్టి మళ్లీ ఇతర పార్టీల వాళ్లు వేలెత్తి చూపించకుండా ఉండాలనే తపన అనునిత్యమూ మమ్మల్ని వెంటాడుతూనే ఉంటుంది, దాన్ని మరచిపోకూడదు. హరీష్‌రావు గారు నాతో అన్నారు, అన్నా మనం పదేళ్లు ప్రశ్నించాం, ఈరోజు మళ్లీ అలాగే ఉన్నాం, మళ్లీ వాళ్ల చేత ప్రశ్నించుకునే పరిస్థితి రాకూడదని, చాలా బాధ్యతతో పని చేయాలని అప్పుడప్పుడు గుర్తు చేస్తుంటారు. యస్, ఆ కమిట్‌మెంటు, ఆ కన్విక్షన్ ఉంది, ప్రభుత్వంలో ఉండి కూడా నిర్వహిస్తామని మీకు భరోసా ఇస్తున్నాం . ఎప్పుడూ కూడా ఆ బాధ్యతని మరచిపోం . ఆనాడు ఏవిధంగానైతే ఉద్యమంలో కడుపు కట్టుకుని, నోరు కట్టుకుని పని చేశామో, ఏ జిమ్మేదారీ తనంతో తెలంగాణ యావత్ ప్రజానీకానికి నాయకత్వం వహించామో, అదే పద్ధతిలో ప్రజలు పెట్టుకున్న ఆశలను, నమ్మకాన్ని వమ్ము కాకుండా అదే ఒరవడిలో, అదే పద్ధతిలో రాష్ట్ర ప్రజానీకం యొక్క సకల సమస్యల పరిష్కారం కోసం ఉన్నంతలో ప్రయత్నం చేస్తామని ఈసందర్భంగా మాట ఇస్తున్నాం .

ముందుగా యస్సీ వెల్ఫేర్ గురించి మాట్లాడుకుందాం . 67ఏళ్లుగా సమైక్య రాష్ట్రం కొనసాగింది. ఆ సమైక్య రాష్ట్రం అంతమై ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. సమైక్య రాష్ట్రంలో ఏనాడు కూడా ఆశించిన స్థాయిలో ఆ జాతి అభివృద్ధి జరగలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశం సమానత్వాన్ని సాధిస్తుందని ఆనాడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించారు. నేను ఇదే సభలో వందల సార్లు ప్రస్తావించాను. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని అందించారని ఏ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని ప్రస్తుతిస్తున్నామో, ఏ రాజ్యాంగం మీద మనం ప్రమాణం చేస్తున్నామో, ఆ రాజ్యాంగం సాక్షిగా అనేక ఉల్లంఘనలు జరిగాయి. ఆ వర్గాలకు ఏమి చెందాలో అది చెందకుండా పోయిన వాస్తవాన్ని అన్ని పార్టీలు కూడా అంగీకరిస్తాయి. Development with equal distribution అని అంబేద్కర్‌గారు చెప్పారు. కేవలం రాజ్యాంగానికి మాత్రమే పరిమితం అయ్యామే తప్ప దాని స్ఫూర్తిని ఎక్కడా అమలు చేసిన పాపాన పోలేదు. ఒక ఇంజినీర్‌కి మెరిట్ కావాలి, ఒక డాక్టర్ కావాలంటే మెరిట్ కావాలి, అలాగే రాజ్యాంగస్ఫూర్తిని అర్థం చేసుకోవాలంటే కూడా మెరిట్ కావాలి. ఈదేశంలో, ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో పేద ప్రజల గాధలను, పేదల ఆకలిని అర్థం చేసుకునే నైపుణ్యం కావాలి, అటువంటి వాళ్ల చేతిలో రాజ్యం ఉంటేనే బాగుపడుతుందని చెప్పాం . అందుకే ఈరోజు ఆ వర్గాలకు నాయకత్వం వహించిన పార్టీకి అధికారం వచ్చింది కాబట్టి తప్పకుండా ఆ కోణంలో, ఆ పద్ధతిలో మా ప్రభుత్వం స్పందించి సమస్యలని పరిష్కరిస్తుందని మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, యస్సీ వెల్ఫేర్ కోసం పోయిన సంవత్సరమే చట్టం చేశాం . జనాభా ప్రాతిపదికపై అనుకున్న ప్రకారం యస్సీల జీవితాలు, యస్టీల జీవితాలు బాగుపడలేదు కాబట్టి వాళ్లకి ఏదో రకంగా రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని, బడ్జెటులో వారి జనాభాకి అనుగుణంగా ఖర్చు పెట్టాలని ఆనాడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రాష్ట్రంలో ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేసినపుడు, 2013లో ఉద్యమం జరుగుతున్నా ఆ ఉద్యమాన్ని పక్కనబెట్టి, ఆ యస్సీ, యస్టీల కోసం చట్టం చేసినపుడు మేమంతా సభలో పాల్గొన్న విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. That is the commitment of TRS. ఆనాడు కూడా సభ జరగలేదు, ఆ నెపాన్ని మామీద నెట్టేసి అది పాస్ కాకుండా ప్రయత్నం చేసినపుడు – లేదు, మేము ఈవిషయంలో సహకరిస్తాం, తెలంగాణ కోసం కొట్లాడినప్పటికీ కూడా, అణగారిన వర్గాల సమస్య కాబట్టి, ఇది అత్యంత ప్రధానమైన అంశం కాబట్టి ఆనాడు కేసిఆర్ గారు మమ్మల్ని ఆదేశిస్తే సభలో సహకరించి యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించిన చట్టం రావడానికి దోహదపడిన పార్టీ టిఆర్‌యస్ అనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

1.45 మ. దళితులకు సంవత్సరం క్రితమే చట్టం చేశాం. అందుకనే సమైక్య రాష్ట్రంలో 2013-14కి గాను వారికి కేటాయించబడిన నిధులు కేవలం రూ.3,605కోట్లు మాత్రమే. ఈరోజు రాష్ట్రం వచ్చిన తరువాత జనాభా మారలే, పరిస్థితులు మారలేదు. అదే పది జిల్లాలలో ఉన్నటువంటి మా షెడ్యూల్డు కులాల ప్రజానికానికి రూ.7,579.45కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయించాం.

ఏస్సీల కోసం రచ్చబండ రద్దు, భూసంస్కరణలు చేశాం. లక్షల ఎకరాలు పంచాం కాని వారి బ్రతుకు ఎక్కడ వేసిన గొంగలి అక్కడి మాదిరిగానే ఉంది. భూమి అనేది ఒక social status symbol అని చెప్పాం. ఈరోజు ఇది మా ప్రభుత్వం మాత్రమే చెప్పడం లేదు. 1953లోనే lands rights movement కొరకు డా.బి.ఆర్.అంబేద్కర్ గారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు దళితులకు భూమి కావాలి, భూమి మాత్రమే వారిలో విశ్వాసం నింపగలుగుతుందని ఆరోజే ఆయన చెప్పారు. అందుకనే ఈరోజు రచ్చబండలు రద్దు అయినప్పటికీ, భూ సంస్కరణలు అమలు జరగనప్పటికీ, లక్షల ఎకరాలు పంచినప్పటికీ కూడా ఇవాల్టికీ ఆ భూములు ఆ పేదల చేతుల్లో లేదనేది సత్యం.

చివరికి ఎస్సీ కార్పొరేషన్ పేరు మీద రూ.92కోట్లు నిధులు ఖర్చు పెట్టి, 31,032 లబ్ధిదారులకు, 41,065ఎకరాలు మాత్రమే పంచారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్గాల కోసం టోకెన్‌గా సమస్యలు ఎలా వస్తయో అని చెప్పి, వెయ్యి కోట్ల రూపాయలతో భూమి కొని ఇవ్వాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకున్నది. ఒక కుటుంబం బ్రతకాలంటే అర ఎకరం ఇవ్వద్దు, ఒక కుటుంబం బ్రతకాలంటే ఎకరం సరిపోతదని చెప్పి మూడు ఎకరాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పరంగా భూమి లేదు కాబట్టి రెండు లక్షల నుండి ఏడు లక్షల రూపాయలైనా ఖర్చు పెట్టి దళితులకు భూమిని కొనివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవేళ ఇప్పటికే రెండు ఎకరాలుంటే, అదనంగా ఎకరం భూమి కొనిస్తాం. ఇప్పటికే ఎకరం భూమి ఉంటే రెండెకరాలు కొనిస్తాం. ఇప్పటికే అర ఎకరం ఉంటే రెండున్నర ఎకరాలు కొనిస్తాం. కొనిచ్చేటువంటి భూమి కూడా రెండు పంటలు పండేందుకు ఆస్కారం ఉండేటువంటి భూమి కొనిస్తాం తప్ప, తొండలు గుడ్లు పెట్టే భూమి, రాళ్ల రప్పలు ఉండేటువంటి భూమి కాదని తెలియజేస్తూ వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూమిని మాత్రమే కొనిస్తామని తెలియజేస్తున్నాను.

ఆ పథకాన్ని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు గోల్కొండ కోట నుండి పంద్రాగస్టు నాడు ప్రకటించడమే కాకుండా మంత్రులమందరం కూడా అన్ని జిల్లాలకు వెళ్లి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం క్రింద ఇప్పటికే 447 మంది లబ్ధిదారులకు 1158 ఎకరాల భూమిని పంచి పెట్టడం జరిగింది. ఇది నిరంతర ప్రక్రియ. ఇది ఒక పండుగకో, స్వతంత్ర వేడుక సందర్భంగానో అయ్యే సమస్య కాదు. ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు ఇతర దేశాల్లో బ్రతుకుతున్న వారు కావచ్చు, ఇక్కడ భూములుండి కూడా సాగు చేయని వారు కావచ్చు వారందరు కూడా డబ్బులకు భూమి ఇస్తే ఆ భూమిని తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆ భూమి దళితుల కోసం పంచడానికి, మేము ఇచ్చిన ఆశయాన్ని నెరవేర్చడానికి సహకరించమని గౌరవ ముఖ్యమంత్రి గారు విన్నవించినప్పుడు అనేక మంది ప్రవాస భారతీయులు మా భూమి ఉంది, మేమిస్తామని ముందుకురావడం జరిగింది. అది శుభపరిణామంగా మేము భావిస్తున్నాము.

అదేవిధంగా ఎస్సీల కోసం కమీషన్ వేయలేదని అన్నారు. ఈరోజు 89 సంస్థలున్నప్పటికీ, అవి ఏపీ విడిపోలేదు. ఇది కూడా ఇంకా విడిపోలేదు. విడిపోతాయి, ఎస్సీ/ఎస్టీల కోసం ఒకే కమీషన్ ఉంది. కాని, ఎస్సీల సమస్యలు వేరు, ఎస్టీల సమస్యలు వేరు. అందుకనే అవి విడిపోయిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల కమీషన్ వేరే వేస్తాం. ఎస్టీల, బిసిల, కమీషన్‌లు వేరు, వేరుగా వేస్తాం. మైనార్టీల కమీషన్ కూడా వేరుగా వేసుకునేందుకు ఆస్కారం ఉంది. తప్పకుండా మీరు కోరినట్లుగా ఇవన్నీ పంపకాలు జరిగిన తరువాత నాలిగింటికి నాలుగు కమీషన్లు వేసుకొని వాటిలో నియమాకాలు చేసుకుంటామని ఈ సభ ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్ (మైకు లేకుండా) : వుమెన్ కమీషన్ వేయరా?

శ్రీ ఈటల రాజేందర్ : ఉమెన్ కమీషన్ కూడా. అధ్యక్షా, ఈరోజు ఎస్ఎంఎస్ వసతి గృహాల గురించి మాట్లాడదలుచుకున్నాను. చాలా వసతి గృహాల్లో భోజనాలు పెట్టడం లేదు. నాకు తెలిసి 1981, 82 నుండి ఈ ఎస్ఎంఎస్ వసతి గృహాలు మొదలు పెట్టినట్లుంది. వార్డెన్లు సరిగా మెయింటనెన్స్ చేస్తలేరు, నిధులన్ని మిస్ యూజ్ అయిపోతున్నాయి. విద్యార్థులే వారికి, వారు కమిటీ వేసుకొని మీరిచ్చే నిధులతో మేమే వండుకొని తింటాం. మేమే మంచిగా తినేందుకు ఆస్కారం ఉంది. తక్కువ పడితే మేము వేసుకొని తింటామని మొదటిసారి ఎస్ఎంఎస్ వసతి గృహాల పద్ధతిని మా చేతుల మీదుగా మేమే ప్రవేశపెట్టాం. ఆనాడు సెలెక్షన్ కమిటీలో కూడా మేమే ఉంటిమి. గొప్పగా వండుకొని తినే వారిమి. కాని రాను, రాను పద్ధతి మారిపోయి ఆ ఎస్ఎంఎస్ వసతి గృహాల్లో విద్యార్థులు

వండుకొని తినడం లేదు. బయట ఎక్కడో తింటూ తిరుగుతున్నటువంటి భావన ఉంది.

తప్పకుండా ఈవిషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పాజిటీవ్‌గా ఉన్నారు. కాబట్టి ఈరోజు జనరల్ వసతి గృహాలు ఎలా మేనేజ్ చేస్తున్నామో, ఎస్ఎంఎస్ వసతి గృహాలల్లో కూడా భోజనాలు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాదు, ఎన్నడూ కూడా ఈ ప్రయత్నం జరగలేదు, ఆలోచన చేసే పాపాన కూడా పోలేదు. మా సహచరుడు శ్రీ టి.హరీష్ రావు గారు తన ప్రతి పుట్టిన రోజుకి ఏదైన ఒక వసతి గృహంలో పడుకొని ఆ పిల్లల బాధను చూసి వస్తడు. ఈరోజు ఆ వసతి గృహాల పిల్లలకు ఇచ్చే బియ్యం దొడ్డు బియ్యం, కంట్రోల్ బియ్యం. ఉడికీ ఉడకదు.

ఆనాడు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో ఉండేటువంటి విద్యార్థులను గుర్తుపట్టాలంటే ఏమి అక్కరలేదు, పట్టిగిమొఖం చూస్తనే గుర్తు పట్టవచ్చు. వాని పెదవులన్ని పగిలిపోతాయి, వాడి కళ్లల్లో రక్తం ఉండదు. వాడి పోకడ అంతా ఆగమాగం ఉంటుంది. ఇవ్వాళ్ల కూడా గదే నీళ్ల చారు, గదే చాలీచాలని కూర, గదే ఉడికీ, ఉడకని అన్నం తప్ప, గొప్పగా ఏమి లేదు. రూ.750/-, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు రూ.850/- ఇచ్చుకున్నా, ఇప్పటికీ గొప్పగా ఉన్నట్లుగా మా పార్టీ, ప్రభుత్వం భావించడం లేదని మనవిచేస్తున్నాను. అందుకే కూర బాగ లేకపోయినా నడుస్తది గాని, బువ్వ బాగుండాలని చెప్పి ఆ మొత్తం వసతి గృహాలల్లో ఎన్ని వసతి గృహాలైతే ఉన్నాయో, అవి ఏ రకమైన వసతి గృహాలైనా గనుక కంట్రోల్ బియ్యం పోయేటువంటి వసతి గృహాలన్నింటికి కూడా BPT బియ్యం ఇచ్చేందుకు ఎన్ని వందల కోట్ల రూపాయలైనా ఖర్చు పెడుతాం. ఆ విద్యార్థులకు BPT బియ్యం ఇవ్వబోతున్నామని, ఇప్పటికే పౌర సరఫరాల శాఖ నా దగ్గరే ఉంది కాబట్టి ఆ వసతి గృహాలకు BPT బియ్యం అందేల చూడాలని మా కమీషనర్ గారికి ఆదేశాలివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అట్లనే ఈవాళ్ల ఎస్సీల కోసం ఋణాలిస్తున్నారు. వాళ్లకిచ్చే ఋణాలు ఇటిక బట్టీల కోసమని, డైయిరీ ఫామ్స్ కోసమని, పౌల్ట్రీ ఫామ్స్ కోసమని రక, రకాల పద్ధతిలో వాళ్ల కాళ్ల మీద వారు నిలబడాలని ఋణాలిచ్చాం. ఎంత ఇస్తం, లక్ష, రెండు లక్షల రూపాయలు. కానీ, ఏనాడు కూడా ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తయిన సందర్భాలు లేవు. ఇవాళ్ల చెప్పులు అరిగేటట్లు తిరిగారు తప్ప ఏనాడూ ఆ నిజమైన పేదలకి దళిత బిడ్డలకి బ్యాంకులు సహకరించి వారికి లోన్స్ ఇచ్చిన సందర్భాలు లేవు. డిఆర్‌సిలో కూర్చోని చర్చించి, చర్చించి మేమే అలసిపోయాం తప్ప కొన్ని, కొన్ని సార్లయితే ఈళ్లు కొత్త బిచ్చగాళ్లున్నట్టుంది ఊరికే మాట్లాడుతున్నరని మమ్మల్ని దెప్పిపొడిచారు. ఈ సమస్య పరిష్కారం కావాలి కదా అని చెప్పి తపన పడ్డా ఆచరణలో అమలు కాలేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు lands purchase scheme వెనుక బ్యాంకులను మధ్యవర్తిగా పెడితే ఈ పథకం అమలు కాదని చెప్పి, వందకు వంద శాతం అది 20 లక్షల రూపాయలు మూడెకరాల భూమి అంటే 21లక్షల రూపాయలైనా కూడా బ్యాంకులకు సంబంధం లేకుండా ప్రభుత్వమే పూర్తి స్థాయిలో ఇస్తుందని చెప్పి అది రిఫండేబుల్ కాదని చెప్పి ప్రకటించుకున్నాం.

అట్లనే ఈరోజు ఎస్సీ/ఎస్టీల కొరకు, బిసిల కొరకు ఇచ్చే ఋణాలు impractical గా ఉండకుండా నిజంగా వారు ఏ స్కీమ్ పెట్టుకుంటే ఆ స్కీమ్‌తో బాగుపడే ఆస్కారం ఉంది. ఆ స్కీమ్ sustain అవుతదా? కాదా. ఆ స్కీమ్‌కి ఎన్ని నిధులు కావాలి. ఆ స్కీమ్‌కి ప్రభుత్వం ఏవిధంగా సపోర్టు చేయాలి. ఆ కోణాలల్లో మాత్రమే ఆలోచించుకొని పథకాల్ని రూపకల్పన చేశాం తప్ప పాత స్కీములని మెకానికల్‌గా కొనసాగించేటువంటి ఆస్కారం లేదు.

కేవలం ఎన్నికలు వస్తున్నాయంటే ఆ వర్గాలను attract చేయాలి. కాబట్టి ఇన్నన్ని స్కీమ్‌లు పడేయ్యాలే, ఈరోజు ఆగమాగం ఇచ్చినట్లు చేస్తే ఈరోజు ఏమని పేర్తది, దళితులకి ఇచ్చిన ఋణాలు వాపస్ రావు. బిసిలకు ఇచ్చిన ఋణాలు వాపస్ రావనే చెడ్డ పేరు వస్తుంది. ఎన్ని వేల కోట్లు ఇచ్చిండ్రు. ఈరోజు వారి జనాభా ఎంత? అని అంటారు. అందుకనే, గౌరవ ముఖ్యమంత్రి గారు అప్పుడప్పుడు చెబుతా ఉంటరు తెలంగాణ రాష్ట్రం నూటికి 85శాతం ప్రజానీకం అంతా కూడా అణగారిన వర్గాలకు నిలయమని ఏదైతే చెప్పిండ్రో అది అక్షరాల సత్యం. ఈవాళ్ల వారికిచ్చిన ఋణాలు గనుక లెక్కబెడితే ఒక్క పారిశ్రామికవేత్తకు ఇచ్చిన ఋణ మాఫీతో సమానం.

అందుకనే, తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాలని re-oriented పద్ధతిలో, re-invent చేయాల్సిన అక్కెర ఉన్నదని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్న పద్ధతిలో ఖచ్చితంగా ఆ ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : అరగంట భోజన విరామం తరువాత మంత్రి గారు కంటిన్యూ చేస్తారు.

(MR. SPEAKER: Now Lunch Break for Half-an-Hour.

(The House then adjourned for Lunch at 01.56 PM.)

2.50 మ. (భోజనానంతరం సభ మ.2.50ని.లకు ప్రారంభమైనది.)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఆర్థికశాఖా మంత్రిగారు మాట్లాడండి.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్ష, నేను తక్కువ సమయంలోనే మాట్లాడడానికి నిర్ణయించుకున్నాను. ఎందుకంటే ఆరు శాఖలు హౌసింగ్, మైనారిటీ వెల్ఫేర్ గురించి మాట్లాడాలి. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా మాట్లాడాలని ఉన్నా సమయాభావం వల్ల త్వరగా ముగిస్తాను. ఎస్‌సి పిల్లలు విదేశాలకు వెళ్ళి చదువుకోవాలంటే ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం రూ. 10 లక్షలు మాత్రమే సహాయం అందేది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని సమీక్ష చేస్తున్నారు. అంతేకాకుండా దళిత పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన ఒక అసోసియేషన్ ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు వీరితో పలు దఫాలుగా మాట్లాడారు. కాంట్రాక్టర్ల విషయంలో కూడా, ఈ రోజు ఇన్ని లక్షల కోట్లు కాంట్రాక్టులు జరుగుతోంటే అధికశాతం ఉన్న దళితులు ఆ కాంట్రాక్టుల్లో భాగస్వామ్యం కాలేకపోతున్నారు. ఆవర్గాలకు కాంట్రాక్టులు ఇచ్చే విషయంలో ఆ వర్గాలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి గౌరవముఖ్యమంత్రిగారు గొప్ప పథకాన్ని రచిస్తున్నారు. దళిత వర్గాలవారికి కేవలం పెన్షన్‌లు, తెల్లరేషన్ కార్డులు బియ్యం, బియ్యం కొనుగోళ్లు మాత్రమే కాకుండా K.G to P.G వరకు కూడా అందరికీ ఒకేరకమైన విద్య అందించాలనే ఆలోచనలో ఉన్నాం. ఇతరవర్గాలతో సమానంగా దళిత బిడ్డల్ని చూసుకోవడానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. అలాగే తెలంగాణా ప్రభుత్వం చదువు అనగానే అదేదో మార్కుల పట్టిక లాగా కాకుండా సమాజం పట్ల శాస్త్రీయ అవగాహన, శ్రమ పట్ల ప్రేమ, మానవసంబంధాల పట్ల అవగాహన కల్పించాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అంటామే తప్ప స్పోర్ట్స్‌ని ఎక్కడా అభివృద్ధి చేసింది లేదు. తెలంగాణా రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పూర్ణ, ఆనంద్‌లు దళిత బిడ్డలు మా సెక్రటరీ ప్రవీణ్ గారి శిక్షణలో ఎవరెస్టు శిఖరం మీద తెలంగాణా జెండాను ఆవిష్కరించారు. ఈ విధంగా ఇప్పుడిప్పుడే సైంటిఫిక్‌గా, ప్రాక్టికల్ పద్ధతిలో ఈ హాస్టల్స్‌ని, స్కూల్స్‌ని స్టిమ్యులైజ్ చేసే విషయంలో ఎప్పటికప్పుడు ముందుకు పోయే విషయంలో ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఆ వర్గాలలోని ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మీ పథకం వర్తింపచేస్తున్నాం. దాదాపు రూ. 150 కోట్లు వారికి కేటాయించడం జరిగింది. పరిశ్రమల రంగంలో, కాంట్రాక్టు రంగంలో, భూములిచ్చే రంగంలో, చదువు కల్పించే రంగంలో, ఆ పిల్లలకు స్కిల్ డెవలప్ చేసే విషయంలో కూడా ప్రభుత్వం ప్రతి జిల్లాలో కూడా పెద్దఎత్తున కేంద్రాలు ఏర్పాటు చేసి, ట్రైనింగ్ ఇవ్వడం, ఉపాధి కల్పించడం కూడా చేపడుతున్నాం. వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి కాబట్టి వాటిల్లోకూడా దళితుల్ని భాగస్వాముల్ని చేయాలని, Green house cultivation, Drip Irrigation విషయంలో వందకు వందశాతం రాయితీ కల్పించి వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం. మూడెకరాల భూమి మాత్రమే కాకుండా నీటి సదుపాయం కాలువల ద్వారా రాకపోతే ప్రభుత్వ ఖర్చుతోటే బోరులు వేయించి, కరెంటు కనెక్షన్స్ కూడా ప్రభుత్వమే కల్పిస్తుంది. వారికి ఒక సంవత్సరం పెట్టుబడినికూడా ప్రభుత్వమే కల్పిస్తుంది. ఇన్నిరకాలు వరాలు ప్రకటిస్తున్నారు, ఇవన్నీ ఎలా సాధ్యమవుతాయని చాలామందిలో అనుమానాలున్నాయి. హాస్టల్స్‌ని నిర్వహించడంలో ప్రజాప్రతినిధుల్ని కూడా భాగస్వాముల్ని చేసి, హాస్టల్ పిల్లలకు మంచి భోజనం, వసతి, చదువు కల్పించేందుకు కృషిచేస్తోంది. ఈ రోజు చాలా హాస్టల్స్ కిరాయి ఇండ్లల్లో ఉంటున్నాయి. వారికి మరుగుదొడ్ల సదుపాయాలు లేవు. అటువంటి హాస్టల్స్‌కి కొత్త బిల్డింగులు నిర్మించడానికి ఈ బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించుకోవడం జరిగింది. గిరిజన సంక్షేమం విషయంలో కూడా చాలామంది చాలా విషయాలు లేవనెత్తారు. వారికి కూడా కళ్యాణలక్ష్మీ పథకం కొనసాగుతుంది. హాస్టల్ సదుపాయం కల్పించబడుతుంది. వారికి కూడా భూములు ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉంది. గౌరవముఖ్యమంత్రి గారు మొదటిగా ఫోకస్ చేయాల్సింది ఆ వర్గం మీదనే కాబట్టి వీరికి కొద్దో గొప్పో భూమిని కలిగి పోడువ్యవసాయం చేసుకుంటున్నారు. వారికి నీటిసదుపాయం లేదు, పెట్టుబడి పెట్టలేని స్థితిలో ఉన్నారు అనే వాదన ఉంది కాబట్టి సందర్భం వచ్చినప్పుడు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించి ఉన్నారు. ఆ గిరిజన సంఘాలు తమ తండాలను తామే పరిపాలించుకుంటామని చాలా సందర్భాలలో కోరారు. దానికోసం ఉద్యమాలు కూడా జరిగాయి. కానీ ఎవ్వరూ పట్టించుకోలేదు. అనేక సందర్భాలలో పెద్ద ఊళ్లతో ఈ తండాలు కలిసి ఉంటే ఏనాడూ వారికి సిసిరోడ్లు, త్రాగునీరు మొదలైనవి కల్పించలేదు. వారిని సరిగ్గా చూసుకున్న పాపాన పోలేదు. తెలంగాణా ఉద్యమంలో భాగంగా కెసిఆర్ గారు ఆనాడు ఉద్యమ నాయకుడిగా పల్లెబాటకు శ్రీకారం చుట్టారు. గిరిజన తండాలలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నప్పుడు, గిరిజన తండాలలో పడుకున్నప్పుడు, వారితో మాట్లాడినప్పుడు వాళ్లు అనేక విషయాలు చెప్పారు. ఆ సందర్భంగా అవన్నీ గవర్నమెంటుకు వచ్చాయి కాబట్టి వాటిని మళ్లీ గుర్తు చేసుకుని అవన్నీ మన బాధ్యత కదా అని గుర్తు

చేసుకుని తండాలను గ్రామ పంచాయతీలుగా చేసే కార్యక్రమం కోసం ఇప్పటికే జీ.వో.తీసుకువచ్చాం. అంతేకాదు, 1/70 చట్టం ఉన్నప్పటికీ కూడా వేలాది ఎకరాలు ఉన్నవాళ్లకే ఉండి, కంపెనీలు పెట్టిన విషయం కుడా మనకు తెలుసు. ఆ సమస్యమీద నేను ఖమ్మం జిల్లాకు రెండు మూడు సార్లు పోయి, భద్రాచలంలో మాట్లాడివచ్చిన అనుభవం ఉంది. 1/70 చట్టంను మార్చేది లేదు, ఎవరు ఎన్ని విమర్శలు చేసినప్పటికీ కూడా తు.చ. తప్పకుండా దానిని అమలు చేస్తాం. 1/70 చట్టం వచ్చేనాటికే ఇతర కులాలకు ఉన్న భూములు అమ్ముకునే ఆస్కారం లేదని మీకు తెలుసు. అవి బదిలీ కూడా కావు. తండ్రి చనిపోతే కొడుకుకు వస్తుంది తప్ప లీజుకు ఇవ్వడానికి కాని, అమ్ముకోవడానికి కాని అవకాశం లేదు. అలాగే అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ దానిమీద బ్రతుకుతున్న వారికి, ఐటిడిఏ ఆధ్వర్యంలో పంపులు, పైపులైన్లు, స్ప్రింకలర్స్ ద్వారా వ్యవసాయం చేస్తున్నవారిని మేము ఎక్కడా డిస్టర్బ్ చేయడం లేదు.

3.00 మ.

అధ్యక్షా, గిరిజనుల సంస్కృతి కాపాడే విషయంలో, వారి హక్కుల కోసం పోరాడిన నాయకులను గుర్తించే విషయంలో ఎన్ని సార్లు ప్రశ్నించినను తెలంగాణా వచ్చిన తరువాతనే జోడేఘాట్‌లో మా గొప్ప ఉద్యమ వీరుడు కొమరం భీం విగ్రహాన్ని, పెద్ద మ్యూజియంను, స్మారక స్థూపాన్ని, మంచి గెస్ట్‌హౌజ్‌ను కూడా రూపొందించాలని నిర్ణయించుకున్నాం. అదే విధంగా కొమరం భీం విగ్రహాన్ని కూడా హైదారాబాద్‌లో పెట్టాలని నిర్ణయించుకున్నాం. అక్కడ ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడిచే స్కూల్స్‌లో టీచర్స్ లేరు. కాంట్రాక్ట్ టీచర్స్ కొంతమంది పనిచేస్తున్నారు. వారి విషయంలో కూడా ఏమి చేయాలనే విషయంలో ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తది. మేము విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పాము, విద్య ఒక్కటే సకల కష్టాలను కూడా దూరం చేస్తుందని నమ్మిన వాళ్లం. టీచర్స్‌ని నియమించే విషయంలో కానీ, అందులో టెంపరరీగా పనిచేసే వారి విషయంలో, ఏ విధంగా చేయాలనే విషయమై ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ఈ వర్గాల కోసం జనాభ ప్రాతిపదికన రూ.4559కోట్లు..

తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే గిరిజన జనాభా శాతం పెరిగే ఆస్కారమున్నదని ఆనాడు అనేకసార్లు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో వారికి 6.6శాతం మాత్రమే రిజర్వేషన్‌లు వస్తున్నాయి. కొంత పాత లెక్కల ప్రకారం ఇప్పటికి తెలంగాణాలో 9.6 శాతంగా జనాభ ఉన్నది. హరిజనులు, గిరిజనులు కంటే కొన్ని సంచార జాతులు చాలా వెనుకబడి ఉన్నారు, వారిని కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం కూడా ఉన్నది. కావున, వారిని కూడా కలిపితే మొత్తం 12శాతం వరకు వచ్చే ఆస్కారం ఉన్నదని గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. కావున, 9.6శాతం ఉన్న జనాభ కొద్ది మంది తోడైతే జనాభ ప్రాతిపదికను డబ్బు ఖర్చుపెట్టవచ్చు. అదేవిధంగా వారికి స్కిల్ డెవలప్‌మెంట్‌కు సెంటర్‌లున్నాయి, వాటికి సరిపోయే డబ్బులు కూడా ఉన్నాయి.

గిరిజనుల, హరిజనుల విద్యార్థులకు ట్రైనింగ్ క్లాస్‌లకు, గ్రూప్-2, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోచింగ్ కొరకు, రూ.50వేలు, లక్ష రూపాయలు ప్రైవేట్ కోచింగ్‌లకు ఖర్చు పెట్టి అనేక మంది తలిదండ్రులు అప్పులపాలైతున్నారు. ఈ కేంద్రాలు జిల్లాకు ఒక కేంద్రం ఉన్నప్పటికి కూడా దాంట్లో సరైన లెక్చరర్స్ లేక డబ్బులు కేటాయించక అవన్ని కూడా డిఫండ్ అవుతున్నాయి. ఏ ఆశయం కోసమైతే వాటిని పెట్టామో, ఆ ఆశయం పూర్తి కావడం లేదు. కావున ఇవ్వాళ వాళ్లకి పూర్తి స్థాయిలో ప్రైవేట్ కంటే మంచి టీచర్స్‌ని నియమించి, మంచి భోజనం ఏర్పాటు చేసి, మంచి అకామిడేషన్ ఏర్పాటు చేసి, పర్మినెంట్ భవనాలను ఏర్పాటు చేసి ఆ విద్యార్థులను ఈ రోజు ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్ కోసమో, RDO ఆఫీసర్ గానో తీర్చిదిద్దే విషయంలో ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఏవైతే గిరిజనులవి కూడా కొన్ని ప్రైవేట్ బిల్డింగ్స్‌లో ఉన్నాయెా వాటిని కూడా కాంప్లెక్స్‌లాగా అనుసంధానంచేసుకొని సొంత బిల్డింగ్స్‌లోనే స్కూల్స్, కాలేజీలు కూడా నడుపుకునే ప్రయత్నానికి శ్రీకారం చుడుతుందని తెలియజేస్తున్నాను. ఇవ్వాళ ఈ మాత్రమైనా వెల్ఫేర్ ఆక్టివిటిస్ కొనసాగినవి కాబట్టే అంతో ఇంతో గిరిజన బిడ్డలు ఐఏఎస్, ఐపిఎస్, గొప్పగొప్ప ఆఫీసర్స్‌లు మనకు ఢిల్లీలో కనబడుతారు. తప్పకుండా దానిని మరింత పరిపుష్టి చేయడానికి తెలంగాణా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మీ ద్వారా సభ్యులకు విన్నవిస్తున్నాను.

బిసి వెల్ఫేర్ సబ్బండ వర్ణాల సమాహారం. నాకు తెలిసి ఈ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్‌లో కానీ సమగ్రంగా బిసిల జనాభ తెలియదు. 1931 లెక్కల ప్రకారమే ఈ రోజు బిసిల జనాభ గురించి మాట్లాడుకుంటున్నాము. కానీ, ఇప్పటికి శాస్త్రీయంగా బిసిల జనాభాకు సంబంధించిన లెక్కలు లేవు. సమగ్రసర్వే ఆధారంగా 90-95శాతం గణంకాలు వచ్చే అవకాశం ఉన్నది. ఇప్పటివరకు ఉన్న లెక్కల ప్రకారం సుమారు 51శాతం బిసిల జనాభ ఉన్నట్లుగా తెలుస్తుంది.

ఈ రోజు ఏవిధంగా అయితే ఎస్‌సిల కోసం ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల చొప్పున 5 సంవత్సరములకు రూ.25వేలకోట్లు ఖర్చు చేయాలని పంచవర్ష ప్రణాళికలో చెప్పామో అదేవిధంగా తెలంగాణా రాష్ట్రసమితి బీసిల రిక్రియేషన్ కోసం, ఎడ్యుకేషన్ కోసం, అన్నింటిని కలుపుకుంటే సంవత్సరానికి రూ.10వేలకోట్ల చొప్పున 5సంవత్సరాలకు గాను రూ.50వేలకోట్లు ఖర్చుచేయాలని మానిఫెస్టోలో ఆనాడు వ్రాసుకోవడం జరిగింది. అందులో అనుమానం అవసరం లేదు. ఇంత చెబుతున్నారు కానీ, కేటాయింపులు మాత్రం దాదాపు రూ.2000కోట్లకు పైచిలుకు మాత్రమే కేటాయించారని చెప్పడం జరిగింది, అదీ వాస్తవమే. ఈ విషయమై మా పార్టీలో చర్చ జరిగింది, మా మంత్రి వర్గంతో కూడా మాట్లాడిన తరువాత. ఎస్‌సి, ఎస్‌టిల వెల్ఫేర్ విషయంలో చర్చ జరిగిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంకా బిసిల విషయంలో ఇంకా సమగ్రత రాలేదు. కాబట్టి మరల వచ్చే బడ్జెట్ కూడా ఫిబ్రవరిలోనే ఉన్నది, ఒకటిరెండు నెలలకు అయ్యేదేమున్నది. బిసిల విషయంలో మనం ఏమిచేసిన, ఏదైనా ప్రకటించినా, ఏదైనా నిర్ణయం చేసిన న్యాయబద్ధంగా, హర్షించే విధంగా, అమలయ్యే విధంగా ఉండాలి. కానీ, మాటలకోసమో, గొప్పతనం కోసమో చేయవద్దని, వచ్చే ఫిబ్రవరి వరకు గొప్ప బడ్జెట్‌ను రూపొందించుకుందామని, నిన్ను నియమించిందే దానికొరకు కదా, ఇప్పటివరకు ఈ విధంగా ఉండనివ్వమని ముఖ్యమంత్రి గారు నాతో స్వయంగా చెప్పడం జరిగింది. ఉన్నంతలో కార్పోరేషన్‌ల కోసం కొద్దిగా కేటాయింపులు చేయడం జరిగింది. దీనిలో ఎక్కువ భాగం ఫీజులకోసం ఖర్చవుతుంది.

ఎస్‌సి, ఎస్‌టి లకు ఏవిధంగా అయితే ఇంజనీరింగ్, మెడిసిన్, ఎమ్‌సిఏ, ఎమ్‌బిఏ, పి.జి. కోర్సుల్లో ట్యూషన్‌ఫీజు, మెయింటనెన్స్ ఏ విధంగా అయితే ఇస్తున్నామో, ఆ విధంగా బిసి విద్యార్థులకు అందరికి కూడా ఇచ్చుకుంటున్నాము. ఆ విధంగా ఇస్తున్నాము కాబట్టే బిసి విద్యార్థులు ఆమాత్రమైనా చదువుకోగల్గుతున్నారు. అదేవిధంగా బ్యాంకు రుణాల విషయంలో, బీసిల కుల వృత్తుల విషయంలో కుల వృత్తులను మోడరన్ టెక్నాలజీతో అనుసంధానించడంలో జాప్యం జరగడం గుర్తించడం జరిగింది. కుల వృత్తులను అటిపెట్టుకోవాలని ఎవరు కోరుకోవడం లేదు. ఇది వెనకడుగే కావచ్చు. కానీ, ఈ రోజు కుల వృత్తుల వారు చేసుకోవడానికివేరే పనులు లేకపోతే వారి కుల వృత్తులనే చేసుకోవడం ఇప్పటివరకు చూస్తూనే ఉన్నాము. రజకులు కావచ్చు, వడ్డెరలు కావచ్చు, నాయి బ్రాహ్మణులు కావచ్చు అనేక వర్గాల వారందరూ కూడా వారి కులవృత్తులనే ఆధారం చేసుకొని జీవిస్తున్నారు. జీవించాలని లేకున్నప్పటికి కూడా, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆ వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. నాయిబ్రాహ్మణుల విషయంలో క్షౌరశాలలు రిలయన్స్ ఆధ్వర్యంలో పెట్టే పరిస్థితి వస్తే, వాళ్లకు బువ్వ పోతుంటే, వారి ఉపాధిని గుంజుకునే పరిస్థితి ఉన్నదని ఆనాడు మా ఉద్యమ నేత కేసీఆర్ గారు పార్టీలో నిర్ణయం తీసుకొని, ఇక్కడ కూడా మమ్ముల్ని బ్రతకనీయరా? ఇది కూడాపరాయివాళ్లకు ఇస్తరా? అని ఆనాడు కేసీఆర్ గారు టిఆర్ఎస్ తరుపున ఉద్యమించిన సందర్భాన్ని కూడా చూశాము.

మా వాళ్లు బంగారంలో పనిలో దిట్టగా బ్రతికినవాళ్లుండేవారు కానీ, నేడా కులవృత్తులన్ని కూడా నాశనం కావడం జరిగింది. ఒకనాడు కొలిమి దగ్గర గంటసేపు నిలబడితే కానీ కొడువలి సర్పించుకొని వచ్చేది, నాగలి అమరియ్యాలంటే ఒకగంటో, రెండు గంటల సమయం పట్టేది. కానీ, నేడు అలాంటి కులవృత్తులన్ని కూడా కునారిల్లి పోతున్నాయని స్పీకర్ గారు కూడా నాతోస్వయంగా చెప్పడం జరిగింది. ఏ తేజాబ్‌తోటి బంగారాన్ని మెరుగు పెడుతారో అదే తేజాబ్‌ని మింగి ఎందరో స్వర్ణకారుల కుటుంబాలు మరణించిన సందర్భాలు కోకల్లలు. ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఆ మరణాలు చూసి చలించి పోయి, వీళ్ల బ్రతుకులు ఇంత దుర్భరంగా ఉన్నాయి, వీరు బ్రతుకులు మారాలని ఆనాడే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ కులలాన్నింటికి కూడా ఈ రోజు పెట్టినటువంటి డబ్బులు చాలా తక్కువే కావచ్చు. కానీ, మా ముఖ్యముంత్రిగారు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణానికైన ఒక అడుగుతోనే ప్రారంభిస్తామని చెబుతారో అదేవిధంగా ఈ ప్రయాణంలో, బీసిలో వెల్ఫేర్ విషయం కోసం తీసుకున్న ఈ నిర్ణయంలో, బీసి ల కోసం చేస్తున్న ఈ ప్రయత్నంలో కొంత తక్కువైనప్పటికి కూడా తప్పకుండా బిసిల విషయంలో ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను. గతంలో కూడా బీసి కార్పోరేషన్, ఇతరత్ర కార్పోరేషన్‌ల విషయంలో చైర్మెన్, చైర్‌లకొరకు, కార్ల కొరకే పరిమితమైందే తప్పా, ఎవరు కూడా ఆ కులాల్లోని, ఆ వర్గాల్లోని ప్రజల కష్టాలను తీర్చిన పాపాన పోలేదు, ఆ మాత్రం ఇవ్వడమే గొప్ప అనుకున్నారు. కానీ, ఈ రోజు ఆ ఒరవడి ఉండొద్దనేదే మా ప్రయత్నం. మెకానికల్‌గా అలాంటి భావన ఉండొద్దనేదే మా భావన.

గౌరవ లక్ష్మణ్ గారు అడిగినప్పుడు బీసి ఎమ్మెల్యేలను అందరిని కలుపుకొని సమావేశాను ఏర్పరుచుకొని ఒక నిర్ణయం తీసుకొనే అవకాశం ఉన్నదని ముఖ్యమంత్రిగారు తెలియజేశారు. ఈ శాఖ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరే ఉన్నది. ఈ రోజు కొన్ని బిసిల కులాలు మమ్ముల్ని ఎస్‌సిలోకి మార్చండి, ఎస్‌టిలోకి మార్చండి, మేము ఆ రాష్ట్రంలో ఎస్‌సిలుగా ఉన్నాము, ఆ రాష్ట్రంలో ఎస్‌టిలుగా ఉన్నామనే

డిమాండ్‌లు అనేకం ఉన్నాయి. అలాంటి వాటిని మేము కూడా వందల సార్లు అటెస్ట్ చేసాచ్చాము. ముదిరాజ్‌ల విషయంలో బంటు, గంగపుత్రులు, బెస్తా కానివ్వండి ఏ పేరుతోపిలిచినప్పటికి కూడా వారివృత్తి మాత్రం చేపలు పట్టుకొని జీవించడమే. ఒకే కులం, వృత్తి అయినప్పటికి మమ్మల్ని వేరు వేరుగా ఎందుకు చూస్తున్నారని అడిగితే మేం వాళ్లకు అండగా ఉండి ప్రభుత్వాన్ని అడిగితే 2008లో ఆనాటి ప్రభుత్వం వాళ్లను బీసీ-డి నుంచి బీసీ-ఏకు మారుస్తూ ప్రకటన చేయడమే కాకుండా, జి.ఓ. కూడా ఇవ్వడం జరిగింది, ఒకసంవత్సరం వరకు అమలు కూడా జరిగింది. అనేక మంది ప్రజలు వచ్చి మమ్మల్ని అభినందించడం కూడా జరిగింది. మీ పుణ్యాన బీసీ-డి నుంచి బీసీ-ఏకు వస్తే చాలా మంది ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తయారయ్యారు. రానున్న 10,15 సంవత్సరాల్లో గొప్పగా తయారవుతామని వాళ్లు చెప్పడం జరిగింది. ఈ విషయంపై సుప్రీం కోర్టులో కేసు ఉన్నది. బీసి కమీషన్ వచ్చిన తరువాత ఈ కేసు పూర్వాపరాలపై విచారణ చేసి ఆ విషయమై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను. అదే విధంగా సగరుల విషయం.

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్‌గారు ఏమైనా సందేహాలుంటే క్లారిఫికేషన్‌లో అడగండి. మంత్రిగారు కంప్లీట్ చేస్తారు.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు రెండు విషయాలు మాట్లాడారు. నేను బడ్జెట్ విషయంలో బిసిల వెల్ఫేర్ విషయంలో మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు స్వయంగా రెండు విషయాలు స్పష్టంగా చెప్పారు. ఒకటి బలహీన వర్గాలకు, ఈబీసిలకు కళ్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపచేయాలని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు అదొక్కటే కాదు, ఈ వర్గాలవారెందుకు విద్యకు దూరంగా ఉంటున్నారనేది లోతుగా చర్చించాలి. ఏవిధంగానైన తెలంగాణాలో ఈ అసమానతలను దూరం చేయడానికి ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోగానే బీసి మేధావులతోను, బీసి సంఘాలతోను, బీసి ఎమ్మెల్యేలతో చర్చిస్తామని చెప్పడం జరిగింది. ఆర్థిక మంత్రి గారూ సమావేశాలు ఇంకా కేవలం 4రోజులు మాత్రమే ఉన్నాయి. ఈ విషయమై నాకెటువంటి సూచన రాలేదు, బీసి సంఘాలకు చెప్పిన దాఖలాలు కూడా లేవు. నేను ఉన్నత విద్య గురించి మాట్లాడినప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి విద్యావంతులను ఇక్కడికే రప్పించి ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటుచేస్తామని స్వయంగా చెప్పారు. ఈ సభలో చెప్పిన విషయాలు అమలుకు నోచుకుంటున్నాయా, లేదా? 29వ తేదీన ఈ సభను పూర్తిచేస్తున్నాము, ఇంకా 4 రోజుల సమయం ఉన్నది, ఇప్పటికైనా అలాంటి నిర్ణయమైతే ఆర్థికమంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

రెండవ విషయం బీసి-డి నుంచి ముదిరాజ్‌లో ఉన్నటువంటి మత్స్యకారుల విషయంలో లేదా మిగతా కొన్ని కులాలు, సంఘాలు అడుగుతున్న విషయంలో ఈ రోజు ఆ విషయం కోర్టు పరిధిలో ఉన్నది, కావున సబ్ జుడీస్ అవుతుందని చెబుతున్నారు. ఆ విషయంలో బీసి కమీషన్ వేసేదాక ఆగకుండా ప్రభుత్వమే ఇంప్లీడ్ అయి, గత ప్రభుత్వం ఏ విధంగా న్యాయమని భావించిందో ఈ రోజు మీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, ఆ విషయంలో ఎందుకు ముందుకు పోవడం లేదు. బీసి కమీషన్ ఏర్పాటయ్యే వరకు ఆలోచిస్తారా? ఈ రెండు విషయాలపై ఆర్థికమంత్రి గారు స్పష్టమైన జవాబు ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఈ విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రిగారితోమాట్లాడం జరిగింది. బిసి ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఏం చేయాలనే నిర్ణయం తీసుకొనే అవకాశం ఈ సమావేశాల్లోనే ఉంటుందని భావిస్తున్నాను. తప్పకుండా మీటింగ్ అవుతది, ఆ సమావేశంలో మీ సూచనలు, సలహాలను తప్పకుండా తీసుకుంటాము. బీసి -డి నుంచి బీసి -ఏ విషయం మరియు ఇతర విషయాలపైన మీరు సూచనలు చేయండి, తప్పకుండా సమావేశం సందర్భంలో మాట్లాడుకుందాం. వాళ్ల లోన్స్ విషయంలో కావచ్చు, వాళ్ల ఫెడరేషన్ విషయంలో, వృత్తుల విషయంలో కావచ్చు, ఎక్కడ కూడా అంత ఎఫెక్టివ్‌గా లేదు. దీంట్లో భాగంగా బ్యాంక్‌లకు కొంత విశ్వాసం కలిగించి, మధ్యవర్తిగా ఉండేలా, ఈ స్కీములు కూడా ఇం ప్రాక్టికల్‌గా ఉన్నాయి. ఒక కుటుంబం బ్రతకడానికి కావల్సిన పద్ధతేదైతే ఉన్నదో అది లేకుండా ఉన్నది. కావున, ఆ విషయంలో కూడా ప్రభుత్వం ఒక కొత్తదనాన్ని, కొత్త పద్ధతిని తెచ్చే ఆస్కారం ఉన్నది.

**3.15 మ.** వృత్తుల గురించి చెప్పాలంటే చాలా సేపు చెప్పవచ్చు. చేనేత కార్మికుల విషయం మీకు కూడా తెలుసు. గత ప్రభుత్వ హయాంలో భూదాన్ పోచంపల్లిలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే అప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోకపోతే టిఆర్ఎస్ పార్టీ బిచ్చం ఎత్తి ఐదు మందికి రూ.50వేలు చొప్పున ఇవ్వడం జరిగింది.

జీవన్ రెడ్డిగారు కరీంనగర్ జిల్లాకు చెందిన వారు. ఆ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ ఒక బహిరంగ సభ ఏర్పాటు చేస్తే సిరిసిల్ల కార్మికులు వచ్చి సిరిసిల్లలో జరుగుతున్న ఆత్మహత్యలు ఆపరా అని అడిగితే,

కెసిఆర్‌గారు ఉద్యమనేతగా రూ.50 లక్షలతో ఒక ఫండ్ ఏర్పాటు చేయాలని చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆపాలని చూశారని మీకు గుర్తు చేస్తున్నాను. అటువంటి పరిస్థితులున్నప్పుడు టిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాబట్టి వారి రుణాలను మాఫీ చేశారు. అలాగే పవర్‌లూమ్ కార్మికుల రుణాలను కూడా మాఫీ చేయబోతున్నాము. ఆ విషయం ఇప్పటికే ప్రకటించాము. అందుకే బడ్జెట్‌లో కూడా పెట్టుకున్నాము. కల్లు గీత కార్మికుల వృత్తిని ప్రక్కకు పెడితే మరల మేము వచ్చిన తరువాత ఆ వృత్తిని పునరుద్ధరించడం జరిగింది. తెలంగాణా ఉద్యమంలో అన్ని కులాల వారు పాల్గొన్నారు. వారంతా తెలంగాణా రాష్ట్రం వస్తే మా బాధలు పోతాయి అని వారంతా ఉద్యమం చేశారు. కాబట్టి వారి రుణం తీర్చు కోవాలి. ఆ వర్గ ప్రజలను ఆదుకోవాలని టిఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేస్తున్నాను.

హౌసింగ్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం సగటున రూ.894.35 కోట్లు ఖర్చు పెట్టింది. ఆనాడు ఇందిరమ్మ కార్యక్రమం పేరిట తొమ్మిది కార్యక్రమాలు అమలు చేశారు. గుడిసెలు లేని గ్రామాల నిర్మాణమే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. అది శ్యాచురేషన్ మోడ్‌కు తీసుకు రావాలని చెప్పిన మాట వాస్తవం . అందులో కొన్ని అవకతవకలు జరిగాయని చాలా మంది చెప్పారు. మేము కూడా దాని మీద సిబిసిఐడి ఎంక్వైరీ వేశాము. ఆ రిపోర్టు ఇంకా రాలేదు. పని చేస్తున్న ఉద్యోగుల మీద కక్ష కాదు. వెల్ఫేర్ యాక్టివిటీస్ చేసేటప్పుడు పైసలు దండుకునే ప్రయత్నం చేస్తే చరిత్ర క్షమించదు. అందుకే సిబిసిఐడి ఎంక్వైరీ వేయడం జరిగింది. హౌసింగ్‌కు సంబంధించి బడ్జెట్‌లో రూ.1041 కోట్లు మాత్రమే పెట్టుకున్నాము. ఆల్‌రెడీ జరుగుతున్న పనుల కోసం రూ.781 కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నాము. ఈ సంవత్సరం ఇంకా రెండు నెలలు ఉంది. ఫిబ్రవరిలో కొత్త బడ్జెట్ రాబోతుంది. శాంపుల్‌గా ఈ సంవత్సరం కొంత పని చేయాలని కొంత డబ్బులు మాత్రమే కేటాయించడం జరిగింది.

నిన్న ఐడిహెచ్ కాలనీ కార్యక్రమానికి శ్రీనివాస్ యాదవ్‌గారు ముఖ్యమంత్రిగారిని పిలిస్తే వెళ్లడం జరిగింది. ఆ బస్తీని చూసి ముఖ్యమంత్రిగారు చలించిపోయారు. ఆ బస్తీని బాగు చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించుకున్నారు. అలాగే హైదరాబాద్‌ని స్లమ్‌లేని సిటీగా చేయాలని భావించారు. ఎస్‌సిలకు ఎస్‌సి వెల్ఫేర్ ద్వారా, ఎస్‌టిలకు ఎస్‌టి వెల్ఫేర్ ద్వారా ఇళ్లు కేటాయిస్తున్నాము. బడ్జెట్‌లో 386 ఇళ్లకు బడ్జెట్‌లో శాంక్షన్ చేసుకున్నాము. అందులో ఎస్‌టిపి, టిఎస్‌పి పోను మిగతా డబ్బు రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో అలకేట్ చేయడం జరిగిందని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

జిహెచ్ఎంసి పరిధిలో రాజీవ్ గృహకల్ప గురించి అడిగారు. రాజీవ్ గృహకల్పకు సంబంధించి 1,02,866 దరఖాస్తులు వచ్చాయి. అందులో 44,936 మంది డబ్బులు కట్టారు. ఇప్పటివరకు 78,786 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. వాటిలో 61, 863 ఇళ్లు మాత్రమే పూర్తి చేయబడ్డాయి. 74726 మందికి అలకేట్ చేయడం జరిగింది. మీరు ఇళ్లు ఇస్తారా, లేదా అని విమర్శ చేశారు. అది తప్పు అని తెలియ చేస్తున్నాను. కులంతో సంబంధ లేకుండా ఇల్లు లేని వారికి రెండు బెడ్‌రూమ్స్, ఒక హాల్, ఒక కిచెన్‌తో కూడిన ఇంటిని కట్టించి ఇవ్వాలనేది ప్రభుత్వ సంకల్పం . డబ్బులు ఎంత అనేది కాదు. నా చిన్నతనంలో ఇల్లు కడితే, కాలితో తంతే గోడ కూలి పోయేది. లేదా ఒకటి రెండు సంవత్సరాలలో చెదలు పట్టే పరిస్థితి ఉంటుంది. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు టార్గెట్ రీచ్ కాలేకపోయారు. నిజంగా గుడిసెలున్న వారు ఇళ్లు కట్టుకోలేరు. డబ్బులున్న వారికే అప్పు పుడుతుంది. వాళ్లు మాత్రమే ఇల్లు కట్టుకోగలరు. రాబోయే కాలంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం మూడున్నర లక్షలతో ఈ సంవత్సరం టేకప్ చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతుంది.

ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు సంబంధించి రకరకాల విమర్శలు చేశారు. ఈ శాఖను సమీక్షించిన ముఖ్యమంత్రి ఇంతవరకూ ఎవరూ లేరు. ఈ శాఖ గురించి ఒక రోజంతా చర్చ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సగం మందికి మాత్రమే అమృత హస్తం పథకం క్రింద ఎగ్స్, మిల్క్ ఇచ్చేవారు. అంగన్‌వాడీ సెంటర్సులో ఎన్ని లక్షల మంది ఉన్నారో వారందరికీ ఎగ్స్, మిల్క్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 35973 సెంటర్సుకు పూర్తి స్థాయిలో ఇవ్వబోతున్నాము. గతంలో తల్లులకు సగం మందికి మాత్రమే ఎగ్స్ ఇచ్చేవారు. ఇప్పుడు నెల రోజులకు సరిపడా రోజుకు ఒక ఎగ్ చొప్పున ఇవ్వాలని నిర్ణయించుకున్నాము.

గతంలో ఏడు నెలల పాప నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు నెలకు 8 ఎగ్స్ మాత్రమే ఇచ్చేవారు. కాని మా ప్రభుత్వం మాత్రం రోజుకు ఒక ఎగ్ చొప్పున ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఎగ్స్‌లో ప్రొటీన్స్, మినరల్స్ బాగా ఉంటాయి. కాబట్టి పిల్లలకు ఎదిగే వయస్సులో ఎగ్స్ ఇస్తేనే బలంగా ఎదుగుతారు. పాన్ పరాగ్ కంటే తక్కువ రేటు ఉంది. మరియు మూడు సంవత్సరాల వయస్సు నుండి 16 సంవత్సరాల వయస్సు వరకు నెలకు 16 ఎగ్స్ ఇచ్చే వాళ్లము. వాళ్లకు కూడా రోజుకు ఒక ఎగ్ చొప్పున నెలకు సరిపడా ఎగ్స్ ఇవ్వాలని చూస్తున్నాము. బడ్జెట్‌లో దీని కోసం రూ.221 కోట్లు కేటాయించమంటే ప్రభుత్వం ఏ దిశగా ఆలోచన చేస్తుందో ఒకసారి

ఆలోచన చేసుకోవాలని కోరుతున్నాను. చాలా మంది పిల్లలు కనీస పోషక విలువలు అందక అంగ వికలురు అవుతున్నారని, కొంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారని, కొంతమంది అర్ధాంతరంగా చనిపోతున్నారని ప్రభుత్వం మానవీయ కోణంతో ఆలోచించి ఈ డెసిషన్ తీసుకున్నది.

వికలాంగులకు రూ.500లు పెన్షన్ ఉంటే రూ.1500లకు పెంచిన చరిత్ర ఎప్పుడూ లేదు. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలకు మా ప్రభుత్వం ఆ కార్యక్రమాలను పరిపుష్టం చేసి ముందుకు తీసుకువెళుతుంది. అనాథ శరణాలయాలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తాము. పిల్లలు లేని వృద్ధులకు కూడా సెంటర్సు ఉన్నాయి. వాటిని కూడా పరిపుష్టం చేస్తాము.

అక్బర్‌గారు మాట్లాడుతూ బడ్జెట్ రాజావారి గానకచేరిలాగా ఉందని అన్నారు. అవగాహన ఉన్నవారు అలా అంటే బాగుండదు. తెలంగాణా ఉద్యమం కాలంలో 26 మంది ఎమ్ఎల్ఏలకు పది మంది గెలిచారని ఇంకెక్కడి తెలంగాణా అని గేలి చేసి మాట్లాడారు. నాయిని నర్సింహారెడ్డిగారు ఇంక ఏమి చేస్తామన్నా అని ఏడ్చిన సందర్భం ఉంది ఈ ఉద్యమం జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక పాట వ్రాశారు.

3.30 మ. అలాంటి సందర్భాలు ఉత్పన్నమైనప్పుడు ప్రజలకు ధైర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆ పాట రాసారు. 1952 పోరాటం విఫలమయ్యింది, 1969 పోరాటం విఫలమయ్యింది. ఇంక తెలంగాణ రాదు, అయిపోయింది అన్న సందర్భంలో ప్రజానీకానికి విశ్వాసం కల్గించాలని స్వయంగా ఆ పాట రాసారు. మా మిత్రుడు అక్బరుద్దీన్ గారు, నేను పక్క పక్క సీట్లలో కూర్చునే వాళ్లం. వారు అప్పుడు కూడా గంటల తరబడి ఉపన్యాసం ఇచ్చేవారు. ఏ సమస్య పరిష్కారం కానప్పుడు ఉపన్యాసం ఎందుకిస్తున్నారో అని నేను అనుకునేవాడిని. వారి ఆవేదనలో అర్థం ఉందని నేను భావిస్తున్నాను. పది సంవత్సరాల కాలం పాటూ ఇవే సమస్యలను చర్చించినప్పటికీ అవి పరిష్కారం కాలేదు. ఆ విధంగా కాలేదు కాబట్టి, ఆ అనుభవాలు కళ్లముందు ఉన్నాయి కాబట్టి ఈ ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కరిస్తుందా అనే భావంతో వారు మాట్లాడవచ్చు. తప్పు లేదు. కాని, ఒక పెద్ద మనిషి ఒక మాట అన్నాడు. అడగకుండా వచ్చేది నీళ్ల లాంటివి, అడిగితే వచ్చేది పాల లాంటిది, పోరాడితే వచ్చేది రక్తం లాంటిది అన్నాడు. మీరు అడగకుండానే, మీరు కోరకుండానే, ఉద్యమ పార్టీగా, ప్రజల జీవితాలతో మమేకమైన పార్టీగా, ప్రజా సమస్యలను అర్థం చేసుకున్న పార్టీగా టిఆర్ఎస్ పార్టీ వచ్చింది. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని అనుకున్నాము కాబట్టి మంచి నిర్ణయాలు తీసుకొని ముందుకెళ్తున్నాము. మీరు గానకచేరి అంటుంటే ఎంతో బాధ అనిపించింది. 14 సంవత్సరాల చరిత్రను అవగాహన చేసుకుంటే, మమ్మల్ని తప్పుపట్టరని మనవిచేస్తున్నాను. అంత కమిట్‌మెంట్‌తో మేము పనిచేస్తున్నాము. మైనారిటీల విషయంలో వారు చెప్పింది కరెక్ట్. పది సంవత్సరాలు పోట్లాడినా పక్కనే ఉన్న ఆఫీసుల్లో స్టాఫ్‌ను ఏర్పాటు చేయలేకపోయాము, దుఖాన్, మకాన్‌ను అమలుచేయలేకపోయాము, ఓల్డ్‌సిటీలో నివసిస్తున్న ప్రజల బతుకులు బాగుపరచలేకపోయాము. దుబాయి బతుకులు పోలేదు, వారి బతుకులు ఇరాని హోటళ్లలో కప్పులు కడిగే బతుకులుగానే ఉన్నాయి. అది నిజం అధ్యక్షా. ఆ వ్యత్యాసం ఉండకూడదని సచార్ కమిటీ రిపోర్ట్‌ను అమలుచేయాలని కోరాము. నేను ఈ సభలో కూడా ప్రస్తావించాను. కరీంనగర్ జిల్లాలో మూడు, నాలుగు సార్లు టెంట్లు వేసి సచార్ కమిటీ రిపోర్ట్‌ను అమలుచేయాలని కోరాము. దేశానికి మైనారిటీల పరిస్థితి ఏ విధంగా ఉందో అవగతమయ్యింది. మూడు కమిటీలు వేసినప్పటికీ, కమిటీ రికమండేషన్స్ అమలు కాని మాట వాస్తవం. కాబట్టే ఈ బాధలు ప్రస్తావించే పరిస్థితి వచ్చింది. మేము వారికి నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తున్నాము. మా సంకల్పాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేయడం ఎవరికి క్షేమమని అడగదలచుకున్నాను. గ్రామాలలో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో మనకు తెలుసు. ఈ మాట మాట్లాడితే గుండెకు గుచ్చుకుంటుంది అని చాలా మంది అంటారు. మా ముఖ్యమంత్రి గారికి గుండెకు గుచ్చుకోదు, బ్రెయిన్‌కి గుచ్చుకుంటుంది. వారు ఎలా స్పందిస్తారో మాకు తెలుసు. వారితో ఉన్న అనుబంధంతో నేను ఈ మాటను చెబుతున్నాను. మీరు మాట్లాడిన మాటలు గుండెకు గుచ్చుకోవు, బ్రెయిన్‌కి గుచ్చుకుంటాయి. ఇప్పటికీ ముఖ్యమంత్రి గారు నిద్రపోవడం లేదు. 14 సంవత్సరాలు ఆయన నిద్రపోలేదు. 12 గంటలు, 24 గంటలు, 72 గంటలు చర్చలు చేసి, అక్కడే ముఖం కడుక్కొని, అక్కడే స్నానాలు చేశారు. ప్రభుత్వంలోకి వచ్చాకా అయినా మొహాలు కొంచెం తెల్లబడతాయి అనుకున్నాము. కాని ప్రభుత్వంలో కూడా భయంతో, భక్తితో పనిచేస్తున్నాము. ఎందుకంటే, మా ముందు గొప్ప కర్తవ్యం ఉంది. మీరు ఎన్ని విమర్శలు చేసినా, టీవీలలో ఎంత చెప్పినా, కేసీఆర్ గారి నాయకత్వంలోనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసించారు. ఆ విషయం మా గుండెల్లో ఉంది. మా ముఖ్యమంత్రి గారు సిగరెట్ బంద్ చేశారు. నేను నిజం చెబుతున్నాను. మీరు ఎన్ని విమర్శలు చేసినప్పటికీ,

ఈ పైసలు ఎక్కడ నుండి వస్తాయని అడిగారు. మనసు ఉంటే మార్గం ఉంటుంది. మాకు విల్ పవర్ ఉంది. ఒక వ్యక్తి మాత్రమే దేశ చరిత్రను, రాష్ట్ర చరిత్రను తిరగ రాసిన విషయాన్ని మనం చూస్తున్నాము. సింగపూర్, చైనా దేశాలు పక్కనే ఉన్నాయి. అధికారానికి దూరం ఎప్పుడవుతామంటే, ప్రజా సంక్షేమాన్ని మరచిపోయిన్నప్పుడు, చెప్పిన మాటలు అమలు చేయనప్పుడు ఆ పరిస్థితి వస్తుంది. ప్రజలు తిరస్కరిస్తారు. ప్రజా సమస్యలు ప్రస్తావించినప్పుడు, వారి సమస్యలను పరిష్కరించినప్పుడు వారు మనల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకునే చరిత్ర, ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉంది. ప్రజలు ఏ ఆశయంతో మాకు అధికారాన్ని కట్టబెట్టారో, ఆ ప్రకారం బంగారు తెలంగాణాను నిర్మించే వరకూ, తెలంగాణ ప్రభుత్వం నిద్రపోదు. కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణా నిర్మాణ ప్రయాణాన్ని కొనసాగిస్తాము. మీరు చేసే విమర్శలకు మేము జడిసే ప్రసక్తే లేదు. మీ విమర్శలను ఏ విధంగా తిప్పికొట్టాలో తెలుసు. ప్రజలను మా వైపు ఏ విధంగా తిప్పుకోవాలో తెలుసు. మా సంకల్పానికి, మా ప్రయత్నానికి ప్రజల ఆశీర్వాదం కావాలి తప్ప మీ ఆశీర్వాదం అక్కరలేదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. భూమి లేని నిరుపేద దళితులకు మూడెకరాల భూమిని ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు, చాలా సంతోషం. 15 లక్షల ఎకరాల భూమికి సంబంధించి పేద దళితులకు గతంలో పట్టాలివ్వడం జరిగింది. పట్టాలిచ్చినప్పటికీ భూమి వారి ఆధీనంలో లేదు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : మంత్రి గారు సమాచారం లేదంటున్నారు. మీరు అధికారంలో ఉన్నారు. మీరు ఫోన్ చేసి డీటెయిల్స్ తెప్పించుకోవచ్చు. క్లారిఫికేషన్స్ లోపల మీరు క్లారిఫై చెయ్యవచ్చు. సుమారు 33 లక్షల ఎకరాలు ఇప్పటివరకూ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు పంచారు. ఆ భూమి అన్యాక్రాంతమయి ఉంటే, విచారణ జరిపి వారికి ఇవ్వొచ్చు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, దాదాపు ముప్పై లక్షల ఎకరాల భూమికి సంబంధించి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆ భూమిని వారు సాగులోకి తేవాలి. మూడెకరాల భూమిని దళితులకు కొనుగోలు చేసి ఇవ్వడం జరుగుతుందని, దానిని వ్యవసాయ యోగ్యంగా తీర్చిదిద్దుతామని చెప్పడం జరిగింది. Government is continuous body. ఏ ప్రభుత్వం పంచినా, ముప్పై లక్షల ఎకరాలంటే సాధారణ విషయం కాదు. ఆ ముప్పై లక్షల ఎకరాలకు సంబంధించి దళితులకు పట్టాలిచ్చి, ఆ భూమిని సాగులోకి తెచ్చే విధంగా మీరు కార్యక్రమాన్ని చేపట్టినట్లయితే దాదాపు పది లక్షల కుటుంబాలు స్థిరపడతాయి. బలహీన వర్గాలకు సంబంధించి కులవృత్తులు కనుమరుగవుతున్నాయి. కులవృత్తులకు సంబంధించి ప్రోత్సాహకాలు తగ్గిపోతున్నాయి. వారు పట్టణాలకు వలస వస్తున్నారు. స్వర్ణకారులు, వడ్రంగి, కమ్మరి, నాయి బ్రాహ్మణులు, రజకులు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఆధునిక పరిజ్ఞానంతో, మెకనైజ్డ్ పరికరాలతో కులవృత్తులు పట్టణాలలో జీవనం సాగిస్తున్నారు. చేనేత వర్గాలకు యాభై శాతం విద్యుత్ రాయితీని అందిస్తున్నారు. ఎవరైతే కులవృత్తులపై ఆధారపడి, పట్టణాలలో జీవనం కొనసాగిస్తున్నారో, ఆర్థికంగా వారికి, ప్రత్యక్షంగా, ప్రోత్సాహం కల్పించే విధంగా అవకాశం కల్పిస్తే బాగుంటుంది. స్వర్ణకారులు, వడ్రంగి, నాయిబ్రాహ్మలు కరెంట్‌తో పనిచేస్తున్నారు. రజకులకు మీరు యాభై శాతం విద్యుత్ రాయితీని అందిస్తే బాగుంటుంది. పరిశ్రమలకు ప్రోత్సాహకంగా భూమి, విద్యుత్, నీటిని అందిస్తున్నాము. కుల వృత్తుల పై ఆధారపడిన వారందరికీ యాభై శాతం విద్యుత్ రాయితీ అందిస్తే వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. గతంలో ఉన్న ఫెడరేషన్స్‌ని పునరుద్ధరించి, వాటికి కావలసిన నిధులు కేటాయించాలి. "ముదిరాజ్"కు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. వారిని బిసి (డి) నుండి బిసి(ఎ)గా మార్చే ప్రక్రియకి సంబంధించి అప్పుడు జానారెడ్డి గారు, మేము అందరం కేబినెట్‌లో చర్చించాము. బిసి కమీషన్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకొని, వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని దృష్టిలో ఉంచుకొని వారిని బిసి (ఎ) గా మార్చడం జరిగింది. సుప్రీం కోర్టు కేసు వివరాలను తెప్పించుకోండి. మీరు ఏ విధంగా స్టేని వెకేట్ చేయిస్తారు? వారు చెట్లు, పుట్టలు పట్టుకొని పండ్లు, కాయగూరలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారు. గంగపుత్రులు, ముదిరాజ్‌లు ఒకే విధమైన వృత్తిని చేస్తున్నారు. బిసీలలో కలిపేటప్పుడు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ముదిరాజ్‌లను దృష్టిలో పెట్టుకొని, అందరూ ఈ విధంగానే ఉంటారని వారిని బిసి (డి) లో కలిపారనుకుంట.

**3.45 ము.** కానీ వాస్తవం వేరు. దయచేసి ముదిరాజులను బి.సి(a) కేటగిరీకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

మహిళా సంక్షేమానికి సంబంధించి గతంలో పావలా వడ్డీ ఉండేది. ఇప్పుడు అది ఉచిత వడ్డీకి వచ్చింది. మహిళా సంక్షేమానికి

సంబంధించి నిధుల కొరతలేదనే భావనను మీరు వ్యక్తం చేస్తున్నారు. నేను ఈరోజు కూడా తెలుసుకున్నాను, మా జగిత్యాల మునిసిపాలిటీలోగానీ, మండలంలోగానీ గత ఆరు మాసాల నుంచి ఉచిత వడ్డీకి సంబంధించి నిధులు విడుదల కాలేదు. మహిళా సంఘాలు బ్యాంకులకు వడ్డీని కడుతున్నాయి. మహిళా సంఘాలు బ్యాంకులకు వడ్డీ కట్టిన తర్వాత మాత్రమే ప్రభుత్వం తిరిగి నిధులు విడుదల చేస్తే ఆ తరువాత బ్యాంకులు ఆ వడ్డీ మొత్తాన్ని మహిళా సంఘాలకు విడుదల చేయడం జరుగుతుంది. కాబట్టి ఆ ఉచిత వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేయాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బంగారుతల్లి పథకానికి సంబంధించి గత ఆరు మాసాల నుంచి నమోదు చేసుకున్న తల్లులు ఎవరైతే ఉన్నారో వారికి ప్రసూతి ఆరంభం నుంచి వారికి చెల్లించాల్సిన మొత్తాన్ని అందించడం జరుగుతుంది. కానీ, గత ఆరుమాసాల్లో బంగారుతల్లి పథకానికి సంబంధించి కరీంనగర్ జిల్లాలో ఒక్క రూపాయి కూడా రాలేదు. రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో పరిస్థితి ఎలా ఉందో గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారు పరిశీలిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను.

హౌసింగ్ బిల్లులలో ఎక్కడైనా అవినీతి మరియు పొరపాటు జరిగితే వారిని శిక్షించండి. కానీ, ఏ పాపం చేయనివాడు గత సంవత్సరం నుంచి ఇల్లు కట్టుకుని బిల్లును తీసుకుందామనే లోపు హౌసింగ్‌పై అవినీతి ముద్రపడి, ఇల్లు కట్టుకున్న వారికీ బిల్లు రాకుండా పోతోంది. నేను గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే, నిర్దిష్టకాలవ్యవధిలో వీటిని పూర్తి చేయాలి. మీకు హౌసింగ్ శాఖపై అనుమానం ఉంటే, వేరేశాఖతో పరిశీలన చేయించండి. పెండింగ్ బిల్లులను కనీసం డిసెంబర్ నెలలోగా ఇప్పించగలిగితే ప్రభుత్వంపై విశ్వాసం ఏర్పడడం మరియు వారికి ప్రోత్సాహకరంగా ఉంటుందనే అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను.

మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పారు. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా జోక్యం చేసుకోవడం జరిగింది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు సంబంధించి స్వయం ఉపాధి కార్యక్రమాల అమలులో బ్యాంకర్లు లబ్దిదారుల ఎంపికలోగానీ, స్కీముల గ్రౌండింగ్‌లోగానీ వారు ఎదుర్కొనే ఇబ్బందులను గౌరవ ముఖ్యమంత్రిగారు వాస్తవమని భావించి ఆ బ్యాంకర్లు మరియు శాసనసభ్యులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత ఆరు మాసాల నుంచి ఎస్.సి, ఎస్.టి., బి.సి., మైనారిటీలకు సంబంధించి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీములు గతంలో ఎంపిక చేయబడినవి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలకు సంబంధించి సబ్సిడీ మొత్తం విడుదల కాలేదనే నెపంతో బ్యాంకర్లు వాటి గ్రౌండింగ్‌ను నిలిపివేయడం జరిగింది. కాబట్టి ముందుగా గతంలో ఎంపికచేయబడిన లబ్దిదారులకు ఇచ్చే విధంగా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. దానితోపాటు మెరుగైన రీతిలో బ్యాంకర్ల పాత్రను తగ్గించి నిజమైన లబ్దిదారులను ఎంపికచేసి వారు జీవితంలో స్థిరపడే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టాలని నేను కోరుకుంటున్నాను. దళితులు, బలహీన వర్గాల ప్రోత్సాహానికి సంబంధించి గౌరవ మంత్రి గారు తెలియజేస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, చాలా సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎస్.సి. వర్గీకరణపై ఒక మానవతా ఉద్యమం జరుగుతున్న విషయం మనందరికీ తెలుసు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం దానిని అమలుచేసి, ఆ తరువాత సుప్రీంకోర్టు తీర్పువల్ల ఆగిపోవడం జరిగింది. ఆ తరువాత, కేంద్రప్రభుత్వం వద్ద అనేక దళిత సంఘాలు ముఖ్యంగా శ్రీ మందక్రిష్ణ మాదిగ గారి నాయకత్వంలో వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమంలో కేంద్రప్రభుత్వం ఉషా మెహ్రా కమీషన్‌ను నియమించడం, మన శాసనసభ కూడా దానిపై ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. అందుచేత, ప్రభుత్వం ఒక సామాజిక దృక్పథంతో తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా అయితే అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని సాధించడం జరిగిందో ఎస్.సి. వర్గీకరణ ఉద్యమం కూడా అంతే గొప్పగా జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గమనంలోకి తీసుకుని పెద్దమనసుతో ఈ సమస్యపై దృష్టి పెట్టాలని నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

వాస్తవంగా చెప్పాలంటే, ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ చట్టం వచ్చిన తర్వాత ఇతర వర్గాలు కూడా అసూయపడే విధంగా ప్రచారమైతే జరిగింది. కానీ, అమలు విషయంలో కార్యరూపం దాల్చలేదు. అందుచేత, ఈ ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. శాసనసభ్యులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. ఆ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గౌరవ సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్లలో లబ్దిదారుల ఎంపిక జరిగింది. కొన్ని చోట్ల బి.సి.లు వారియొక్క మార్జిన్ మనీను కూడా బ్యాంకుల్లో డిపాజిట్ చేశారు. మీరు కొన్ని కారణాల వల్ల వాటిని ఆపారు. పోయిన ఆర్థిక సంవత్సరంలో కూడా ఈ వర్గాలకు న్యాయం జరగలేదు. ఈ

ఆర్థిక సంవత్సరం కూడా మరో నాలుగు నెలల్లో ముగుస్తుంది. అందువల్ల తక్షణమే మీరు ఈ సమస్యపై దృష్టిసారించాలి.

ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ అమలు కోసం గతంలో ప్రభుత్వం చట్టం చేసింది. ఎన్నికలు మొదలగు కారణాల వల్ల అది సరిగా అమలు కాలేదు. గతంలో రాజకీయాలకు అతీతంగా ఎస్.సి., ఎస్.టి. శాసనసభ్యులతో ప్రభుత్వం సమావేశం నిర్వహించేది. కాబట్టి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ అమలుపై ఎస్.సి., ఎస్.టి. శాసనసభ్యుల నుంచి సూచనలు తీసుకోవడం కోసం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.

ఇంతకుముందే మంత్రిగారు చెప్పినట్లు మనమంతా గర్వించే విధంగా ఎస్.సి. ఆశ్రమ పాఠశాలలు నడుస్తున్నాయి. ఆ పాఠశాలల్లో సీటు కోసం శాసనసభ్యులు సిఫార్సు చేసినా ఇవ్వకుండా మెరిట్‌ద్వారా ఎంపిక చేయడం, ఉన్నత ప్రమాణాలతో ఆ పాఠశాలలు నడుస్తున్నాయి. ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన తర్వాత ముఖ్యంగా ఎస్.సి. బాలికలు చిన్నవయసులోనే పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల మధ్యలోనే చదువును ఆపివేస్తున్నారు. అందుచేత, డిగ్రీ కళాశాలల స్థాయికి ఆశ్రమ పాఠశాల వ్యవస్థను బాలికల కోసం ఏర్పాటు చేయాలి. ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఖాళీ పోస్టులను భర్తీ చేయడం కోసం ప్రభుత్వం దృష్టి పెట్టాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గౌరవసభ్యులు శ్రీ జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు, ఎవరైతే అర్హత కలిగి ఇంటి నిర్మాణం చేపట్టారో బిల్లులు రాకపోవడం వల్ల చాలామంది వర్షాకాలంలో వానకు తడుస్తూ, చలికాలంలో చలివల్ల ఇబ్బందులు పడుతున్నారు. అర్హత కలిగిన నిరుపేదలు ఎవరైతే ఉన్నారో ఒక నిర్దిష్ట సమయంలోగా వారికి బిల్లులు విడుదల చేయడం కోసం ప్రభుత్వం దృష్టిపెట్టాలని నేను కోరుతున్నాను.

ఖమ్మం జిల్లాలో ఉన్న 39 మండలాల్లో సుమారు 20 మండలాలు షెడ్యూలు ఏరియాలో ఉన్నాయి. అందుచేత, గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఖమ్మం జిల్లాలోనే ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తమరిద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను. అదేవిధంగా, ఎస్.సి.లకు సంబంధించి ఇళ్లస్థలాలు మరియు స్మశాన వాటికలకు సంబంధించిన సమస్య కూడా చాలా తీవ్రంగా ఉంది. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా గతంలో ముందుగానే వాటి కొనుగోలును చేపట్టేవారు. ఇప్పుడు ఆ కొనుగోలు పథకం మధ్యలోనే ఆగిపోయింది. దానిపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. దళితులకు మూడెకరాల భూమి పథకం కోసం ఆగస్టు 15 వ తేదీనాడు పంచిన సమయంలో అధికారులు హడావిడి చేశారు. ప్రస్తుతం ఆ పథకం గురించి క్షేత్రస్థాయిలో ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ పథకాన్ని కూడా తక్షణమే రెవ్యూ చేసి ఆ కార్యక్రమం కూడా ముందుకు పోయే విధంగా చర్యలు చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంగన్‌వాడీ కార్యకర్తలకు సంబంధించి నిన్న, మొన్న రాష్ట్రంలో ఆందోళనలు జరిగాయి. 'ఛలో హైదరాబాద్' పిలుపును కూడా వారు ఇవ్వడం జరిగింది. అంగన్‌వాడీ మరియు ఐ.కె.పి.లకు చెందిన మహిళా సంఘాలను పిలిచి మాట్లాడి గత ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీలు నెరవేరే విధంగా ప్రభుత్వం దృష్టిసారించాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను.

సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి సంబంధించి బడ్జెట్‌లో నిధులను కేటాయించినా క్షేత్రస్థాయిలో సరిగా అమలుకావడం లేదు. 40 శాతానికి పైగా ఎస్.సి, ఎస్.టి. జనాభా నివసించే కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను దశలవారీగా నిర్మించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

ముఖ్యంగా, ఎస్.సి. వర్గీకరణ సమస్యపై ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించబోతోందో తెలియజేయవలసిందిగా నేను మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను. దానిపై మన శాసనసభలో తీర్మానం చేయడం జరిగింది. దానిపై కేంద్రప్రభుత్వం ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించి ఒక నివేదికను పొందడం జరిగింది. వర్గీకరణ సమస్యపై జరుగుతున్న ఉద్యమాన్ని నిరంతరం పొడిగించకుండా ఒక స్పష్టత ఇవ్వడం కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం తప్పకుండా దృష్టిపెట్టాలని నేను తమరిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, I thank the Hon'ble Finance Minister for giving the reply. In fact, he has given a very detailed reply. There are few clarifications which I seek through you from the Hon'ble Finance Minister. First and foremost important thing is, minority scholarships for pre-matric and post matric: The process of acceptance of forms has also not been initiated. I request the Government to please start accepting the application forms for the pre-matric and post matric scholarships. When will the Government start this?

Secondly, as SC, ST and BC students were given training for all competitive exams, Civil Services exams and other exams like Group I, Group II in the training centers, in the recent past, coaching centres have been started for minorities also but they are not really effective. Kindly I request the Government to call the responsible people who are running this centre in Hyderabad and ask them what is the passing percentage? because, in this Budget also, crores of rupees have been allocated for them. I request that for 10th class also some special coaching should be organized not only in Hyderabad but in other district headquarters like Nizambad, Adilabad, etc. This will not only be very helpful for the minority students but will also bring name to the Government.

Thirdly, the Government has been very kind hearted by announcing Rs.1.30 crore and they have also come on record and said that this is not just allocation but this amount would for sure be spent. But, Sir, I would say that there is not much of awareness in Muslim community. So, I have been making a request that the Government should open a Career Guidance Cell in Hyderabad and retired officials of Government from different departments should be deputed in that Career Guidance Cell so that these Officers can guide the Muslim youth as to which profession they should go and they can even update them about the job vacancies saying that bank appointments are there, railway appointments are there, army jobs are coming. Career Guidance Cell Officers can help and guide them in filling the forms etc. (URDU) I appreciate. But, the problem is the Muslim community is unable to fill the forms. Such Career Guidance Cells will not only guide the Muslims in their career but the Officers deployed can also counsel them stating that why you are seeking only State Government jobs, see here the Insurance Company is coming up with job you can apply; banks are coming up with jobs you can apply; army is coming up with jobs you can apply, MNCs are coming up with job, you can apply. Why should everybody focus on Government jobs? Such a Carrier Guidance Cell will be very good. If this pilot programme which would be launched in Hyderabad is successful then we can open such Career Guidance Cells in other districts also. I have made this request and I hope that the Hon'ble Minister would look into this. Madam, we have National Academy of Construction in Hitech City. I went there and I was successful in getting National Academy of Construction in Old City. It is a beautiful centre. They train the students, they provide lunch to the students during the training period and after completion, they give them tool kit. Why not we open such centers more in all district head quarters?

**4.00 సా.** డా కె. లక్ష్మణ్:- అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రి శ్రీ రాజేందర్‌గారు వెల్ఫేర్ డిమాండ్స్ మీద చాలా సేపు , దాదాపు రెండు గంటలు ఒక ఉద్యమ కారుడిగా ఈరోజు పాలనా పగ్గాలు చేపట్టారు. వారి కమిట్‌మెంటు విషయంలో నాకు ఎటువంటి అనుమానం లేదు. మా ద్వారా మాట్లాడాల్సిన అంశాలు వారు ప్రస్తావించారు. మళ్లీ కోరుతూ, అమలు విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. వారు చాలా చక్కగా చెప్పారు. కుల వృత్తుల సంగతి ప్రస్తావిస్తున్నాను. మనమందరం కూడా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా ఆలేరు ఎం ఎల్ ఏ గారు కూడా వున్నారు. ఆరోజు ఉద్యమ సందర్భంగా కులవృత్తుల వారు చేసిన సమ్మె, అపురూపమైన చిత్రాన్ని కళ్ల ముందు ఆవిష్కరణ చూసినట్లయితే అర్థమవుతుంది. మనమందరం అక్కడికి పోయాము. రెండు కిలో మిటర్లు పొడవునా ఆ కులవృత్తుల మీద ఆధారపడినటువంటి వారు, వాటిపై జీవిస్తున్నవారిని మనం చూశాము. కుమ్మరులు, కుమ్మరులు, స్వర్ణకారులు, మత్స్యకారులు వడ్రంగివారు, అందర్ని కూడా చూశాము. జాతీయ మీడియాను కూడా ఆకర్షించింది. తెలంగాణ అంటె వారి జీవితబతుకులు ఈ స్థాయిలో వున్నాయని గొప్ప ఆవిష్కరణ జరిగింది. మర్చిపోరాని విధంగా వుంది. ఇవన్ని కూడా చూసిన తరువాత ఉద్యమం నడిపించిన తరువాత ఉద్యమకారులే అధికారం లోకి వచ్చిన తరువాత ఈ కులవృత్తుల వారు వారికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఆశించారు. ముందుకు అడుగులు వేస్తారని అనుకున్నాం కాని నాకు అనుమానంగా వుంది. 85 శాతం జనాభాకు సంబంధించి వెల్ఫేర్ డిమాండ్స్ గురించి ప్రస్తావించడం జరిగింది. దీనిని దాటవేసే ప్రయత్నం చేశారు. చాలా

విషయాలు ప్రస్తావించారు. పునరాలోచన చేయండి? చేస్తాము, చూస్తాము అంటున్నారు. ఖచ్చితంగా మేము ప్రస్తావించేదానికి మాకు తిరిగి రిప్లయి ఇచ్చేటప్పుడు స్పందిస్తారని ఆశిస్తున్నాను. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాను విషయంలో చట్టం చేయడం జరిగింది. రుల్సు ఫ్రేమ్ చేసుకోవాలి. దానికి సవరణలు చేయాలి. జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఆయా శాఖలకు నిధులను ఒకగొడుగు కిందికి రావడం జరిగింది. మీరు స్పందించండి. 60 సంవత్సరాలుగా చూస్తున్నాము అదే చరిత్ర ఆవిష్కరణ అయ్యే ప్రవాదం వుంది. Hussainsagar ప్రక్షాళన కోసం, ఆకాశహర్మ్యాల నిర్మాణం చేస్తామంటున్నారు. కొండాలక్ష్మణ్ బాపూజి ...

మేడమ్ డిప్యూటీ స్పీకర్: క్లారిఫికేషన్ అడగండి? మినిస్టరుగారు జవాబు చెపుతారు.

డా కె.లక్ష్మణ్:- కొండా లక్ష్మణ్ బాపూజీ గారి గురించి మాట్లాడితే వినడం లేదు. చాలా బాధగా వుంది. ఆయన పేరు పెట్టుకుని ఉద్యమం నడిపించాము. 90 సంవత్సరాల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో ఉద్యమం చేశారు. కాని, ఎక్కడా ప్రస్తావన లేదు. స్మారక స్థూపం నిర్మాణం విషయంలో , విగ్రహాన్ని ట్యాంకు బండు మీద పెట్టడానికి ఎలాంటి ప్రస్తావన లేదు. అంటె, ఇది నిజంగా వారి ఆత్మలు ఘోషిస్తాయి. ఏ తెలంగాణ కోసం మంత్రి పదవి వదలుకున్నారో, అటువంటి మహనీయులను మర్చిపోకూడదు. చరిత్ర మనలను క్షమించదు. బిసిలకు సబ్‌ప్లాను గురించి పదేపదే ప్రస్తావిస్తున్నాము. ఎక్కడ కూడా దాని గురించి ఆలోచన చేస్తామనే మాట రావడం లేదు. తెలంగాణ వస్తే,50 శాతం కంటె పైగా వున్నవారు , వారికి న్యాయం చేస్తామన్నారు. సామాజిక తెలంగాణ అన్నారు. ఎక్కడ కూడా బిసిల సబ్ ప్లాను గురించి మాట్లాడలేదు. ముఖ్యమంత్రిగారు మొన్న గృహనిర్మాణానికి సంబంధించిన విషయంలో సిఐడి ద్వారా విచారణ జరిగింది అన్నారు. నివేదికను సభ ముందు పెడతామన్నారు. ఎప్పుడు పెడతారు? భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బడ్జెట్‌లో ఏ విధంగా వుంటుందో చెప్పాలి. ముఖ్యమంత్రిగారు చెప్పినటువగానే ప్రభుత్వ స్థలాలు లక్షలాది ఎకరాలు వివాదంలో వున్నాయి. స్థలాభావం వల్ల మురికి వాడలలో వున్న పేదలకు ఇళ్ల కేటాయింపులేక కట్టలేకపోతున్నాము. కోర్టులో వివాదంలో వుంది. ప్రభుత్వం తరఫున న్యాయ సహాయం అందే పరిస్థితి వుంది. ప్రభుత్వం తరఫున జరిగే వాదనలు పలచన అవుతున్నాయి. న్యాయం జరగడం లేదు. వారికి అప్లయి చేసి, న్యాయ సహాయం అందించడానికి సిద్దంగా వున్నారా? ఎస్‌సిలు మునిపల్ కార్పొరేషన్‌లో కామాటిలు, స్వీపర్లుగా వున్నారు. నేను ఏడు ప్రాంతాల గురించి చెప్పాను. దోమలగూడ, శాలిబండలో అనేక మునిసిపల్ క్వార్టర్సు లో నివాసముంటున్నారు. ఐడిహెచ్ కాలని మాదిరిగా వారికి నిర్మించి ఇవ్వాలి. ఆ క్వార్టర్సు శిథిలావస్థలో వున్నాయి. వారికి స్వంతం చేసే ఆలోచన వుందా? అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ కేంద్రప్రభుత్వం రు. 3000 ఇస్తున్నది. మనం దీన్ని పెంచే ఆలోచన వుందా?

**4.15 సా.** అధ్యక్షా, పెద్దలు జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా మత్స్యకారులను BC-D నుంచి BC-A కు తేవడంలో వాస్తవానికి బీసీ కమీషన్ ప్రమేయం ఏమీ లేదు. ఇవ్వాళ సుప్రీం కోర్టులో మన ప్రభుత్వం ఇంప్లీడ్ చేసి క్యాబినెట్‌లో గత ప్రభుత్వం ఏదయితే నిర్ణయం తీసుకుందో అదేవిధంగా మీరు కూడా సుప్రీం కోర్టు ద్వారా BC-D నుంచి BC-A కు మార్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. సదరు కులస్థులను కూడా బీసి-ఏ గా మార్చే విషయాన్ని కూడా ప్రభుత్వం స్పష్టం చేయాలి. సంచార జాతుల విషయంలో కేంద్రప్రభుత్వం ఇప్పటికే బాలకృష్ణన్ కమిటి వేసింది. దీని ద్వారా వారి స్థితిగతులను అధ్యయనం చేయడం జరుగుతుంది. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా సంచార జాతుల కోసం ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసి వారి జీవనస్థితిగతులను దృష్టిలో పెట్టుకుని వారి విద్య, ఉపాధి కల్పించడానికి అవసరమయిన నివేదికలను రాబట్టే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా మహేంద్ర వారు. వెదురు బొంగులు అటవిశాఖ పరిధిలో ఉండటం వలన వారికి న్యాయం జరగక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున, వీటిని అటవి శాఖ పరిధి నుంచి వ్యవసాయ శాఖ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంపైన ఏమైన ఆలోచన చేస్తున్నాదా? అనే విషయాన్ని మీ ద్వారా అడుగుతున్నాను.

మంత్రిగారు మాట్లాడుతు SC, ST, Minorities కార్పోరేషన్లను బ్యాంకులకు లింకప్ చేయడం ద్వారా ఈ మార్జిన్ మనీ కార్పోరేషన్స్ రిలీజ్ చేసినప్పటికి బ్యాంకులు డబ్బులు ఇవ్వడం లేదు, కావున, ప్రభుత్వం మేమే reorientation చేస్తున్నామని... లోన్స్ విషయంలో బ్యాంకుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే డైరెక్ట్‌గా లోన్స్ ఇచ్చే పరిస్థితి ఏమైనా ఉన్నదా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

వైద్యశాఖ మంత్రిగారు జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటి హాస్పటల్స్ గురించి మాట్లాడారు. నా నియోజక వర్గంలోని దోమలగూడలో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్-మెటర్నిటి

హాస్పటల్‌ను కరెంటు బిల్లు కట్టలేదని రెండు సార్లు కరెంటు బంద్ చేయడం జరిగింది. అక్కడికి వచ్చే 21బస్తీల బడుగు, బలహీనుల స్థితి ఏమిటి? గతంలో జరిగిన దానికి మేము బాధ్యులమా అంటే మీరు వచ్చిన తరువాత కూడా జరుగుతున్నాయి కదా. నేను రెండుసార్లు అసెంబ్లీలో మాట్లాడితే ఒక సారి కరెంట్ ఇచ్చారు. మళ్లీ తరువాత బిల్లు కట్టలేదని తీసేస్తున్నారు. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను దయచేసి ఆలోచన చేయండి. నేను ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నానంటే కులవృత్తులు చేసుకునే ప్రజలు కులం గురించి ప్రస్తావిస్తేనే చాలా సంతోషిస్తున్నారు. వారు అల్ప సంతోషులు. అసెంబ్లీలో కులాల గురించి మాట్లాడుతుంటే వారు చాలా ఆనందపడుతున్నారు, వచ్చి మమ్మల్ని కౌగిలించుకుంటున్నారు. వాళ్ల ఆర్తనాదాలు వినడానికి ఏమాత్రమైనా ప్రయత్నం చేసి, ముందడుగు వేస్తే..... వీరముష్టివాళ్లు తమ కులం పేరును వీరభద్రిగా మార్చుకున్నాము, అయినా ప్రభుత్వం గెజిట్‌లో రెండు పేర్లు ఉన్నాయి, మాకు అన్యాయం జరుగుతుందని, నేషనల్ OBC కమీషన్ పంపించే సమయంలో వీరభద్రిగా పంపించే ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది. దయచేసి మీరు ఆలోచించండి. వారు ఇక్కడికి వచ్చే పరిస్థితి లేదు. గత 60 సంవత్సరాలలో అటువంటి అవకాశాన్ని కల్పించలేదు. దయచేసి మా గొంతుకలైన మీరు వినండి. మీరు ఏవిధంగా ఉద్యమకారుడిగా పాలనాపగ్గాలు చేపట్టారో, మేము గత 30 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నాము. ఇంకా ఉద్యమాలు చేసి న్యాయం చేయాలని ప్రజలు మమ్మల్ని ఇక్కడ కూర్చోపెట్టారు. మీ మీద ఇంకా పెద్ద ఆశతో చేస్తారనే, విశ్వాసంతో మిమ్మల్ని పంపిచారు. కావున చేస్తాము, చూస్తాము అని కాకుండా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: SC, ST, Minorities లో ఉన్న పేదల కోసం ప్రభుత్వం "కళ్యాణలక్ష్మి" అనే పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ పథకం పేద ప్రజలకు వరం లాంటిది. ఈ పథకాన్ని SC, ST, Minorities లతోపాటు BC, OC లలో ఉన్న పేదలకు కూడా వర్తింపజేయాలనీ, ఈ విషయంపై గౌరవ మంత్రిగారు కూడా చెప్పాలని కోరుతున్నాను. మైదాన, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు 3ఎకరాల భూ పంపిణీ గురించి అసెంబ్లీలో ప్రకటన వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ విషయం గురించి చెప్పారు. ఈ విషయం గురించి గౌరవ మంత్రిగారు కూడా చెప్పాలని కోరుతున్నాను. ట్రైబల్ యూనివర్సిటీని ఖమ్మం జిల్లాలోని ఇల్లెందు, చర్ల ప్రాంతంలో ఏర్పాటుచేయాలని అప్పటి జిల్లా కలెక్టర్ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను పంపడం జరిగింది. కావున అత్యధికంగా ట్రైబల్స్ ఉన్నటువంటి ఖమ్మంలోనే గిరిజన యూనివర్సిటిని ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను, ఇదే విషయాన్ని గౌరవసభ్యులు వీరయ్య గారు కూడా చెప్పడం జరిగింది.

హౌసింగ్‌లో పెండింగ్ బిల్లుల విషయమై గౌరవసభ్యులు జీవన్‌రెడ్డి గారు మరియు ఇతర గౌరవ సభ్యులు కూడా చెప్పడం జరిగింది. అర్హత ఉన్న పేదలు వీటికోసం ఎదురుచూస్తున్నారు. వీటిని మీరు డిసెంబర్ చివరిలోపా, లేక ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను. చివరి విషయం అంగన్‌వాడి వర్కర్స్, ఆయాలకు ఉద్యోగ భద్రత లేదు, వారికి కనీస వేతనాలు లేవు, రెగ్యులరైజ్ చేయాలనే విషయమై వారు హైదరాబాద్ కూడా ఈ మధ్యనే రావడం జరిగింది. అంగన్‌వాడి వర్కర్స్, ఆయాల విషయంలో స్పష్టత ఇవ్వాలని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ (అలంపూర్): అధ్యక్షా, నిన్న పద్దుల విషయంలో వెల్ఫేర్, అన్ని విషయాల గురించి మాట్లాడాను, పెద్దలు జీవన్‌రెడ్డి గారు కూడా మాట్లాడారు. కావున వేరే విషయాలలోకి వెళ్లలనుకోవడం లేదు. ఉద్యమాల నుంచి వచ్చిన పార్టీ, ఉద్యమాల పవిత్రత తెలిసిన వారు, ఉద్యమాలకు సార్థకత జరిగితే అందులో ఉండే ఆనందం తెలిసినవారు ఈ రోజు అధికారంలో ఉన్నారు. నేను వారిని ఎస్‌సిల గురించి, ఎస్‌సిల్లోని ఉపకులాల్లోని మేజర్ సబ్‌క్యాస్ట్-మాదిగల గురించి, తెలంగాణాలోని 50లక్షల మాదిగల తరుపున నేను హృదయపూర్వకంగా ప్రభుత్వాన్ని మీ ద్వారా ప్రార్థిస్తున్నాను.

ఉద్యమాల పవిత్రత, విలువ తెలిసిన వారు అటువైపుగా ఉన్నారు. మేము కూడా అంతకన్నా పెద్దస్థాయిలో దేశం నివ్వెరపోయే విధంగా ఉద్యమాలు చేశాము. న్యాయబద్ధంగా, చట్టసమ్మతంగా మాదిగలకు జరగాల్సిన న్యాయం జరగలేదు. ఈ 59 ఉపకులాల్లోని మాదిగలకు రావాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో షేర్ రావడం లేనందున గత రెండు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నాము. ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కేసిఆర్ గారు అప్పటి ఎస్‌సి మంత్రివర్గ ఉప సంఘంలో సభ్యులుగా ఉన్నారు. ఎస్‌సీ లను a, b, c, d లుగా వర్గీకరణ చేయాలని చారిత్రాత్మకంగా ఈ శాసన సభలో

మూడు సార్లు తీర్మానం కూడా చేశారు, డాక్యుమెంట్స్ కూడా పంపిస్తామని చెప్పారు. ఆ రోజు ఉద్యమనాయకుడిగా, ఉద్యమ పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ గారు ప్రధానమంత్రిగారికి వ్రాసిన లేఖ కూడా ఉన్నది. ఈ రోజు హోం మంత్రిగా ఉన్నటువంటి నాయిని నర్సింహ్మారెడ్డి గారు ఈ శాసనసభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రిని కలవడం జరిగింది. ఆరోజు నాయిని నర్సింహ్మారెడ్డి గారు ప్రధానిగారిని, రాష్ట్రపతిగారిని కూడా కలవడం జరిగింది. ఆ రకంగా ఉద్యమించిన ఉద్యమ ఫలాలు అనతికాలంలోనే జారిపోయాయి, అటువంటి బాధలో ఉన్నటువంటి 50లక్షల మాదిగల పక్షాన రిక్వెస్ట్ చేసే విషయం ఏమనగా రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 341ని అమెండ్ చేయావల్సిన అవసరం ఉన్నది. 15 (4), 16 (4)లను క్యాటగిరైజేషన్‌గా ఎస్‌సి సబ్‌డివిజన్‌లో ఆర్టికల్‌ను change చేయాల్సిన అవసరం ఉన్నది, 3సార్లు ఏవిధంగా అఖిల పక్షం తీర్మానం చేసారో మరల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి తీర్మానాన్ని చేద్దాం, బిజేపి మిత్రులు ఉన్నారు కావున కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజేపి ప్రభుత్వం దగ్గరికి మళ్లీ వెళ్దాం. ఈ శాసనసభకు సార్ధకత రావడానికి మరల అఖిలపక్షాన్ని పిలిచి తీర్మానం చేయాలని, ముఖ్యమంత్రి గారిని, శాసనసభ యావత్తును మాదిగల పక్షాన నిలబడుమని, 50లక్షల మాదిగల పక్షాన ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని, మీ ద్వారా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

శ్రీ ఆర్.క్రిష్ణయ్య: అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖామంత్రి గారు స్వయానా ఉద్యమకారుడు. కానీ, బీసిల బడ్జెట్ విషయానికి వచ్చే సరికి స్పష్టమైన హామి ఇవ్వలేదు. చూస్తాము, చేద్దామనే మాటలు మాత్రమే చెప్పారు. కళ్యాణ లక్ష్మి విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక అడుగుముందుకు వేసి BC, OCలకు కూడా వర్తింపజేస్తామని చెప్పారు. కానీ, ఆర్థికశాఖామంత్రి గారు దాటవేత ధోరణి అవలంబించారు. ఈ విషయం పై నిర్దిష్టంగా ఎప్పటినుండి అమలుచేస్తారో ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం ఉన్నది. హౌసింగ్ కార్పోరేషన్ విషయంలో గ్రామాల్లో డబుల్‌బెడ్ రూం కట్టిస్తామని చెప్పారు. కానీ, అర్బన్ విషయంలో నిర్దిష్టమైన అంశాన్ని చెప్పలేదు. అర్బన్ ఏరియాలల్లోనే చాలా మంది ఇండ్లు లేక చాలా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. హౌసింగ్ కార్పోరేషన్‌లో సిబిసిఐడి ఎంక్వైరీ గురించి చెప్పారు. తప్పులు చేసిన ఎవరినైనా శిక్షించవచ్చు కానీ, ఉద్యోగస్తులు మాత్రమే తప్పులు చేయలేదు. దాని వెనుకఉన్న నాయకులు ఎవరు, ఆ తప్పులు ఎవరు చేయించారు, కావున ఆ ఉద్యోగుల్లో ఈ రోజు అబద్రత భావం ఉన్నది, దానిని తొలగించాల్సిన అవసరం ప్రభుత్వం పైన ఉన్నది. ఆ విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉన్నది. నాయకులు చేయించారా, అధికారంలో ఉన్న మంత్రులు చేయించారా అనే విషయంలో బ్యాక్‌గ్రౌండ్ తీయవలసిన అవసరం ఉన్నదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

సోషల్‌వెల్ఫేర్ విషయంలో అన్ని మంచిగానే ఉన్నాయి. కళ్యాణ లక్ష్మి పథకానికి రూ.51వేలు ఇస్తున్నారు. కానీ, కులాంతర వివాహాలకు మాత్రం కేవలం రూ.50వేలే ఇస్తున్నారు. దీని వలన కళ్యాణలక్ష్మి ప్రమోట్‌వుతుంది కానీ, కులాంతర వివాహాలు ప్రమోట్ కావు. కనుకు కులాంతర వివాహాలకు ఇచ్చే రూ.50వేలను రూ. ఒక లక్షకు పెంచితేనే ప్రమోట్ అవుతుంది. కులాంతర వివాహాలకు సంబంధించి ఈ విషయానికి సంబంధించిన నిర్దిష్ట సమాచారాన్ని చేయించాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ సమగ్రసర్వే ప్రకారం బిసిల జనాభ 51.8శాతం దాదాపుగా 52శాతం ఉన్నది. కానీ, మొత్తం బడ్జెట్‌లో బిసిలకు మాత్రం 2 శాతం మాత్రమే కేటాయించారు. గత ప్రభుత్వమే 2.8 శాతం కేటాయించారు. ఈ సారి చాలా తగ్గించారు. ఈ విషయంలో మొన్న ముఖ్యమంత్రి గారు ఇదే సెషన్స్‌లో పెడుతామని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇవ్వడానికి ముందుకు వస్తున్నా గానీ, ఆర్థికశాఖ మంత్రిగారే దాటేస్తున్నారేమోనని నాకు అనుమానం వస్తున్నది.

వడ్డించే వారు ఆర్థికశాఖామంత్రిగారు కావున వారు నిర్దిష్టంగా ఇదే బడ్జెట్ సమయంలో బిసిల బడ్జెట్‌ను పెంచుతున్నట్లు ప్రకటించాల్సిన అవసరం ఉన్నది. ఎందుకనగా, బిసి కార్పోరేషన్‌కు చాలా తక్కువగా కేవలం రూ.86కోట్లు కేటాయించారు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.25కోట్లు కేటాయించారు, ఇది గతంలో కన్నా చాలా తక్కువ. గీత కార్పోరేషన్‌కు రూ.25కోట్లు, గొర్రెల కాపరుల ఫెడరేషన్‌కు రూ.25కోట్లు, రజక ఫెడరేషన్‌కు రూ.16.53కోట్లు, దోభిఘాట్‌లకు అస్సలివ్వలేదు, మన తెల్లబట్టలు ఉతికేవాళ్లకు చాలా తక్కువ ఉన్నది కావున దోభిఘాట్‌లకు ప్రత్యేకంగా ప్రొవైడ్ చేయాలి, శాలివాహన ఫెడరేషన్‌కు రూ.10కోట్లు, విశ్వబ్రాహ్మణుల్లో 5 కులాలుంటాయి. వారందరికి కలిపి రూ.6కోట్లు కేటాయించారు. కమ్మరి, వడ్ల, బంగారం, శిల్పి, కంచెరి వృత్తులున్నాయి. స్టీల్, ప్లాస్టిక్ పరిశ్రమలు రావడంతో ఆ వృత్తులు హైజాక్ అయ్యాయి. కావున వీరికి పెద్దఎత్తున నిధులు పెంచాలి. వడ్డెర, వాల్మికి, సగర, మేదర, బట్రాజు, కృష్ణ ఫెడరేషన్‌లకు రూ.6కోట్ల చొప్పున కేటాయించారు. ఇవి ఏ మాత్రం సరిపోవు. మత్స్యకారుల ఫెడరేషన్ రూ.16.53కోట్లు, చేనేత కులాల ఆప్కో కు కూడా బడ్జెట్ చాలా తక్కువగా ఉన్నది. ఈ

రోజు ఫెడరేషన్ లేని మున్నూరుకాపుల పరిస్థితి గ్రామాల్లో చాలా తీవ్రంగా ఉన్నది. పెరిక వాళ్ల పరిస్థితి, ఆదిభట్టుల పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నది. వాళ్ల అభివృద్ధికికూడా చర్యలు నిర్దిష్టంగా లేవు.

బీసిల ఎకానామిక్ సీలింగ్ రకరకాలుగా ఉన్నది. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు రూ.1లక్షగా ఉన్నది, ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు 44వేలుగా ఉన్నది. ఇంకా విచిత్రం ఏమనగా SC, ST, BC లకు SSC పరీక్ష విషయంలో రూ.24వేలుగా ఉన్నది. ఈ రోజు ఎవరైన SC, ST, BC లకు రూ.24వేలుగా ఇన్‌కమ్ సర్టిఫికెట్ ఇస్తారా? ముఖ్యమంత్రి గారు రేషన్ కార్డుల విషయంలో రెండు, మూడు రెట్లు పెంచారు. అదేవిధంగా ఈ అన్ని విషయాల్లో కూడా BC లకు రూ.2లక్షలకు లిమిట్‌ను పెంచాలని కోరుతున్నాను. SC, ST ల లిమిట్‌ను రూ.3లక్షలకు పెంచాలని సభలో మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను. అదేవిధంగా హాస్టల్స్‌లో వర్కర్స్, వార్డెన్స్ వేకన్సీలు చాలా ఉన్నాయి. వాటిని భర్తీ చేయకపోతే అవి నడవవు. అదేవిధంగా రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో ఉండే కాంట్రాక్ట్ గెస్ట్ టీచర్స్ ఉన్నారు. అక్కడ విద్యాప్రమాణాలు బాగున్నాయి, రిజల్ట్స్ చాలా మంచిగా వస్తున్నాయి. మిగతా అన్ని పాఠశాలల కన్నా సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ చాలా చక్కగా నడుస్తున్నాయి.

4.30 సా. సోషల్‌వెల్ఫేర్ స్కూల్స్‌కు టీచింగ్, నాన్ టీచింగ్‌కు సంబంధించి ఎన్ని ఖాళీలున్నాయో, వారితో ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఆ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని కోరుతున్నాను. మెస్ చార్జీల విషయంలో స్పష్టమైన హామీ రాలేదు. యూనివర్సిటీలో మెస్ బిల్లు రూ. 1800 వస్తుంది. ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు రూ. 850 ఇస్తే మిగిలిన వెయ్యి రూపాయలు కట్టలేక సగం పూట తిని, సగం పూట పస్తులుంటున్నారు. ఇంటర్, డిగ్రీ, పిజీ కాలేజీ విద్యార్థులకు రూ. 2000 కావాలని కోరుతున్నాము. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రభుత్వం మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఎక్కువ ఇస్తేనే ఎక్కువ మంది విద్యార్థులు చదువుకోవడానికి ముందుకు వస్తారు. చాలా హాస్టల్సు బిల్డింగులు లేక అద్దె భవనాలలోనే చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. ఆ హాస్టల్స్‌కు ప్రభుత్వం చాలా తక్కువ అద్దె చెల్లిస్తుంది. అందువల్ల ఎవరూ అద్దెకు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. కాబట్టి వాటి అద్దెను పెంచాలని కోరుతున్నాము. మైక్రో లెవెల్‌లో చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సంబంధించి మీటింగు ఏర్పాటు చేస్తామన్నారు. ఆ సమావేశంలో అన్ని విషయాలు మాట్లాడవలసిన అవసరం ఉంది. బిసిల బడ్జెట్‌ను ఖచ్చితంగా పెంచుతున్నట్లు ప్రకటించాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూరు): అధ్యక్షా, సభ అంటే సకల కులాల సంక్షేమమేనని కేసిఆర్‌గారు భావించారు. తెలంగాణా పునర్నిర్మాణమే మొట్టమొదటి ధ్యేయంగా భావించిన వ్యక్తి కేసిఆర్ గారు. తెలంగాణా రాష్ట్రం వస్తే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధిలోకి వస్తాయని అందరూ ఆశించారు. బడుగు బలహీన వర్గాల వారు ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. నేను ఆ ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నాను. ప్రజల కష్టసుఖాల మీద పాటలు రాసి, పాడిన వాడిని. మనసున్న వాళ్లు మంచి పనిని చూసి హర్షిస్తారు. మనసు లేని వాళ్లు చేసిన పనిని హర్షించరు. బడుగు, బలహీన వర్గాల బిడ్డగా రాజేందర్‌గారిని పొగుడుతుంటే మా గుండెలు ఉప్పొంగుతున్నాయి. నేను ఎక్కని వేదిక ఉందా? తిరగని ఊరు ఉందా? మీకు తెలియదా? మీరు వెనుక నడుస్తుంటే నేను ముందు నడిచిన వాడిని. కళ్లల్లో కన్నీళ్లు ఉంటే ఇవతలకు వస్తాయి. కాని నటిస్తే కన్నీళ్లు రావు. రాజేందర్ అన్న ఏ కష్టాలకు ప్రతిరూపంగా నిలిచి, ఎన్నో కష్టాలను అనుభవించి ముందుకు వచ్చాడు.

సంక్షేమం విషయంలో అడుగడుగున కేసిఆర్ గారితో అనేక రాత్రులు గడిపి తీర్చిదిద్దిన బడ్జెట్ ఇది. బిసిలు, బడుగు బలహీన వర్గాలు, దళితులంతా హర్షిస్తున్న సందర్భం ఇది. కేసిఆర్ గారు దళిత పక్షపాతి అందులోనూ మాదిగల పక్షపాతి. ఎస్‌సిలలో చాలా ఉపకులాలున్నాయి. ఎస్‌సిలకు సంబంధించి ఎబిసిడి వర్గీకరణ జరిగితే అందులో ఉన్న ఉపకులాలన్నింటికీ ప్రయోజనం చేకూరుతుంది. ఎస్‌సి, ఎస్‌టి సబ్ కమిటీలో కేసిఆర్ గారు సభ్యులుగా ఉన్నారు. కేసిఆర్ గారు ప్రజల కోసం మంచి పని చేపడితే, అందులో విజయం సాధించాడు. అందువల్లే ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ జరిగింది. కాని తరువాత జరిగిన పరిణామాల ద్వారా చేజారి పోతున్న సందర్భంలో వర్గీకరణకు కట్టుబడి తీర్మానం చేసి లెటర్ ఇవ్వడం జరిగింది. సెంట్రల్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు అఖిలపక్ష సమావేశం ద్వారా నాయిని నర్సింహారెడ్డి గారిని ఢిల్లీ తీసుకువెళ్లి దగ్గర ఉండి ప్రధానమంత్రి గారికి, రాష్ట్రపతి గారికి లెటర్ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట కోసం న్యాయబద్ధమైన దాని కోసం నలుగురికి ప్రయోజనం చేకూర్చడానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఈ విషయాన్ని ఒక దళిత బిడ్డగా సంపత్ అన్నకు తెలియ జేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, హాస్టల్‌లో ఉండే విద్యార్థుల మెస్ ఛార్జీలను రెండు మూడు సంవత్సరాల క్రితం పెంచారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఆ ఉపకారవేతనాలు విద్యార్థులకు చాలడం

లేదు. సుమారు రూ. 3000 పెంచితేనే ఎక్కువ మంది విద్యార్థులు కాలేజీకి వచ్చి చదువుకునే అవకాశం ఉంది. మహిళల భద్రతకు సంబంధించి రూ. 10 కోట్లు ఇచ్చారు. దానిని కనీసం రూ. 100 కోట్లకు పెంచుతారా? రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు జిసిసి కార్పొరేషన్ హెడ్ ఆఫీసు విశాఖపట్టణంలో ఉంది. అది విభజన కాలేదు. ఇక్కడ ఆ కార్యాలయం లేదు. ఆ కార్యాలయం ఇక్కడ మన తెలంగాణా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తారా, లేదా? ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగు విభాగం ఉమ్మడిగా ఉన్నప్పుడు ఉంది. ఇప్పుడు లేదు. హాస్టల్ భవనాలు చూడడానికి ఎవరూ లేరు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాల భవనాలు, ఆఫీసులు, ఐటిడిఏ కార్యాలయ నిర్వహణకు ట్రైబల్ వెల్ఫేరులో సిఇలను ఏర్పాటు చేస్తారా? ట్రైబల్ యూనివర్సిటీ ఖమ్మం జిల్లాలో పెట్టాలని అడిగాము. చర్లలో విశాలమైన ప్రదేశం ఉంది.

(మైక్ కట్ అయింది)

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, జీవన్ రెడ్డిగారు మాట్లాడుతూ పాత పట్టాలు ఇచ్చిన వాటిని రెస్టోర్ చేస్తారా అని అడిగారు. మొదట ఆ భూములు ఎవరి చేతిలో ఉన్నాయి? వారు వ్యవసాయం చేస్తున్నారా, లేదా? అవన్నీ పరిశీలించి, ఇవ్వాలి. కులవృత్తులకు సంబంధించి 50 శాతం విద్యుత్ సబ్సిడీ అడిగారు. పరిశీలన చేద్దాము. ఫెడరేషన్స్ స్ట్రెంగ్తెన్ చేయడం కోసం అడిగారు, అవి ఎలా స్ట్రీమ్‌లైన్ చేయాలో పరిశీలన చేసి వారికి న్యాయం చేసే విషయంలో ఆలోచన చేస్తాము. ముదిరాజ్‌లను బిసి – డి నుండి బిసి – ఎకి మార్చడంలో నిర్ణయం తీసుకుంది. ఒక సంవత్సరం ఆ రిజర్వేషన్ ఫలాలను అందుకున్నారు. కొంతమంది కోర్టుకు వెళ్లి దానిని ఆపడం జరిగింది. అది సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. రాష్ట్రప్రభుత్వం దానిని పరిశీలన చేసి ఎలా పెట్టాలో చూస్తుంది. పావలావడ్డీకి సంబంధించి పాత బకాయిలు చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నాము. కొంత చెల్లించాము. మిగతా వాటిని చెల్లించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

హౌసింగ్ బిల్లు విషయంలో ఇప్పటికే చెప్పాము. బిల్లుల పేమెంట్ తక్షణమే మొదలు పెడతాము. అందులో అనుమానం లేదు. బంగారు తల్లికి కొంత డబ్బులు కేటాయించాము. వెంకట వీరయ్యగారు ఎస్‌సి వర్గీకరణ గురించి అడిగారు. రసమయి బాలకిషన్ గారు ఆ చరిత్ర అంతా చెప్పారు. ఆ విషయంలో ఇప్పటికే మూడు సార్లు తీర్మానం చేశాము. అది సుప్రీం కోర్టులో ఉంది. అది ఎలా చేయాలో ఆలోచన చేద్దాం. ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఎమ్ఎల్ఏ ల మీటింగు గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ సమావేశం శాసనసభ సమావేశాల సందర్భంలో ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని భావిస్తున్నాను. ఎన్నికల ముందు శాంక్షన్ అయిన ఎస్‌సి, ఎస్‌టి, బిసిల స్కీమ్‌ల గురించి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. గిరిజన యూనివర్సిటీ ఖమ్మంలో ఏర్పాటు చేయాలని వెంకట వీరయ్య గారు కోరారు. త్వరలోనే దాని గురించి నిర్ణయం తీసుకుంటాము. స్మశానాల గురించి ఇంతకు ముందు సభలో చర్చ జరిగింది. స్మశానం ప్రతీ ఊరికీ అవసరమే. గతంలోనే స్మశానానికి సంబంధించి ఎక్కడైనా భూమి లేకపోతే కొని ఇవ్వాలని ఒక చట్టం ఉంది. ఇంటి జాగాల విషయంలో భూమి లేకపోతే ప్రభుత్వం భూమి కొని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఇళ్లు కట్టించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని తెలియ జేస్తున్నాను. అంగన్ వాడీలకు సంబంధించి అంగన్‌వాడీ టీచర్స్‌కు, ఆయాలకు జీతాలు పెంచాలన్నారు. అది కేంద్రప్రభుత్వం కొంత, రాష్ట్రప్రభుత్వం కొంత ఇస్తుంది. కాబట్టి దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

4.45 సా. దీని గురించి తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను. అక్బరుద్దీన్ ఒవైసీ గారు, మైనారిటీలకు ప్రీ అండ్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కి సంబంధించిన దరఖాస్తులను ఇప్పటి వరకూ తీసుకోలేదని అన్నారు. నిజమే అది. ఫాస్ట్ పథకానికి సంబంధించి విధివిధానాలు రూపొందించకపోవడం వల్ల ఆ విధంగా జరిగిన మాట వాస్తవం. విద్యార్థులు కాలేజీలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన ఫామ్స్‌ను యాక్సెప్ట్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు స్టడీ సర్కిల్స్ ఉన్నాయి. అవి డీఫంక్ట్ అయిపోతున్నాయని అన్నారు. టీచర్లు, స్టాఫ్, వసతి ఉండడం లేదు. జిల్లాకొక స్టడీ సర్కిల్ ఉంది. ఆ స్టడీ సర్కిల్స్‌ని స్ట్రెంగ్తెన్ చేస్తామని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. గైడెన్స్ సెల్ విషయంలో, గౌరవ ముఖ్యమంత్రి గారుంటే సభ్యులు అడిగిన విషయాలకు సమాధానం చెప్పేవారు. నాకు నేనుగా కొన్ని విషయాలపై ఇక్కడ ప్రకటించలేను కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో పాజిటివ్‌గా స్పందిస్తారని నేను అనుకుంటున్నాను. యూత్ కి ట్రైనింగ్ ఇచ్చే విషయంలో కూడా చర్యలు తీసుకుంటున్నాము. వారికి ప్రభుత్వ పరమైన ఉద్యోగాలే కాకుండా ప్రైవేట్ ఉద్యోగాలున్న మాట వాస్తవం. ఐటి సెక్టార్, సర్వీస్ సెక్టార్‌లు మనకు ఉన్నాయి. "న్యాక్" అనేది సెంటర్‌గా పనిచేస్తుంది. అన్ని జిల్లాలకు దీనిని విస్తరించవలసిన అవసరం ఉంది. ఓల్డ్ సిటీలో ఉన్నటువంటి పిల్లలకు కుడా ట్రైనింగ్ ఇచ్చే విధంగా చర్యలు

తీసుకుంటున్నాము. ఇది అవసరమైనది. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఎంత డబ్బు ఖర్చైనా పరవాలేదు, ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవిచేస్తున్నాను.

మైనారిటీ కార్పొరేషన్‌కి డబ్బు విడుదల చేస్తామని తెలియజేస్తున్నాను. ఇళ్ల స్థలాల విషయంలో మీకు తెలియనిది ఏముంది? బస్తీలలో ఇప్పటికే అన్ని వర్గాల వారున్నారు. వాళ్లకి IDH కింద ఇళ్ల నిర్మాణం చేసే కార్యక్రమానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటున్నారు. అది ఫస్ట్ ప్రోగ్రామ్. దానిని విస్తరించాలని అన్నారు. నిజమైన పేద వారు ఎవరైతే వలస వచ్చి ఇక్కడుంటున్నారో, వారికి ఇళ్లు కట్టుకోడానికి యాభై గజాల స్థలం లేదనే మాట వాస్తవం. హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున అపార్ట్‌మెంట్స్ నిర్మించాలి. టు బెడ్‌రూమ్స్, కిచెన్, హాల్‌తో ఏ విధంగా అయితే అందరూ ఇళ్లు నిర్మించుకుంటున్నారో ఇక్కడ ఆ విధంగా నిర్మిస్తే బాగుంటుందని చూస్తున్నాము. ఇంత మందికి ఇక్కడ ఇళ్లను ఇచ్చే ఆస్కారం లేదు. కాస్ట్‌లీ ల్యాండ్ మాత్రమే కాదు, భూమి కూడా అందుబాటులో తక్కువగా ఉంది. అయినా పేద వాళ్లకు డెఫినెట్‌గా ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. మైనారిటీల కోసం స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, పాఠశాలల్లో, కళాశాలల్లో వసతి వంటి సౌకర్యాలు కల్పిస్తాము. వారికి ప్రభుత్వ పరంగా భూములు ఇవ్వవలసిందే, లేనట్లయితే కొని అయినా ఇస్తాము. అదే విధంగా ప్రైమ్ మినిస్టర్ 15 పాయింట్ ప్రోగ్రామ్ అమలులో జాప్యం జరుగుతున్న మాట వాస్తవం. ప్రైమ్ మినిస్టర్ 15 పాయింట్ ప్రోగ్రామ్‌ను డెఫినెట్‌గా ఈ ప్రభుత్వం అమలుచేస్తుంది. ఉర్దూలో ఎగ్జామ్స్ రాసే విషయం గురించి మాట్లాడారు, ఆ విషయమై ముఖ్యమంత్రి గారు చెప్పారు. అన్యాక్రాంతమైన భూములను కాపాడే విషయంలో ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవిచేస్తున్నాను. ఓల్డ్ సిటీలోని డిసేబుల్డ్ సెంటర్స్ గురించి చెప్పారు. అవి 9 ఉన్నాయి. ఓల్డ్‌సిటీలో స్ట్రెంగ్త్ ఉంది కాబట్టి అక్కడ ఏర్పాటు చేసే ఆస్కారం ఉంది కాబట్టి ఈ విషయమై ఆలోచిస్తాము. కులవృత్తులకు సరైన ఆదరణ లేదని లక్ష్మణ్ గారు చెప్పారు. మీటింగ్ తరువాత దీనికి ఆన్సర్ వస్తుంది. కృష్ణయ్య గారు కూడా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి గారుంటే కొంత న్యాయం జరిగుండేది. ముఖ్యమంత్రి గారు, ఇలాంటి చర్చలు జరుగుతున్న సందర్భంలో, వారే అడ్వాన్స్‌గా లేచి సమాధానం చెప్పేవారు. వారు ఆల్‌రెడీ కమిట్ అయి ఉన్నారు కాబట్టి పాజిటివ్‌గా ఉంటారు. నేను నా ప్రసంగంలో, రూ.10 వేల కోట్లు, ప్రతి సంవత్సరం ఈ వర్గాల కోసం, వివిధ పథకాలకు సంబంధించి ఖర్చు పెట్టే ఆస్కారం ఉందని చెప్పాను. ఈ అయిదు సంవత్సరాల కాలంలో యాభై వేల కోట్ల రూపాయలు కేటాయించాలని మేము మేనిఫెస్టోలో పెట్టుకున్నాము. దాటవేసే ప్రయత్నం ఈటెల రాజేందర్ చెయ్యడు. ఈ విధమైన స్కీమ్స్‌ని ప్రభుత్వం అమలు చెయ్యాలన్నప్పుడు వారు డెఫినెట్‌గా మాతో చర్చిస్తారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి గురించి తమకు తెలుసు. పద్మశాలీ హాస్టల్‌లో మీటింగ్ జరిగినప్పుడు విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రకటించారు. బిసి సబ్‌ప్లాన్‌కి సంబంధించి నేను సమాధానం చెప్పలేను. ఇది పాలసీ మ్యాటర్. హౌసింగ్‌కి సంబంధించి సిఐడి విచారణ త్వరలోనే జరుగుతుందని ఆశిస్తున్నాను. సిఐడి రిపోర్ట్ వస్తుంది. అందులో అనుమానం లేదు. మాకు ఏ ఉద్యోగి పైన కక్ష లేదు. తప్పులు ఎక్కడ జరిగాయి, ఎందుకు జరిగాయి అని చూడాలి. సిఐడి ఎంక్వైరీ అంటే అర్థం ఏమిటంటే, ఫర్దర్‌గా తప్పులు జరగకుండా ఉండాలని అన్నమాట. సంక్షేమ ఫలాలు పేదలకే అందాలని మా తాపత్రాయం. ఇప్పటికే బడ్జెట్ అలకేషన్ అయ్యింది. బడ్జెట్ పాస్ అయిన వెంటనే పేమెంట్స్ జరుగుతాయి. యధావిధిగా ఈ డిపార్ట్‌మెంట్ పనిచేస్తుందని మనవిచేస్తున్నాను. పేదల ఇళ్లస్థలాల గురించి చెప్పాను. అంగన్‌వాడీ వర్కర్ల జీతాల గురించి చెప్పాను. ఫారెస్ట్ సంపద గురించి అనేక సంవత్సరాల నుండి డిమాండ్ ఉంది. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామని మనవిచేస్తున్నాను. మన స్కీమ్స్ అన్నీ బ్యాంకులతో లింక్ అయి ఉన్నాయి. బ్యాంకర్లు, రుణాలను ఏ విధంగా రీపే చేస్తారని ఆలోచిస్తారు. మనకుండే ఆలోచన బ్యాంకర్లకు ఉండదు. వివిధ పథకాలు శాంక్షన్ అవుతున్నాయి కాని గ్రౌండ్ అవ్వడం లేదు. భూమి కొనుగోలు విషయంలో బ్యాంకులతో లింక్ పెట్టుకుంటే ఒక్క ఎకరం కూడా ఇవ్వలేమని ఆ విధంగా ప్రయత్నం చేసాము. ఈ రుణాల విషయంలో స్ట్రీమ్‌లైన్ చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రాక్టికల్‌గా ఎంత అవసరం ఉందో నిర్ణయించడానికి, తప్పకుండా, సూచనలు సలహాలిచ్చి ముందుకు తీసుకెళ్తామని మనవిచేస్తున్నాను. అర్బన్ ఏరియాస్‌లో కరెంట్ బిల్స్ గురించి చెప్పారు. డిపార్ట్‌మెంట్ నుండి నిధులు కేటాయించుకొని కట్టించుకునే ప్రయత్నం చేస్తాము. కరెంట్ బిల్లు కట్టలేదని కలెక్టరేట్ బిల్డింగ్‌లో కరెంట్ కట్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి ఉంది. గ్రామ పంచాయతీలలో కూడా కొన్ని వేల కోట్ల రూపాయల మేరకు బిల్లులు పేరుకుపోయి ఉన్నాయి. ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటాము. బడుగు, బలహీన వర్గాల వారికి సంబంధించి మేమున్నామని ఈ సభలో ప్రస్తావిస్తే చాలు, వాళ్లకు సంతోషం కలుగుతుందని తెలియజేస్తున్నాను. అది సత్యం. ఈ మెట్లు ఎక్కని

కులాలు, ఈ గోడలు తట్టలేని కులాలు, ఈ విధంగా కొన్ని వందల కులాలు బీసి వర్గంలో ఉన్నాయి. అనేక సంచార జాతుల వాళ్లున్నారు. మాకు వాళ్లతో సత్‌సంబంధాలున్నాయి. వాళ్లు, అన్నా ఈ సమస్యలను పరిష్కరించు, ఆ సమస్యలను పరిష్కరించు అని చెప్పిన సందర్భాలున్నాయి. అవసరం వచ్చినప్పుడు, ఆస్కారం ఉన్నప్పుడు తప్పకుండా వారికి సహాయం చెయ్యడానికి ప్రభుత్వం పాజిటివ్‌గా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టి మైనారిటీలకు ఎట్లా అయితే కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేస్తున్నారో ఆ విధంగా బిసిలకు కూడా అమలు చేయాలని వెంకటేశ్వర్లు గారు కోరుతున్నారు. ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ కులాలలో ఎన్ని వివాహాలు జరుగుతున్నాయో తెలియకుండానే బడ్జెట్‌లో నూట యాభై కోట్లు, వంద కోట్లు, ఎనభై కోట్లు అని అందాజ్‌గా పెట్టుకున్నాము. ఇన్ని స్కీములు పెడుతున్నారు, ఇవి అమలవుతాయా లేదా, డబ్బు ఎక్కడి నుండి వస్తుందని మీరే అంటున్నారు. మీరే అని, మీరే కమిట్ చేయించే విధంగా చేయవద్దని మనవిచేస్తున్నాను. ట్రైబల్ యూనివర్శిటీ, హౌసింగ్, అంగన్‌వాడీ వర్కర్ల జీతాల విషయం గురించి మాట్లాడారు. ఆర్.కృష్ణయ్య గారు బిసిల స్కాలర్‌షిప్స్ కోసం లక్ష రూపాయలు మాత్రమే పెట్టారు, వారికి బడ్జెట్ పెంచాలి అన్నారు. రూరల్ ఏరియాస్‌లో అరవై వేల రూపాయల నుండి లక్షన్నరకు, అర్బన్ ఏరియాస్‌లో డెబ్బై వేల రూపాయల నుండి రెండు లక్షల రూపాయలకు పెంచమని చెప్పారు, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాము. ఈ విషయమై ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుందని తెలియజేస్తున్నాను. రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో టీచర్లు లేరని చెప్పారు. తప్పకుండా నియామకం చేసుకోవలసిందే. కాంట్రాక్ట్ పద్ధతిలో, అవుట్‌సోర్సింగ్ విధానంలో, డెయిలీ వేజెస్‌పై కొంత భాగం చేస్తున్న మాట వాస్తవం. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అండ్ మెరిట్ పాటించి ఉంటే, వాళ్లను ఎలిజిబిలిటీని బట్టి పర్మినెంట్ చేసుకునే ఆస్కారం ఉంది. కమిటీ ఆ విధంగా రిపోర్ట్ ఇస్తుంది. మిగతా వారి విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుంది. యూనివర్శిటీలలోని విద్యార్థులకు మెస్ ఛార్జెస్ సరిపోని మాట వాస్తవం. నేను మొన్ననే అక్కడికి వెళ్లి తిని వచ్చాను. మెస్ ఛార్జెస్ బిల్, రూ.1500 పైనే వస్తుంది. మనం చదువుకునే రోజులలో ఒక్క రూపాయ కూడా ఇంటి నుండి తెచ్చి బిల్లు కట్టిన సందర్భాలు లేవు. వారు పనులకు వెళ్లి, రకరకాల పద్ధతులలో మెస్ ఛార్జెస్ కట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయమై నాకు నేను ఇప్పటికిప్పుడు అనౌన్స్ చెయ్యలేను కాబట్టి ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో పాజిటీవ్‌గా స్పందిస్తారని మనవిచేస్తున్నాను. హాస్టల్స్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

**5.00 సా.** హాస్టళ్లు పాత భవనాలలో ఉన్నందున హాస్టల్ అంటేనే ఎవరూ ఉండటం లేదు. వాటికి కూడా రూ.4000 నుంచి రూ.5000 కిరాయిలు ప్రభుత్వం చెల్లిస్తున్నది కాబట్టి మంచి భవనాలలో హాస్టళ్లు ఏర్పాటు చేసేందుకు వాటికి చెల్లించే కిరాయిలు కూడా పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నేను మనవి చేస్తున్నాను. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు పెంచాలని కూడా గౌరవ సభ్యులు చెప్పారు. ఈ విషయాన్ని కూడా తదుపరి సమావేశంలో చర్చిద్దామని మనవి చేస్తున్నాను.

సున్నం రాజయ్య గారు మహిళలకు కేటాయించిన నిధుల గురించి మాట్లాడారు. ఈ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా మహిళల భద్రత కోసం ఒక కమిటీ వేసి మొత్తం స్టడీ చేసి అనేక చర్యలు చేపడుతున్నది. పోలీసు సిబ్బందికి 250 కొత్త వాహనాలు కొనుగోలు చేసిందంటే అందులో మహిళలు ఉన్నట్లే. సి.సి కెమెరాలు పెట్టించామంటే అందులో కూడా మహిళల భద్రత ఉన్నట్లే. మహిళల పట్ల ప్రభుత్వం ఇంత పాజిటివ్‌గా ఉన్నందుకు ప్రతిపక్షాలు అభినందించాలి. మా ప్రభుత్వం ఎవరి లిప్ సింపతీ కోసమో లేదంటే ఎవరి మెప్పు కోసమో కార్యక్రమాలు చేయడం లేదు. మా ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా దానిని పరిపుష్టిగా అమలుచేయాలనే ఆలోచలో ఉంటుందని గౌరవ సభ్యులకు విన్నవిస్తున్నాను. విశాఖపట్టణంలో జి.సి.సి ఉన్నదని చెప్పారు. తప్పనిసరిగా అన్ని సంస్థలు విడిపోయినట్లుగా జి.సి.సిని కూడా విడదీసి మన తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేద్దాం.

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, హౌసింగ్ స్కీంలో జరిగిన అక్రమాల గురించి ఒక నిమిషం మాట్లాడతాను. గతంలో హౌసింగ్ స్కీంలో చేరిన లబ్దిదారులకు నేరుగా డబ్బులు చెల్లించేవారు. 2008-09లో గ్రామంలో ఉండే మహిళా సమాఖ్య ద్వారా నేరుగా 150, 200 మందికి వారి పేరు మీదనే ఇచ్చి వారి ద్వారా డబ్బులు పంపిణీ చేసేవారు. ఆరోజు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం లోకల్‌గా ఉండే రాజకీయ వ్యవస్థ ప్రోద్బలంతో బలవంతంగా ఇచ్చారని మా దృష్టికి కూడా తీసుకొచ్చారు. కానీ సంబంధిత ఇష్యూలో కేవలం ఎవిడెన్స్ ఆధారంగానే సంబంధిత ఉద్యోగులపై కేసులు పెట్టడం మూలంగా వారు ఆందోళనకు గురవుతున్నారు. వారు కష్టపడి రాత్రింబవళ్లు పనిచేసినా కూడా అధికార వ్యవస్థ లోపాల వలన మాత్రమే తప్పు జరిగింది. దీని గురించి పూర్తి విచారణ జరిపించాలి. ఒక క్రిమినల్ కేసులో ఏ విధంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారిని కూడా శిక్షిస్తారో అదే మాదిరిగా ఎంక్వైరీ చేయించి బాధ్యులైన వారిని ఏ హోదాలో ఉన్నా వారి మీద

కేసులు పెట్టి ఉద్యోగుల మనోభావాలను కాపాడే విధంగా చూడాలని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఎవ్వరినీ పర్సనల్‌గా వేధించడానికి గానీ మన ఉద్యోగులను మనం బయటపెట్టే విధంగా ప్రభుత్వం ఎప్పుడూ ప్రయత్నం చేయదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్(మైకు లేకుండా) : అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గతంలో కూడా నేను ఈ సభలో ఉన్నాను. ఏ రోజూ ఏ ఒక్క బిల్లు మీద మంత్రి గారు ఇంత ఓపికగా సమాధానం చెప్పలేదు. సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు మంత్రి గారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. ఒక పద్దు మీద ఇంత ఎక్కువ సమయం చర్చ జరగడం ఇదే మొట్టమొదటిసారిగా నేను చూస్తున్నాను. ఇంత వివరంగా చర్చ జరిగిన తరువాత కూడా గౌరవ సభ్యులు ప్రొటెస్ట్ చెప్పడం కరెక్ట్ కాదు. ప్రభుత్వం చాలా విషయాలలో చాలా సానుకూలాంగా స్పందించింది. అయినా ప్రొటెస్ట్ తెలియజేస్తామంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. ప్రొటెస్ట్ చేయడాన్ని మేం కాదనడం లేదు, ఎందుకంటే అది మీ హక్కు. కానీ ఒకసారి ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. మేం అన్ని అంశాలను ప్రతిపాదన రూపంలో సభ ముందుకు తీసుకొచ్చాం కాబట్టి మీరు ఆమోదించి పాస్ చేయగలిగితే సభకు హుందాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: లక్ష్మణ్ గారూ పూర్తి వివరాలతో ప్రభుత్వం సమాధానం చెప్పింది.

డా. కె. లక్ష్మణ్(మైకు లేకుండా) : అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: ఓ.కె. లక్షణ్ గారూ మాట్లాడండి.

డా. కె. లక్ష్మణ్:అధ్యక్షా, వెల్ఫేర్ డిమాండ్ల మీద చర్చ జరిగింది. అనేక అంశాల విషయంలో మేము ప్రస్తావించడం జరిగింది. ఎందుకంటే 85% జనాభాకు సంబంధించిన అంశం. వీరికి కేటాయించిన నిధులు కూడా స్పష్టంగా వారికే ఖర్చు పెట్టాలనే రీతిలో కొన్ని అంశాలను ప్రస్తావించాం. మంత్రిగారు చెప్పినట్లుగా వారికి చిత్తశుద్ధి ఉన్నప్పటికీ ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌లో సవరణలు చేసి, రూల్స్ ఫ్రేమ్ చేసి ఒక గొడుగు కిందకు తీసుకొచ్చి ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ప్రకారంగా కచ్చితంగా ఈ కొత్త రాష్ట్రంలోనైనా అమలు జరగాలని ప్రస్తావించగా మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పలేదు. అదే విధంగా బి.సి సబ్‌ప్లాన్ విషయంలో కూడా మంత్రి గారు స్పష్టతనివ్వలేకపోయారు. అంతే కాకుండా అంగన్‌వాడీ వర్కర్ల జీతాల పెంపు విషయంలో, స్కాలర్‌షిప్పులు, మెస్ చార్జీల పెంపు విషయంలో, కనీసం సంచార జాతి వారి జీవన స్థితిగతులను తెలుసుకోవడానికి ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని మేం కోరగా దానికి కూడా మంత్రి గారు స్పష్టతనివ్వలేకపోయారు.

అదే విధంగా మిగతా కులాలకు చెందిన ఫెడరేషన్‌లకు కావలసిన నిధులు బడ్జెట్‌లో సమకూర్చలేదు. కనీసం వాటిని పెంచడానికైనా ప్రయత్నం చేస్తారా అంటే ఈరోజు ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే బాగుండేది, నిజంగా ముఖ్యమంత్రి గారు ఉంటే చాలా విషయాలలో స్పష్టత వస్తుందని నేను కూడా భావించాను. కానీ మేం లేవనెత్తిన అంశాల గురించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. అంతే కాకుండా బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు ఆశించిన మేరకు స్పష్టంగా ప్రభుత్వం సమాధానం చెప్పలేదు కాబట్టి దీనికి నిరసనగా మేం ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(ఈ దశలో బి.జె.పి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు )

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో 52 శాతం బి.సిలు ఉన్నారు. బి.సిలలో కూడా అనేక సంచార జాతులున్నాయి. బడ్జెట్‌లో బి.సిలకు కేటాయింపులు తక్కువగా ఉన్నాయని మంత్రిగారే ఒప్పుకున్నారు. బి.సిలకు కూడా ప్రత్యేక సబ్‌ప్లాన్ అమలు చేయాలనేది మా ముఖ్యమైన డిమాండ్. వచ్చే బడ్జెట్‌లో బి.సిలకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని ఆలోచిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. బి.సిలకు కూడా కళ్యాణ లక్ష్మి వర్తింపజేయాలనే వాటన్నింటి గురించి స్పష్టతనివ్వలేదు. అంగన్‌వాడీలు, ఐ.కె.పికి సంబంధించిన వర్గాల వారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు కాబట్టి వారిని ప్రభుత్వం పిలిపించి చర్చలు జరపాలని కోరగా సంబంధిత అంశం కేంద్రంతో ముడిపడి ఉన్నదని చెప్పారు.

ఎస్.సి వర్గీకరణకు సంబంధించి ఈ సభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్.సిల వర్గీకరణ ఇదే సభలో అమలు జరిగి ఆగిపోయిన విషయాన్ని కూడా సోదరులు అర్థం చేసుకోవాలి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

గతంలో ఎస్.సి వర్గీకరణ అమలు జరిగి దాని ఫలాలు అందిన తరువాత అది ఆగిపోవడం జరిగింది. అందువల్ల ఈ తెలంగాణ

నూతన రాష్ట్రంలో ఎస్.సి వర్గీకరణకు సంబంధించి ముఖ్యమంత్రి గారు వెంటనే స్పష్టతనివ్వాలని మేం అడిగాం. అఖిలపక్షం ఇప్పటికే ఏకగ్రీవ తీర్మానం చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ దీని గురించి ప్రభుత్వం స్పష్టతనివ్వలేదు కాబట్టి వీటన్నింటికి నిరసనగా తెలుగుదేశం పార్టీ తరఫున మేం వాకౌట్ చేస్తున్నాము.

(ఈ దశలో టి.డి.పి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, నిద్రపోయే వాడిని నిద్రలేపే ప్రయత్నం చేయొచ్చు. కానీ నిద్ర పోయినట్లుగా నటించే వాడిని ఎవరూ లేపలేరు. వీరికి నిజంగా నిజాయితీ ఉంటే ఏ.బి.సి.డిల వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు అనేక మార్లు తీర్మానాలు చేసి పంపాయి. ఈ అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిది. కేంద్రంలో బి.జెపి అధికారంలో ఉన్నది. హైదరాబాదులో ఉన్న విమానాశ్రయానికి ఆగమేఘాల మీద పేరు మార్చారు. మీకు నిజంగా ప్రజల మీద నిజాయితీ ఉంటే ఎందుకు వర్గీకరణ గురించి ప్రయత్నం చేయలేదు.

బి.సిలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. కేంద్రంలో రిజర్వేషన్‌లు పెట్టినప్పటికీ ఇప్పటివరకు పద్ధతి ప్రకారం అమలైన దాఖలాలు లేవు. ఇవ్వాళ రిజర్వేషన్‌ల అమలు కోసం పోరాటం చేస్తున్నారు. రాష్ట్రంలో బి.సి వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ ఉన్నట్లుగా కేంద్రంలో కూడా మంత్రిత్వ శాఖ ఉండాలని కోరడం జరిగింది. ఇప్పుడు ప్రధాన మంత్రిగారు బి.సి వర్గానికి చెందినవారు. కేంద్రంలో బి.సి వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుండా బట్ట కాల్చి మా మీద వేయడం మంచి పద్ధతి కాదు. ఇప్పుడు మనం పాస్ చేసుకునే బడ్జెట్ కేవలం నాలుగు నెలలకు సంబధించినదే. నాలుగు నెలలే ఉన్నప్పటికి కూడా యుద్ధ ప్రాతిపదికన కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో మేం ప్రయత్నం చేస్తుంటే గతానికంటే కూడా కేటాయింపులు తక్కువ చేశారని చెబుతున్నారు.

నిజానికి ముఖ్యమంత్రి గారు బడ్జెట్ రూపకల్పన చేసేటప్పుడు మమ్మల్ని పిలిచి సంబంధిత ఇష్యూలో ఒక స్పష్టత రావలసి ఉన్నది, గత ప్రభుత్వాల మాదిరిగా మనం కూడా చేస్తే ఫలాలు కింది స్థాయికి చేరే అవకాశముండదు కాబట్టి వాటి గురించి సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలని ప్రొటెస్ట్ చేశారు. మైనారిటీలకు రూ.450 కోట్లు, మహిళల భద్రతకు రూ.100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినందుకు వాకౌట్ చేశారా అని అడుగుతున్నాను. కాంగ్రెస్, టి.డి.పిల హయాంలో హాస్టల్ విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టాలనే ఆలోచన కూడా చేయలేదు. కానీ మా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులందరికీ బి.పి.టి సన్న బియ్యం సరఫరా చేయాలనే ఆలోచన చేస్తున్నది. నాకు తెలిసి గత ప్రభుత్వాలు భూ పంపిణీ చేయడమంటే పట్టి రాళ్ల భూములు, బీడు భూములు పది గుంటలో, ఇరవై గుంటలో ఇచ్చేవారు. కానీ మా ప్రభుత్వం మాత్రం ఒక దళిత కుటుంబం తన కాళ్ల మీద తాను నిలబడాలంటే మూడెకరాల భూమి ఉంటే అది సాధ్యమవుతుందని గుర్తించి, దాని కోసం రూ.1000 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించినందుకు వాకౌట్ చేశారా అని అడుగుతున్నాను.

**5.15 సా.** దేనికి వాకౌట్ చేస్తున్నారు? ఎస్‌సి,ఎస్‌టిలకు మైనారిటీలకు రు. 50000 ఆడపిల్ల పెళ్లి కోసం ఇస్తున్నామంటె, తప్పకుండా దీనిని ఆలోచన చేస్తున్నాము. ఇవాళ, ఈ ప్రభుత్వం మీద వున్న ఆలోచన ఇక్కడిది కాదు. ఆంధ్రప్రదేశ్ సర్కారు, చంద్రబాబు నాయుడుగారి ఆలోచనకు అనుగుణంగా , నిర్ణయాలలో భాగంగా తీసుకున్నటువంటిది. ఈ నిర్ణయాలు మాకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి పద్ధతిలో తలంగాణ ప్రజానీకం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటారు. తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు.

## 2014-2015 ఆర్థిక సంవత్సరానికి ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి)

MADAM DEPUTY SPEAKER: The question is:

" That the Government be granted sum not exceeding Rs.1041,23,34,000/- under Demand XVIII (18) – Housing. "

" That the Government be granted sum not exceeding Rs.3255,86,65,000/- under Demand No. XXI (21) – Social Welfare. "

" That the Government be granted sum not exceeding Rs.1549,10,26,000/- under Demand No. XXII (22) – Tribal Welfare. "

" That the Government be granted sum not exceeding Rs.2022,12,13,000/- under Demand No. XXIII (23) – B.C. Welfare. "

" That the Government be granted a sum not exceeding Rs.1033,87,54,000/- under Demand No. XXIV (24) – Minorities Welfare. "

" That the Government be granted a sum not exceeding Rs.1499,00,67,000/- under Demand

No. XXV (25) – Women, Child and Disabled Welfare. "

(PAUSE)

The motion was carried and the Demands were granted.

DEMAND No. XVIII-HOUSING

Madam Deputy Speaker:- The question is

Sri Challa Vamshi Chand Reddy:-

To reduce the allotment of Rs. 1041,23,34,000/- for Housing Rs. 100/-.

నిర్మాణాలు పూర్తయినప్పటికి అనేక ఇందిరమ్మ గృహాలకు బిల్లుల చెల్లింపును నిలిపివేసినందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

అట్టడుగు వర్గాలకు చెందిన లబ్దిదారుల గృహ నిర్మాణాలను అసంతృప్తిగా వదిలివేసినందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

రాష్ట్రంలో పేదలకు పక్కా ఇల్లు కట్టిస్తామని ప్రణాళికలో తెలిపినప్పటికి వాటికి సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు రెండు గదుల ఇంటి నిర్మాణాలలోను కేటాయింపులలోను జరుగుతున్నా జాప్యాన్నికి నిరసనగా.

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి మూడు గదుల ఇల్లునిర్మిస్తానని, నిర్మించి ఇవ్వనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

రాజీవ్ స్వగృహ పథకం క్రింద ప్రభుత్వం నిర్మించిన జవహర్ నగర్, బండ్లగూడ హౌసింగ్ ప్రాజెక్టులకు ఇండ్లు లేని నిరుపేదలకు తక్కువ ధరలకు యివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

గతంలో ప్రభుత్వం కేటాయించిన ఇండ్లు బిల్లులు రాక మధ్యలో నిర్మాణాలు ఆగిపోయిన ఇండ్లకు రావలసిన నిధులు వెంటనే యివ్వాలని, అదనంగా అవసరమైన కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1041,23,34,00/- for Housing Rs. 100/-.

గత ప్రభుత్వాలు ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించిన ఇండ్లు మధ్యలో అసంపూర్తిగా నిలిచిపోయినందున అదనపు నిధులు ఖర్చు పెట్టి, ప్రభుత్వం యిచ్చిన హామీ ప్రకారం రెండు బెడ్ రూములు, ఒక కిచెన్, టాయిలెట్, బాత్ రూంలు నిర్మించి పూర్తి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND No. XXI-SOCIAL WELFARE

Sri S. Venkata Veeraiah:

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నవారికి బడ్జెట్‌లో సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Dr. K. Laxman:

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

నల్లగొండ జిల్లా కనగల్లు మండలం చిన్నమందారంలో ఎత్తివేసిన హాస్టలును పునరుద్ధరించడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

కల్లుగీత, మత్స్య, గౌరైల, కమ్మరి, వడ్రంగి, కంసాలి, శిల్పి, కమ్మరి, రజక, మంగలి వంటి తదితర వృత్తిదారులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారి అభివృద్ధికి దోహదపడే చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

రాష్ట్రంలో వున్న ప్రభుత్వ సాంఘీక, సంక్షేమ హాస్టల్సులో సరైన సదుపాయాల కల్పనలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

2013-2014 విద్యా సంవత్సరంలో చదువుకున్న ST, SC, BC మైనారిటీ విద్యార్థులకు నేటివరకు వారికి చెల్లించే స్కాలారు షిప్పులను చెల్లించక పోవడానికి నిరసనగా.

Sri Sunnam Rajaiah:

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

తెలంగాణా రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, సబ్‌ప్లాన్ చట్టానికి రూల్స్ రూపొందించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

రాష్ట్రంలో రజక వృత్తిదారులకు ఎస్సి, ఎస్టి, అట్రాసిటి చట్టం వలె సామాజిక భద్రత చట్ట తేవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

కొత్తగా ఏర్పడిన తెలంగాణా ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటికి మార్గదర్శకాలు ఏర్పాటు చేసి ఈ పథకాలను నిర్ణీత కాలంలో అమలు జరిగేలా చూడాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

ఎస్సి, ఎస్టి, కమిషనుకు ఛైర్మన్‌ను నియమించాలని కోరినా నేటికి నియమించకుండా తాత్సారం చేస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

ఎస్సి, ఎస్టి, సబ్‌ప్లాన్ చట్టానికి రూల్స్ రూపొందించకుండా, నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా యితర రంగాలకు అక్రమంగా ఖర్చు పెడుతూ ఆ వర్గాల అభివృద్ధిని ఆటంకపరుస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

ఎస్సి, ఎస్టి, సబ్‌ప్లాన్ చట్టానికి దానికి నియమ నిబంధనలు రూపొందించకుండా, నిధులు డైవర్షన్ కావడానికి కారణమవుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 3255,86,65,000/- for Social Welfare Rs. 100/-.

రాష్ట్రంలో దళిత గిరిజనులు, బలహీనవర్గాలపై జరుగుతున్న కుల వివక్ష అంటరానితనం నేటికి కొనసాగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

DEMAND No. XXII-TRIBAL WELFARE

Sri Mallu Bhatti Vikramarka:

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

ఎస్.టి., సబ్ ప్లాన్‌ల సరి అయిన రీతిలో అమలుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

అనేకమంది పేద గిరిజనులకు సొంత గృహాలను నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో అంటువ్యాధులు, వైరల్ ఫివర్‌లను నియంత్రించటంలో చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో డెంగ్యు, వైరల్‌ఫివర్స్‌ను అదుపు చేయుటలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

నల్గొండ దేవరకొండ ప్రాంతాలలో గిరిజన ఆడ శిశువుల విక్రయాలను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజక వర్గంలో ఎస్.టి.ల సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిధులను కేటాయించక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

తెలంగాణా రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టిల అభివృద్ధికొరకు ఎటువంటి ప్రణాళికలను ఇంతవరకు చేపట్టనందుకు అభ్యంతరం తెలియ చేస్తున్నాను.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన తండాలను పంచాయితీలుగా గుర్తించగలమని ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు కాబడనందులకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:-

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

కొండ రెడ్లకు, గిరిజనులకు 50 సంవత్సరాల వారికి పెన్షన్లు యిస్తామని ప్రభుత్వం ప్రకటించి, అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో మోబైల్ కేంద్రాల ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

గిరిజన గురుకులాల్లో వంట శాలల్లో సంవత్సరాల తరబడి 4వ తరగతి ఉద్యోగులుగా పనిచేస్తూ ఆరోగ్యం దెబ్బతిని అనేక యిబ్బందులకు గురౌతున్నారు. వీరిని అటెండర్లుగా కన్వర్షన్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

SC & ST గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్స్‌లో మౌళిక వసతులు (భవనాలు, ప్రహరీ గోడ, టాయిలెట్స్, రక్షిత మంచినీరు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కరెంటు సరఫరా) కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

తెలంగాణా గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థకు ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంట్లు సకాలంలో రాక విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మొటిక్స్, బట్టల కుట్టు ఛార్జీలు మరియు బోధన, బోధనేతర సిబ్బందికి మూడు మాసాల నుండి జీతాలు రాక అఘోరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో డి. ఎస్సీ ద్వారా ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన యువతీ, యువకులతో నింపకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

ఇంటర్, డిగ్రీ స్థాయి గిరిజన విద్యార్థులకు ఎస్. ఎం. హెచ్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరినా, చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

ఐ.టి.డి. ఎ.లలో పనిచేస్తున్న ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లను మూడు సంవత్సరాలవరకు కొనసాగించకుండా మధ్యలో బదిలీలు చేస్తూ నిలకడగా పనిచేయకుండా యిబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1549,10,26,000/- for Tribal Welfare Rs. 100/-.

గత 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు బోధనేతర సిబ్బంది (500), పార్ట్ టైం మరియు ఫుల్ టైం గెస్టు టీచర్లు, ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లు మరియు యితర ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులు రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

## DEMAND No. XXIII-BACKWARD CLASSES WELFARE

Dr. G. Chinna Reddy:

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక బి.సి. హాస్టల్‌కు సొంత భవనాలు మరియు సరైన మౌలిక సదుపాయాలూ లేనందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక బి.సి. హాస్టల్సలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిచలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక బి.సి. హాస్టల్సలో బాల బాలికలకు మరుగు దొడ్ల సౌకర్యాలు లేనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

రాష్ట్రంలో బి.సి. సంక్షేమానికి సరిపడ నిధులు కేటాయించకుండా వారి అభివృద్ధికి ఒక్కో ప్రణాళిక చట్ట రూపంలో ఇప్పటివరకు తీసుకు రానందులకు నిరసనగా.

Sri R. Krishnaiah:

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

రాష్ట్రంలోని బి.సి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

చేనేత కార్మికుల ఋణ మాఫీలకై అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

2013 సంవత్సరంలో సంభవించిన నీలం తుఫాన్‌వల్ల రాష్ట్రంలోని చేనేత కార్మికులకు నష్టవాటిల్లింది కాని ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

చేనేత కార్మికులకు ఉచిత ఆరోగ్య భీమా ప్రభుత్వం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

మరమగ్గాల కార్మికులతోపాటు, చేనేత కార్మికులకు వ్యక్తిగత ఋణాలు మాఫీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకై తీసుకోవాల్సిన చర్యలు చేపట్టడంలో విఫలమైన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Sri Sunnam Rajaiah:

To reduce the allotment of Rs. 2022,12,13,000/- for B.C. Welfare Rs. 100/-.

చేతి వృత్తిదారులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, వృత్తిలో ఆధునీకరణ, ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND No. XXIV-MINORITY WELFARE

Sri S.A. Sampath Kumar:-

To reduce the allotment of Rs. 1033,87,54,000/- for Minority Welfare Rs. 100/-.

ముస్లిం మైనారిటీలకు 12% రిజర్వేషన్లను కల్పించ లేకపోయినందుకు నిరసనగా.

Sri C. Ram Mohan Reddy:-

To reduce the allotment of Rs. 1033,87,54,000/- for Minority Welfare Rs. 100/-.

ముస్లిం బాలికల బాల్య వివాహాలను అరికట్టడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

DEMAND No. XXV-WOMEN, CHILD AND DISABLED WELFARE

Sri Mallu Bhatti Vikramarka:-

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

అంగన్ వాడి వర్కర్ వేతనాల పెంపుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government for not able to control the brutal killing of girl child before delivery.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government in protecting the welfare of Blind students in the Hostels.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government in implementing the "Maatha Sishu Sankshema Pathakam"

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government in not controlling the Sexual harassment on girl students in various Hostels.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government in not controlling the dowry harassment cases.

Sri C. Ram Mohan Reddy:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government for not providing the hygienic food to the Blind students in various hostels.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

Regarding failure of the Government for not providing the Own Hostel accommodation to the Blind students specially the girl students.

Sri A. Revanth Reddy:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

రాష్ట్రంలో వితంతువు పెన్షన్, వృద్ధాప్య పెన్షన్‌లకు కొన్ని అంక్షలు విదించి బడ్జెట్‌లో సరియైన నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri M. Gopinath:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

ఇందిరా క్రాంతి పథకం కేంద్రాలలో మౌలిక సదుపాయాలకు సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

రాష్ట్రంలో గతంలో ప్రకటించిన బంగారు తల్లి పథకంపై ఏలాంటి ప్రతిపాదన లేనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

రోజు రోజుకి మహిళలపై పెరిగిపోతున్న అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యతపట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

మన రాష్ట్రంలో ఏడాదికి ఏడాదికి పెరుగుతున్న శిశు మరణాలను ప్రభుత్వం నివారించడంలో విఫలమైనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

పోషకాహార లోపం మూలంగా బాలింతలు, శిశువులు మరణిస్తున్నారు. ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి, ప్రకటించిన పథకాలు క్షేత్ర స్థాయి వరకు తీసుకెళ్ళి లబ్ధిదారులకు అందించటలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1499,00,67,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-.

తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకానికి తగిన నిధులు కేటాయించినందుకు నిరసనగా.

(PAUSE)

The cut Motions were lost.

## పభుత్వ బిల్లు

## 2014, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీఎస్-ఐపాస్) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI T. HARISH RAO (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Madam Deputy Speaker, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Industrial Project Approval and Self Certification System (TS-IPASS) Bill, 2014.

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Industrial Project Approval and Self Certification System (TS-IPASS) Bill, 2014."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

MADAM DEPUTY SPEAKER: Now, discussion on Municipal Administration & Revenue Group of Demands.

శ్రీ పి. కిష్టారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంటు పద్దులపై చర్చించడానికినాకు అవకాశం ఇచ్చినందుకు

తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అధ్యక్షా, యువకులు, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు సభలో లేరు.

శ్రీ టి.హరీష్‌రావు:- వారు అత్యవసర సమావేశంలో వున్నారు.

శ్రీ పి.కిష్టారెడ్డి:- పంచాయతీరాజ్‌శాఖ, రూరల్‌డెవలప్‌మెంటు, ఇన్‌ఫర్‌మేషన్ అండ్ టెక్నాలజీ పోర్టు ఫోలియోను వారు నిర్వహిస్తున్నారు. వారిని అభినందించాల్సి వుంది. టెక్నాలజీలో, అనుభవం వుండి, పంచాయతీరాజ్‌శాఖను నిర్వహిస్తూ, సమస్యలను అర్థం చేసుకుని, అవగాహన కల్పించుకుని పనిచేస్తున్న వారికి మరొక్కసారి అభినందిస్తున్నాను. అధ్యక్షా, తమరికి పంచాయతీరాజ్‌తో అనుభవం వుంది. తమ్ముడు హరీష్‌రావుగారు పుట్టక ముందు నుంచి నేను పంచాయతీరాజ్‌లో 1970 లో సర్పంచ్‌గా నారాయణఖేడ్‌లో నా స్వంత గ్రామంలో పని చేశాను. పంచాయతీ సమితికి నిలబడడం జరిగింది. 1981-86 వరకు పంచాయతీ సమితికి అధ్యక్షునిగా కొనసాగడం జరిగింది.

MADAM DEPUTY SPEAKER: Kista Reddy garu, you can continue tomorrow. Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 5.21 p.m., to meet again at 10.00 a.m., on Wednesday, the 26th November, 2014)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**